
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM




3-9-2023 ఆదివారం
సంపుటి : 29 సంచిక : 215
పేజీలు : 10+2 వెల : 8.00
విజయవాడ
: fb.com/vaartha


శ్రీహరికోట నుంచి నింగికి దూసుకెళుతున్న పిఎస్ఎల్వి సి-57 రాకెట్

# 'ఆదిత్య' సక్సెస్

- రోదసిలో కొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో
- విజయవంతంగా స్థిర కక్ష్యలోకి
- దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్
- చంద్రుడిని చుట్టేసి, సూర్యుడిని పలుకరిస్తున్న భారత్ అంతరిక్ష విజయపరంపర
- ఇక 125 రోజుల ప్రయాణం: ఇస్రో చైర్మన్ సోమనాథ్
- దేశమంతా వెల్లిరిసిన ఆనందోత్సాహాలు


షార్‌లో ఆదిత్య ఎల్1 విజయం అనంతరం మాట్లాడుతున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులు రెడ్డి / శ్రీహరికోట**

టిక్ టిక్ టిక్.. ఈ సారి 63 నిమిషాలకు పైగా పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లడానికి సమయం పట్టింది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 59వ ప్రయోగం. గతంలో ఎప్పుడూ ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఈ రాకెట్ ఇంత సమయం తీసుకోలేదు. అంతరిక్షంలోకి ఒక ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడం ఇంత సుదీర్ఘ సమయం తీసుకోవడం ఈ సారి విశేషం. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం ఉదయం 11.50 గంటలకు సూర్య కిరణాలతో ఎండ మండుతున్న సమయాన సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. 1475 కిలోల బరువు ఉన్న ఆదిత్య ఎల్1లో ఏడు అత్యంత ఆధునిక శక్తివంతమైన ఉపకరణాలు ఉన్నాయి. ఈ ఉపకరణాల బరువు 244 కిలోలు. సూర్యుడిపై పరిశోధనల కోసం మొట్టమొదటిసారి ఇస్రో ఆదిత్య ఎల్1ను ప్రయోగించింది. ఇప్పటికి మంగళయాన్, చంద్రయాన్‌లతో గఘన విజయాలు సాధించిన మన శాస్త్రవేత్తలు ముచ్చటగా మూడో గ్రహంపై పరిశోధన చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి57 పేరుతో నిర్మించిన రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను భూమికి దగ్గర దూరం 235 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 19 వేల 530 కిలోమీటర్ల దూరంలోని దీర్ఘ వృత్తాకార కక్ష్యలో 63 నిమిషాల 60 సెకన్ల వ్యవధిలో ప్రవేశపెట్టారు. ఇక అక్కడి నుంచి రెండు మూడు రైజింగ్ ఆపరేషన్ల ద్వారా సూర్యుడి వైపు ఆదిత్య ఎల్1ను మళ్లిస్తారు. సెకనుకు11 కిలోమీటర్ల వేగంతో భూమికి 15లక్షల కిలోమీటర్ల ≫2

## 'ఒకే ఎన్నిక' కమిటీలో 8 మంది



- చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
- సభ్యులలో అమిత్‌షా, అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, ఎన్‌కె సింగ్, హరీష్ సాల్వే, సుభాష్ కాశ్యప్, సంజయ్ కొఠారి,
- ప్రభుత్వానికి సత్వర నివేదిక ఇచ్చే అవకాశం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కింద ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకునేందుకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటుచేసిన ఎన్డీయే కూటమి ఇపుడు సాధ్యాసాధ్యాల మదింపుకోసం ఏర్పాటుచేసిన కమిటీలో సభ్యులనుకూడాప్రకటించింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ కమిటీకి ఛైర్‌పర్స న్‌గా వ్యవహరిస్తారు. కాగా కమిటీలో ఎనిమిదిమందిని నియమించారు. కేంద్ర హోంమంత్రి ఆధిర్‌రంజన్‌షా, లోక్‌సభప్రతిపక్షనాయకుడు ఆదిర్‌రంజన్‌చౌదరి, మాజీ కేంద్ర మంత్రి గులాంనబీ ఆజాద్, ఎన్‌కెసింగ్; న్యాయనిపుణుడు హరీశ్‌సాల్వే, సుభాష్;సంజయ్‌కొఠారిలు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ నివేదికను పార్లమెంటు ప్రత్యేక స మావేశాలలోపు ఇవ్వాలా లేక సమగ్ర పరిశీలన, అధ్యయనం తర్వాత ఇవ్వాలా అన్నది నిర్ధారణకాలేదు. కమిటీ నివేదిక అందించేందుకు నిర్దిష్టమైన గడువు తేదీని కూడా ఏదీ ప్రకటించలేదు. అయితే ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు మాత్రం వన్‌నేషన్; వన్‌ఎలక్షన్ బిల్లుప్రవేశపెట్టేందుకేనని ప్రతిపక్షాలు విమర్శలుచేస్తున్నాయి. కాగా కేంద్రం ఏర్పాటుచేసిన ఈకమిటీ ఏకకాలంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన రాజ్యాంగసవరణలపైనా కేంద్రానికి సిఫారసులుచేస్తుంది. అయితే ఈసవరణలు రాష్ట్రాల ఆమోదం కూడా పొందాల్సి ఉంటుంది. కమిటీ వెంటనే రంగంలోకి దిగిపరిశీలనచేస్తుందని, ప్రభుత్వానికి సాధ్యమైనంత సత్వరనివేదిక అందిస్తుందని చెపుతున్నారు. కమిటీలో విభిన్నరంగాలవారున్నారు. రాజకీయ నేతలే కాకుండా ఆర్థికసంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కెసింగ్; మాజీ లోక్‌సభ సెక్రటరీ జనరల్ సుభాష్ సికశ్యప్, మాజీ సివిసి సంజయ్‌కొఠారిలుకూడా ఉన్నారు. ఈకమిటీలో లోక్‌సభాపక్షనేత ఉన్నం ≫2

# నదుల అనుసంధానమే లక్ష్యం

- గోదావరి-కృష్ణ-పెన్నా నదుల కలయికపై కీలక చర్యలు
- అన్ని ప్రాంతాల్లో సాగులోకి ఆయకట్టు
- సీమప్రాంత ఇరిగేషన్ ప్రాజెక్టులు ముమ్మరం: సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు2, ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి-,కృష్ణా-పెన్నా నదులను అనుసంధానం ప్రతిపాదనపై ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్ర సాగు,మంచినీటి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం కార్యచరణ చేపడుతుంది.ఇప్పటి వరకు జరిగిన పూర్వరంగంపై సిఎం జగన్ అధికారులనుంచి నివేదికలను అందించాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో విస్తారంగా ఆయకట్టు సాగులోకి రావాలన్నదే ప్రభుత్వ కీలక లక్ష్యం.ఆ దిశలోనే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని భావిస్తోంది.ఇందులో భాగంగా నదుల అనుసంధానంపై వచ్చిన ప్రతిపాదనలను ప్రణాళికాయుతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే దిశలో కార్యాచరణను రూపొందించింది. కొన్ని సాగునీటి ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కార్యాచరణ అమలులో ఉంది. ఆ విషయంలో పనులు అత్యంత వేగవంతంగా జరగాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తుంది.ఆ దిశలో పనులు సత్వరంజరగాలని సిఎం జగన్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు.2025 నాటికి అందుబాటులోకి వచ్చే విధంగా పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.గోదావరి,కృష్ణా నదుల అనుసంధానం మాదిరిగానే ఇతర నదులు అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి నది మిగుల జలాలు వృధా సముద్రంలో కలిసిపోకుండా సద్వినియోగం చేసుకునే క్రమంలో కృష్ణా,పెన్నా నదులతో గోదారమ్మను అనుసంధానం చేయాలనే ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంది.ఈ ప్రతిపాదన ద్వారా గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సాగు,మంచినీటి కరువు ఏరుగని ప్రాంతంగా చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కార్యరంగం సిద్ధం చేసారు,.ప్రభుత్వ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాల్లో ఏటువంటి పొరపాట్లుకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఎపి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఆదేశించారు.

పలుఅంశాలపై మార్గదర్శకాలు జారీచేసారు. ఆయా అభివృద్ధి సంక్షేమ పనులు,సాగునీటి ప్రాజెక్టులు తదితర కీలకంశాలపై ఆయన అధికారులనుంచి సమాచారాన్ని స్వీకరించారు.అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులనుచూసి విపక్షనేత చంద్రబాబు ఓర్వలేక పోతున్నారన్నారు. అటువంటి వారు సంక్షేమ పథకాల విషయంలో ఎటువంటి చిన్న పొరపాటు జరిగినా, అవినీతి, అన్యాయం జరిగిపోయిందంటూ అనేక విధాలుగా మాట్లాడి విషప్రచారం చేస్తారన్నారు. వ్యవసాయం తదితరంశాలపై అధికారులకు సూచనలను ఇస్తూ పురుగు మందులు, ఎరువులు సరఫరా, దుకాణాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్వాలిటీ పరీక్షలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం అమలు చేసే పథకాలన్ని ప్రజలకు అందుబాటులోకి రావాలన్నారు. వాటి ప్రయోజనం వారికి అందాలన్నారు. ప్రభుత్వమిచ్చిన వాగ్దానాన్ని అధికారులు అమలు చేయటమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చి తిరిగి అధికారంలోకి రావటమే ఒర మైలు రాయిగా నిలవాలన్నారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నేరవేరాలంటే ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన వాగ్దానాలన్ని నేరవేరాలన్నారు. నిధుల వినియోగం ప్రణాళికాబద్ధంగా జరగాలన్నారు.ప్రతి పథకం విజయవంతంగా అమలు కావటానికి వీలుగా నిధులు వెచ్చించాలన్నారు. అందుకు అనుగుణంగా నిధులు సంతృప్తికరంగా సమకూర్చుకోవాలన్నారు. నిధులను ఇక్కడ కొంత అక్కడ కొంత వ్యయం ≫2

## ముగ్గురు టీచర్లకు జాతీయ అవార్డులు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఉత్తమ టీచర్లుగా అవార్డులు లభించాయి.కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఈ ఏడాది దేశవ్యాప్తంగా 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన అయిదుగురు ఉపాధ్యాయులున్నారు.వారిలో ఏపీకి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు అవార్డులు లభించాయి. విశాఖపట్టణంలోని శివాజీపాలెం జీవీఎంసీ స్కూల్‌కు చెందిన మురహరరావు ఉమాగాంధీ,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొండాయపాలెం మున్సిపల్ స్కూల్‌కు చెందిన మేకల భాస్కరరావు,అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాసాపేట ఎస్ఆర్ఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శెట్టెం ఆంజనేయులున్నారు.ఉత్తమ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం రూ.50వేల నగదు. జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేస్తోంది.ఈ నెల 5వ తేదిన న్యూఢిల్లీలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన చేతుల మీదుగా పురస్కారాలను అందిస్తారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకొనున్న ముగ్గురు ఉపాధ్యాయులు తమ ప్రతిభను గుర్తింపునిచ్చిన కేంద్ర విద్యా మంత్రిత్వశాఖకు ధన్యవాదాలు తెలిపారు. బోధనా విధానాల్లో తాము సృజనాత్మక విధానాలను అమలు చేస్తున్నామన్నారు.ఇందుకు తగిన గుర్తింపు ఇప్పుడు లభించిందన్నారు.

# రాజకీయ గాలి మారింది

## ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం

### 'యువగళం' గ్రాండ్ సక్సెస్: చంద్రబాబు




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ గాలి మారిందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి గెలుపు ఖాయమని.. జగన్ పనైపోయిందని ఇంక ఇంటికేనని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు. జిల్లా కేంద్రమైన కాకినాడలోతెలుగుదేశం పార్టీ జోన్-2 సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సభకు హాజరైన ప్రతినిధులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా అనూహ్య స్పందన వసు_ందన్నారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బ్రహ్మాండంగా విజయ వంతం అయ్యాయని తెలిపారు.

ఏ ఎన్నికలుజరిగినా టిడిపి అభ్యర్థులే గెలుస్తున్నారన్నారు. 108 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు మనమే గెలిచామన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లోకూడా టిడిపి గెలించిందన్నారు. 30ఏళ్ల నుంచి గెలవని చోట కూడా గెలిచిందన్నారు. ప్రజల్లో మార్పు ప్రారంభం అయ్యిందన్నారు. టిడిపి జైత్రయాత్ర మొదలైందన్నారు. దళితులు, బీసీలు పెద్దఎత్తున మనకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రాజకీయ గాలి ఏ విధంగా ఉందో రాష్ట్రంలో స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. టిడిపివిజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. మనకు 23 సీట్లు వస్తే హేళన చేశారన్నారు. ఇప్పుడు దేవుడి స్క్రిప్ట్ మారిందన్నారు. రేపు ఏ ఎన్నికలు పెట్టినా గెలిచేది టిడిపియే నన్నారు. రాష్ట్రాన్ని రివర్స్‌లో నడిపించి సర్వనాశం చేశారన్నారు. రాష్ట్రంలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు, ఎవరూ సంతోషంగా లేరన్నారు. నా రాజకీయ జీవితంలో ఇంత నీచమైన పాలన ఎప్పుడూచూడలేదన్నారు. రాష్ట్రంలో నిత్యావసరాలు మండిపోతున్నాయని, కంది పప్పు కిలో రూ.200 అయ్యిందని, ఇసుక, మద్యం, విద్యుత్ చార్జీలతో ప్రజల రక్తాన్ని తాగుతున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ≫2

## 100 మీటర్లు నడిచిన ప్రజ్ఞాన్

### చంద్రునిపై ముందుకు సాగుతున్న రోవర్



**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** చంద్రయాన్-3లోని ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు తమ అద్భుత పనితీరును కనబరుస్తూనే ఉన్నాయి. ల్యాండర్ నుంచి రోవర్ దిగిన తర్వాత దాని అడుగులు నిదానంగా పడినప్పటికీ ఇప్పటికి 100 మీటర్ల దూరం ప్రయాణించినట్లు శనివారం ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. రోవర్ ఏ విధంగా ఎక్కడెక్కడ తిరిగిందన్నది కూడా ఫొటో రూపంలో విడుదల చేశారు. ప్రజ్ఞాన్ రోవర్ మరో మూడురోజుల పాటు జాబిల్లి మీద పరిశోధనలు చేసే అవకాశం ఉంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దీని గురించి మాట్లాడుతూ ఒక లూనార్ డే పూర్తయిన తర్వాత తాము విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను పనిచేయకుండా ఆదేశిస్తామని చెప్పారు. చంద్రుడిపై మళ్లీ సూర్య కిరణాలు వచ్చిన తర్వాత కూడా రోవర్, ల్యాండర్‌లు పనిచేసినట్లయితే అది ఇస్రోకు బోనస్ అవుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఎందుకంటే 14 రోజుల చీకటి తర్వాత అక్కడ మళ్లీ వెలుగు రావడం ఖాయం. అయితే అప్పటిదాకా పనిచేయకుండా ఉన్న ఈరెండు ఆతర్వాత పనిచేయడం అసాధ్యంగా పేర్కొంటున్నారు.


శనివారం తిరుమల వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో భక్తుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న చైర్మన్ కరుణాకర్ రెడ్డి

# తిరుమల సౌకర్యాలలో కొత్త సంస్కరణలు

## సామాన్య భక్తునిలా ఆకస్మిక తనిఖీలు జరిపిన చైర్మన్ భూమన

### యాత్రికులకు ఎలాంటి సమస్యలు రానివ్వమని హామీ

**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో నిరీక్షించే భక్తులకు సమయానికి అన్నప్రసాదాలు అందడంలేదనే,పాలు,తాగునీరు ఇవ్వడంలేదనే గత కొంతకాలంగా వస్తున్న ఫిర్యాదులపై టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సామాన్యభక్తుడిలా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కంపార్టుమెంట్లలో వేచివున్న భక్తులతో ఆప్యాయంగా పలకరించి మాటామాటా కలిపి వారి నుంచి సౌకర్యాల కల్పన, సదుపాయాలపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు. టిటిడి చైర్మన్‌గా రెండవసారి బాధ్యతలు చేపట్టిన భూమన కరుణాకర్‌రెడ్డి సామాన్యభక్తులకే నా ప్రాధాన్యం అనే హామీని అక్షరాలా నిజంచేసేలా శనివారం రాత్రి తిరుమలలో వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోనికి ప్రవేశించారు. అక్కడ ఎలాంటి సిఫార్సులు, టోకెన్లులేకుండా తిరుమలేశుని దర్శనానికి వచ్చిన సామాన్యభక్తులు వేచివుండే కంపార్టుమెంట్లలో భక్తులతో మాట్లాడారు. ఎన్ని గంటలకు కంపార్టుమెంట్లకు వచ్చారు? అప్పటి నుంచి వారికి అందుతున్న ఆహారం, తాగునీరు కాఫీ,టీ వంటి సకాలంలో ఇచ్చారా, లేదా అని ఆరాతీశారు. అన్నప్రసాదాలను భక్తులకు సరిపోయేంత అందించాలని సిబ్బందికి సూచించారు. శనివారంకావడం రద్దీపెరగడంతో సామాన్య భక్తుడిలా చైర్మన్ స్వయంగా రంగంలోకి దిగడంతో అధికారులు ఆశ్చర్యపోయారు. ≫2


లండన్ వెళ్లిన సిఎం జగన్ 6లో

వర్షంతో భారత్-పాక్ మ్యాచ్ రద్దు 6లో



ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పిస్తున్న సిఎం వైఎస్ జగన్

# తండ్రికి తనయుడి నివాళులు

**వేంపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ఇడుపులపాయలోని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం నివాళులర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా మధ్యాహ్నం సమయంలో వైఎస్ఆర్ ఘాట్ వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి సిఎం చేరుకున్నారు. సీఎం సతీమణి వైఎస్ భారతి, తల్లి వియమ్మ, తదితరులు వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ప్రార్ధనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటి ఛైర్మన్ జకియా ఖనం, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, రమేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు రవీంద్రనాథరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రాఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, సుధాకర్‌బాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుధ, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఏపీఎస్ఆర్‌టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మన్ పి.శివప్రసాద్‌రెడ్డి, తదితరులు వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. జిల్లా కలెక్టరు వి.విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్, జేసీ గణేష్‌కుమార్, ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ట్రైనీ కలెక్టరు మౌర్య భరద్వాజ్, ఆర్డీవో వెంకటేశులు, డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కమిటీలో 8 మంది

≫దున కాంగ్రెస్ పార్టీ తన మిత్రుల పార్టీలతో సంప్రదింపులు జరిపి ఆ తర్వాతనే అధ్యయనంలో పాల్గొంటుందని తేల్చారు. కేవలం పార్లమెంటు, అసెంబ్లీఎన్నికలే కాకుండా మున్సిపాలిటీలు, పంచాయితీల ఎన్నికలు కూడా ఏకకాలంలో నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలపై పరిశీలనచేస్తుందని గజిట్‌నోటిఫికేషన్‌లో వెల్లడి అయింది. హంగ్ సభ ఉన్నా, అవిశ్వాస తీర్మానం నడిపినా, పార్టీలు ఫిరాయించినా ఇలాంటి సంఘటనలకు ఆస్కారం ఉన్నా ఏకకాలం ఎన్నికలకు వీటిని రద్దుచేయవచ్చా అన్నది కూడా పరిశీలనచేస్తున్నారు. అంతేకాకుండా మొత్తం అన్ని ఎన్నికలకు కలిపి ఒకే ఓటరు గుర్తింపుకార్డు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. 1967వరకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించారు. నాలుగుపర్యాయాలు ఇలాగే ఎన్నికలు జరిగాయి. కొన్ని అసెంబ్లీలు ముందస్తుగా 1968-69లో రద్దుకావడంతో వేరువేరు ఎన్నికలు అనివార్యం అయ్యాయి. లోక్‌సభ కూడా మొదటిసారిగా 1970లో రద్దయి మధ్యంతర ఎన్నికలకు వచ్చింది. 1971లో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అన్న విధానంపై కమ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యదర్శి స్పందిస్తూ బిజెపికిఒకే దేశం ఒకే రాజకీయ పార్టీ అన్న ఆసక్తితో తహతహలాడుతోందని, ప్రతిపక్షం ఒకే వేదికపైకి ఇండియా బ్యానర్‌కిందకు రావడంతో ఆపార్టీకి కలవరంమొదలయిందని పేర్కొన్నారు.

# నదుల అనుసంధానమే లక్ష్యం

≫ చేయటం వలన ప్రయోజనం ఉండదన్నారు.ప్రభుత్వ ప్రణాళిక ఖచ్చితంగా అధికారుల వద్ద ఉండాలంటున్నామన్నారు. ఎందుకంటున్నామంటే,ప్రజల మధ్య తిరిగి వారి విజ్ఞప్తులకు అనుగుణంగా ప్రణాళికా రచన జరిగిందన్నారు.ప్రణాళికలోని ప్రతి వాగ్దానం వెనుక క్షేత్రస్థాయిలో స్వయం పరిశీలనతో రూపొందించిందన్నారుజిల్లా కలెక్టర్లు ప్రతి సంక్షేమ పథకం అమలుకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.తనకు జిల్లా కలెక్టరులే రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.ఏ అభివృద్ధి కార్యక్రమైన విజయవంతం కావాలంటే గ్రాస్‌రూట్ లెవెల్‌లో ఆ పథకం సక్రమంగా అమలు కావాలన్నారు.ఆ దిశలో కలెక్టరుల ఆలోచన సాగాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి సంబంధించి తక్షణ పరిష్కారానికి ఆయా జిల్లా కలెక్టరులకు రూ.కోటిని కేటాయించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఏ పనిచేపట్టినా అది ప్రయోజనకరంగా సాగాలన్నారు.అందుకు అధికారులు బాధ్యతగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. మంత్రులు తమశాఖలో పరిధిలో ఏమీ జరుగుతుంది.అధికారుల వ్యవహార సరళీ, ఆయా పథకాల అమలుపై సమగ్ర అవగాహన కలిగివుండాలని ఆదేశించారు.అధికారులు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరువస్తుందని పునరుద్ఘాటించారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు.ఆ ప్రభుత్వం రూ.వేల కోట్లు బిల్లులను పెండింగ్‌లో పెట్టిందన్నారు.తద్వారా ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను అధిగమించటం అత్యవసరమన్నారు. ఆ దిశలో గత కొన్నినెలలుగా దృష్టి పెట్టామన్నారు. అధికారులు అనవసర వ్యయాన్ని తగ్గించడానికి అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువగా నిధులు తెచ్చుకోవాలన్నారు.అందుకోసం ఢిల్లీలోని అధికారుల సేవలను వినియోగించేకోవాలన్నారు. తమ ప్రభుత్వం ఏమి చేసినా ప్రజలకు సంతృప్తకరమైన స్థాయిలో చేస్తుందనేది నిర్వివాదాంశం కావాలన్నారు.సంతృప్తస్థాయిలో ప్రభుత్వ విధానాలను అమలు చేయాల్సి వుందన్నారు.

# 'ఆదిత్య' సక్సెస్

≫ దూరంలో ఉన్న భూమి, సూర్యుడి మధ్య లోని లాగ్రాంజ్-1పాయింట్ వద్ద హాలో కక్ష్యలో ఆదిత్య ఎల్1ను చేరుస్తారు. ఇందుకు 125 రోజులు అవసరమవుతుందని ప్రయోగ విజయానంతరం ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి అంతరిక్షంలోని నిర్దేశిత కక్ష్యలో క్షేమంగా ఆదిత్య ఎల్1 చేరిందని, ఇది తమకు ఒక ప్రత్యేకమైన ప్రయోగమని ఆయన చెప్పారు. శ్రీహరికోటలో శనివారం మధ్యాహ్నం ఆదిత్య ఎల్1 విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలో విడిపోయిన తర్వాత మిషన్ కంట్రోల్ సెంటర్‌లోని శాస్త్రవేత్తలు చప్పట్లతో మోతమోగించారు. అసలు మొదటి, రెండవ, మూడవ దశలు విడిపోయినప్పుడు కూడా ఈ సారి జయజయధ్వానాలు వినిపించాయి. చంద్రయాన్ ప్రపంచ రికార్డు తర్వాత సూర్య పరిశోధనల కోసం చేసిన ఈ ప్రయోగం ప్రాథమికంగా విజయవంతం కావడంతో శాస్త్రవేత్తల ఆనందానికి హద్దుల్లేకుండాపోయాయి. సోమనాథ్‌ను కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ వెన్నుతట్టి అభినందించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు ఎఎస్ కిరణ్‌కుమార్, కె.రాధాకృష్ణన్, ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు అక్కడే ఉండి ప్రయోగాన్ని వీక్షించారు.

**నాలుగో దశ ఉత్కంఠ భరితం**

పిఎస్ఎల్‌వి రాకెట్ నిర్మాణంలో నాలుగు దశలు ఉంటాయి. ఆదిత్యఎల్1 ప్రయోగం తర్వాత మొదటి మూడు దశలు తక్కువ సమయంలోనే విజయవంతంగా ముగిసిపోయాయి. 10 నిమిషాల కన్నా ముందే ఈ మూడు దశలు క్షేమంగా విడిపోయాయి. అనంతరం నాలుగోదశ మొదలైంది. ఈ సారి రెండుమార్లు మిషన్‌ను కటాఫ్ ఆన్‌లు చేయడం వల్ల నాలుగో దశ ప్రయాణం కొంత ఆలస్యమైంది. ఇస్రో శాస్త్రవేత్తలు ముందుగానే ఈ విధంగా డిజైన్ చేశారు. అయితే గంటకు పైగా నాలుగో దశ నడవడం ఉత్కంఠకు దారితీసింది. రాకెట్ ప్రయోగానికి కొంతముందు నుంచి మిషన్ కంట్రోల్ సెంటర్‌ను చేరుకున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇతర శాస్త్రవేత్తలు గంటన్నరకు పైగా ఒకేచోట రాకెట్ పయనాన్ని కంప్యూటర్ల తెరలపై వీక్షించారు. శ్రీహరికోటలో ఒకవైపు సోమనాథ్‌కు సన్మానాలు, సత్కారాలు జరుగుతుంటే మరోవైపు ఆదిత్య ఎల్1 విజయం తర్వాత ఆయనకు అభినందనల జల్లులు కురుస్తున్నాయి.

**సూర్య పరిశోధనల కోసమే**

అంతరిక్షంలో అతిపెద్దదైన సూర్య గ్రహంపై పరిశోధనల కోసమే ఇస్రో ఆదిత్య ఎల్1ను రూపొందించి ప్రయోగించింది. బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో దీన్ని రూపొందించారు. ఎప్పటినుంచో సూర్యుడిపై పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని పంపించాలనుకున్న శాస్త్రవేత్తల కలలు ఇప్పటికి నిజమయ్యాయి. 2008లో మొదటి చంద్రయాన్, 2013లో మంగళయాన్, 2019లో చంద్రయాన్-2ను ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఏడాది జూలైలో చంద్రయాన్-3ని, సెప్టెంబర్‌లో ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. రెండు నెలలు తిరగక ముందే సూర్య చంద్రుల పరిశోధనలకు ఇస్రో ఉపగ్రహాలను ప్రయోగించడం విశేషం. ప్రస్తుతం అంతరిక్షంలో ప్రవేశించిన ఆదిత్య ఎల్1 క్షేమంగా ఉందని, ఇక దాని సుదీర్ఘ ప్రయాణమే మిగిలి ఉందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది.



ఇంద్రకీలాద్రిపై తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళసై

# కనకదుర్గమ్మను దర్శించిన తెలంగాణ గవర్నర్ తమిళిసై

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందర ్యరాజన్ శనివారం విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం స్నాతకోత్స వంలో పాల్గొనేందుకు గవర్నర్ డాక్టర్ తమిళసై హైదారాబాద్‌నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానిక చేరుకు న్నారు. అక్కడ నుంచి గవర్నర్ డాక్టర్ తమిళసై తన షెడ్యూల్‌ను అనుసరించి నీరుకొండకు వెళ్తూ మార్గమధ్యంలో ఇంద్రకీలాద్రిపై వెంచేసియున్న బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. గవర్నర్ డాక్టర్ తమిళసైకు దుర్గామల్లేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ భ్రమరాంబ,వేదపండితులు పూర ్ణకుంభంతో స్వాగతం పలికారు.అమ్మవారిని దర్శిం చుకున్న అనంతరం గవర్నర్ డాక్టర్ తమిళసైకి పండితులు వేదాశీర్వచనం అందించారు.దేవస్థానం తరుపున ఆమెకు ఈవో భ్రమరాంబ అమ్మవారి ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని అందించారు.ఈ సందర్భంగా గవర్నర్ డాక్టర్ తమిళసై మీడియాతో క్లుప్తంగా మాట్లాడుతూ బెజవాడ కనకదుర్గమ్మను సందర్శించుకోవడం తాను మహాభాగ్యంగా భావిస్తున్నానన్నారు.ఆమె కరుణా కటాక్షాలు ప్రజందరి మీద ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ ప్రాంగణం ఎంతో ఆధ్యాత్మిక.అలౌకికానుభూతిని కలిగించే దిశలోఉందన్నారు. కనకదుర్గ అమ్మవారిని ఆదిత్య-ఎల్1 విజయవంతం కావాలని కోరుకు న్నట్లు గవర్నర్ డాక్టర్ తమిళసై తెలిపారు.దేశం ఇంతగా సాంకేతిక ప్రగతిని సాధించడం అపూర్వమన్నారు.

# రాజకీయ గాలి మారింది

≫ వారిపై కేసులు, వేధింపులు, కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారన్నారు. ప్రశాంతమైన కోనసీమలో కూడా అరాచకాలు సృష్టించారన్నారు. పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందన్నారు. ఇవన్నీ ప్రజల్లో చర్చ జరగాలని, మనం బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారంటీ అనే కార్యక్రమం మొదలు పెట్టామన్నారు. 45 రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బాదుడే బాదుడుతో ప్రజలపై పడిన భారాన్ని వారికి వివరిస్తూనే మనం వస్తే ఏం కలిగే లబ్ధికూడా వారికి చెప్పాలన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ భారీగా పెంచామని, రూ.200 రూపాయల పెన్షన్‌ను రూ.2వేలు చేశామన్నారు. ఉద్యోగులకు 42శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామన్నారు. రైతన్నల కోసం లక్షన్నర రుణమాఫీ చేశామన్నారు. ఒకే దఫాలో రూ.50వేలు మాఫీ చేశామని, రైతులకు రాయితీలు ఇచ్చామని, అన్న క్యాంటీన్‌లు పెట్టామని, పెళ్లికానుక అందించామన్నారు. ఆ పథకాలు అన్ని జగన్ రాగానే రద్దు చేశారన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇవన్నీ గ్రామాల్లో చర్చించాలని, మనం చేసే పనులు, జగన్ చేసిన నష్టం మళ్లీ మనం వచ్చిన తర్వాత అమలు చేసే పథకాల గురించి ప్రజలకువివరించాలన్నారు. అన్నీ ఆలోచించి మహాశక్తి కార్యక్రమం ప్రకటించామన్నారు. మహాశక్తిలో భాగంగా తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. చెప్పిన మాటపై నిలబడే పార్టీ టిడిపి పార్టీ అని అన్నారు. మద్యపాన నిషేధం అని నాడు మాటలు చెప్పిన జగన్ ఇప్పుడు ఏం చేస్తున్నాడని మనం ఇలా మాట మర్చామని ఎద్దేవా చేశారు.

**విద్యుత్ చార్జీల బాదుడుపై చంద్రబాబు సెటైర్లు..**

రజనీకాంత్ కొద్ది రోజుల క్రితం ఒక సభలో చెప్పిన తాజా డైలాగ్‌ను ప్రస్తావిస్తూ విద్యుత్ బాదుడుపై సెటైర్లు ఈ రోజు చెబుతున్నానని కోతలు లేనిచోటు లేదని.. బిల్లులపై ప్రభుత్వాన్ని తిట్టని నోరు లేదని, ఈ రెండు జరగని ఊరే లేదన్నారు. అర్థమైందా సైకో జగన్ రెడ్డి! అంటూ కామెంట్స్ చేశారు. మద్య నిషేదం అన్నాడు.. మద్యంరేట్లుపెంచి జగన్ దోచుకుంటున్నాడు. జగన్‌ను మళ్లీనమ్మితే రూ.400 విద్యుత్ బిల్లు రూ.4వేలు అవుతుందన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:02/09/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 586243
2nd Prize Rs.7000/- 09503
3rd Prize Rs.3500/-
30280 41991 49689 51734 52923
61602 62838 71034 77983 85183
4th Prize Rs.200/-
1051 3359 3425 3622 4672 4853 4904
6952 8375 8795
5th Prize Rs.100/-
0811 1454 1594 3381 7127 7669 8111
8968 9225 9787
6th Prize Rs.50/-
0151 1283 3027 4238 6234 7278 8508
0458 1312 3134 4391 6281 7403 8566
0534 1351 3175 4416 6373 7679 8899
0582 1421 3180 4556 6398 7692 8982
0606 1530 3184 4649 6442 7827 9365
0644 1744 3238 4658 6450 7956 9525
0667 1976 3265 4837 6529 7977 9621
0691 2077 3304 5222 6590 8001 9789
0729 2079 3329 5280 6845 8050 9897
0787 2081 3477 5286 7035 8055 9954
0823 2082 3543 5322 7065 8091
0895 2161 3558 5383 7150 8102
1048 2579 3797 5438 7161 8306
1177 2708 3844 5532 7179 8426
1208 2919 3888 6010 7223 8503

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 251739
2nd Prize Rs.7000/- 56296
3rd Prize Rs.3500/-
00195 35465 36392 38196 38239
54591 64842 67274 72865 79028
4th Prize Rs.200/-
2079 3637 3935 4067 4769 5755 6570
7210 7783 8601
5th Prize Rs.100/-
1074 1104 2746 3403 5915 8143 8332
8369 8419 9132
6th Prize Rs.50/-
0001 1369 3186 4812 6594 7718 8949
0253 1697 3309 4836 6747 7779 8984
0293 1821 3317 4896 6838 7936 9171
0334 1831 3576 4943 6899 8112 9299
0344 2172 3683 5077 6929 8235 9323
0400 2261 3787 5134 6986 8263 9415
0464 2332 3851 5344 7075 8281 9540
0627 2338 3955 5687 7090 8288 9565
0643 2339 4429 5949 7161 8420 9912
0650 2429 4450 5977 7221 8463 9922
0848 2493 4547 6022 7558 8514
1031 2580 4576 6352 7576 8545
1160 2604 4695 6361 7579 8590
1200 2798 4712 6386 7585 8748
1228 2854 4717 6473 7714 8861

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:02/09/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 348410
2nd Prize Rs.7000/- 33496
3rd Prize Rs.3500/-
10669 18828 25702 31848 41164
56115 66089 78869 88502 98549
4th Prize Rs.200/-
0502 0806 1178 2028 2423 3434 4949
7590 8995 9398
5th Prize Rs.100/-
2761 3906 4263 6221 6430 7756 7920
8154 8185 8545
6th Prize Rs.50/-
0062 1568 3253 4011 5322 6820 8870
0114 1592 3265 4218 5360 7113 8980
0186 1839 3328 4354 5430 7286 9058
0416 1899 3454 4512 5570 7304 9105
0467 1903 3481 4541 5906 7876 9193
0491 1964 3658 4671 5963 7926 9294
0501 1997 3684 4811 6069 8037 9403
0592 2002 3689 4872 6093 8092 9590
0872 2078 3694 4970 6118 8118 9710
1034 2475 3716 5082 6137 8372 9989
1238 2840 3761 5116 6196 8482
1436 2856 3803 5137 6366 8608
1458 3109 3827 5181 6557 8831
1541 3113 3851 5217 6714 8849
1555 3147 3983 5312 6754 8859

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 887992
2nd Prize Rs.7000/- 14800
3rd Prize Rs.3500/-
05115 17460 20675 32913 46217
50277 65067 65176 87758 94976
4th Prize Rs.200/-
0142 1102 1980 2857 2924 3438 3495
3536 7955 8011
5th Prize Rs.100/-
1354 1818 3338 3872 4154 5207 6028
6828 7092 7427
6th Prize Rs.50/-
0136 1275 2630 4184 6618 7954 9200
0233 1283 2750 4280 6739 7995 9335
0374 1328 2814 4435 6800 8231 9381
0435 1351 2926 4478 6998 8302 9382
0600 1566 3026 4753 7008 8407 9754
0631 1697 3033 4795 7023 8424 9803
0671 1726 3239 4956 7061 8467 9856
0702 1855 3466 5239 7083 8520 9909
0880 1897 3734 5261 7120 8622 9964
0959 2014 3771 5346 7268 8665 9985
0994 2099 3818 5371 7452 8695
1034 2110 3986 5628 7728 8709
1176 2268 3993 5697 7852 8825
1215 2411 4128 6104 7907 8949
1218 2607 4177 6221 7926 9167

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:02/09/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 932100
2nd Prize Rs.7000/- 20580
3rd Prize Rs.3500/-
00509 04483 07651 12367 18314
29362 37356 43191 59373 81831
4th Prize Rs.200/-
0018 1665 2280 3443 3533 3636 5908
6466 7689 9846
5th Prize Rs.100/-
0119 1903 2628 4086 4951 5709 6951
7034 7873 8005
6th Prize Rs.50/-
0008 1377 2972 4318 5963 7637 9252
0157 1552 3071 4339 6160 7710 9325
0267 1689 3106 4342 6410 7727 9420
0300 1797 3184 4433 6716 7751 9470
0412 1982 3219 4441 6927 7773 9533
0422 1983 3241 4656 6977 8106 9606
0456 2156 3272 4818 7016 8199 9829
0605 2240 3614 5161 7118 8220 9909
0678 2423 3662 5177 7159 8222 9912
0735 2436 3673 5312 7245 8341 9924
0785 2454 3675 5316 7313 8353
0804 2601 3771 5554 7461 8516
0941 2825 4012 5658 7471 8845
0943 2936 4062 5769 7537 8948
1373 2942 4103 5855 7551 9097

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 513927
2nd Prize Rs.7000/- 48127
3rd Prize Rs.3500/-
05399 09955 13519 17730 35595
47026 57929 73791 92658 93507
4th Prize Rs.200/-
1734 1946 2265 3702 3874 4832 5370
7199 7335 8312
5th Prize Rs.100/-
2507 3911 4449 4541 5198 5895 6426
6629 7532 9787
6th Prize Rs.50/-
0011 2417 4675 5903 7189 7827 8927
0029 2429 4694 5944 7213 7850 9088
0068 2496 4709 6117 7239 7865 9107
0168 2532 4818 6129 7254 7917 9136
0240 2666 5060 6251 7325 7966 9304
0289 2704 5083 6395 7366 8131 9423
0604 3149 5091 6540 7367 8144 9601
1160 3326 5193 6576 7375 8299 9696
1191 3638 5289 6687 7534 8347 9713
1297 4086 5398 6694 7573 8395 9932
1574 4104 5589 6731 7603 8497
1866 4107 5615 6797 7611 8552
2001 4442 5632 6836 7654 8715
2124 4651 5775 7108 7758 8908
2215 4672 5841 7173 7812 8918

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:02/09/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 199942
2nd Prize Rs.7000/- 91364
3rd Prize Rs.3500/-
06041 19562 28480 32520 38860
72640 84462 85787 94983 97143
4th Prize Rs.200/-
1811 2790 4455 5888 6461 7694 8889
9045 9108 9392
5th Prize Rs.100/-
0497 1009 3941 5447 7451 7592 8604
8736 8780 8901
6th Prize Rs.50/-
0126 1259 2679 4279 6487 7878 8869
0148 1368 2725 4348 6670 7892 8957
0174 1397 2906 4450 6850 7893 9007
0275 1488 3061 4489 6954 7909 9071
0415 1522 3282 4594 6970 7977 9147
0509 1574 3369 4729 6995 7990 9200
0814 1725 3620 5322 7052 8018 9727
0870 1837 3682 5342 7069 8091 9818
0921 1869 3699 5606 7189 8094 9953
0922 1873 3856 5612 7205 8188 9974
0953 1950 4046 5815 7585 8199
1000 2192 4077 5943 7772 8388
1124 2267 4174 6038 7781 8402
1141 2297 4180 6044 7792 8576
1211 2538 4242 6164 7863 8844

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 719716
2nd Prize Rs.7000/- 71306
3rd Prize Rs.3500/-
06896 16557 24190 31792 51493
56558 62087 73615 85895 98040
4th Prize Rs.200/-
0586 3088 3189 4736 5154 5321 6013
6846 8127 8440
5th Prize Rs.100/-
0780 3174 3384 4135 5590 7544 7601
7781 9144 9729
6th Prize Rs.50/-
0016 1533 3455 5150 7048 8217 9382
0077 1544 3469 5294 7110 8291 9596
0087 1692 3513 5373 7209 8369 9597
0110 1843 3521 5626 7258 8383 9606
0371 2069 3600 5956 7413 8468 9614
0430 2183 3608 6270 7553 8500 9735
0756 2254 3919 6330 7652 8838 9736
0773 2423 4130 6475 7728 8987 9899
0832 2585 4296 6489 7783 9026 9995
0993 2589 4439 6714 7929 9029 9997
1050 2617 4506 6752 7947 9061
1347 2659 4890 6969 7970 9195
1424 2717 4936 6984 8010 9210
1453 3036 4951 6986 8155 9287
1455 3262 5062 7016 8190 9341

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:02/09/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 529103
2nd Prize Rs.7000/- 72829
3rd Prize Rs.3500/-
02597 18990 23485 36991 52537
72023 87665 88377 89083 89296
4th Prize Rs.200/-
1615 2027 2081 2558 4628 5679 8331
9573 9964 9989
5th Prize Rs.100/-
1019 3385 5528 6659 7148 7592 7753
8817 9733 9856
6th Prize Rs.50/-
0150 1493 2979 5158 6087 7129 8427
0333 1553 3004 5274 6148 7153 8530
0348 1597 3301 5323 6286 7195 8813
0444 1647 3513 5386 6309 7270 8881
0446 1765 3646 5460 6319 7416 8905
0499 2188 3691 5592 6324 7574 9154
0663 2221 3971 5628 6340 7636 9450
0667 2223 3999 5641 6341 7708 9753
0711 2609 4088 5755 6694 7856 9775
0842 2650 4331 5874 6779 7925 9951
0905 2682 4384 5906 6858 7926
1317 2735 4566 5919 6945 7970
1371 2747 4743 5923 6978 8026
1421 2913 5053 5940 7023 8227
1439 2956 5142 6015 7121 8414

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 638934
2nd Prize Rs.7000/- 35310
3rd Prize Rs.3500/-
12382 13100 13467 31930 59057
64884 69644 80290 85014 88739
4th Prize Rs.200/-
0737 0768 2515 2771 4587 4624 7666
7886 9777 9883
5th Prize Rs.100/-
0347 1176 2512 2687 4583 5080 6417
8060 8125 9420
6th Prize Rs.50/-
0050 1552 3333 4984 7040 8227 9343
0093 1597 3608 4995 7092 8289 9533
0153 1606 3719 5022 7128 8385 9571
0330 1690 3746 5051 7147 8624 9587
0336 1820 3901 5074 7175 8691 9609
0404 1971 4121 5335 7263 8748 9646
0546 2023 4253 5445 7376 8752 9707
0565 2098 4273 5808 7507 8770 9826
0618 2108 4373 6005 7546 8782 9854
1128 2411 4383 6076 7570 8798 9938
1160 2490 4618 6127 7772 8859
1167 2520 4759 6225 7806 8877
1312 3041 4912 6339 7881 9069
1330 3229 4954 6498 8136 9112
1355 3241 4973 6890 8201 9264

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:02/09/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 347748
2nd Prize Rs.7000/- 69252
3rd Prize Rs.3500/-
14522 36132 36416 47405 58529
69642 71240 71712 82289 93415
4th Prize Rs.200/-
2396 2507 3468 5418 5705 6050 6181
8668 8831 9408
5th Prize Rs.100/-
0213 1270 1420 2135 2287 3353 3442
7301 7744 9049
6th Prize Rs.50/-
0049 1700 3632 4548 6258 7632 9215
0296 1840 3656 4837 6288 7667 9285
0303 1853 3658 4853 6306 7671 9371
0405 2442 3686 4930 6528 7774 9541
0460 2486 3723 5021 6560 7934 9653
0479 2699 3738 5053 6664 7957 9701
0494 2728 3838 5172 6678 7979 9743
0526 2776 3967 5234 6697 8212 9759
0597 2835 4023 5240 6730 8248 9873
0651 2924 4067 5267 6731 8433 9891
0749 3094 4107 5296 6764 8483
1015 3224 4236 5419 6839 8843
1319 3346 4269 5580 7217 8995
1514 3364 4314 5673 7410 9009
1649 3409 4414 6235 7431 9020

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 135167
2nd Prize Rs.7000/- 68149
3rd Prize Rs.3500/-
13302 24519 35491 46519 68408
68600 79196 92140 92543 92914
4th Prize Rs.200/-
0401 1084 1108 1261 1867 2528 6358
7793 7964 9417
5th Prize Rs.100/-
0157 0524 1843 2509 3879 5452 7866
8024 8033 9392
6th Prize Rs.50/-
0095 2336 3928 5175 6840 8321 9404
0265 2348 3969 5228 6886 8355 9484
0281 2750 4050 5316 6961 8366 9507
0372 2757 4053 5355 6976 8413 9668
0499 2772 4484 5496 7261 8453 9778
0707 2821 4530 5531 7331 8512 9785
0721 2825 4532 5597 7468 8519 9822
0963 2881 4628 5719 7579 8545 9889
0969 3004 4648 6055 7657 8577 9890
1004 3011 4753 6634 7759 8847 9899
1053 3073 4855 6670 7863 9057
1133 3663 4886 6722 7907 9066
1422 3757 4930 6741 7921 9193
1611 3863 5009 6757 8143 9194
2164 3881 5076 6786 8204 9235



వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్

## నివాళులర్పించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల

**వేంపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** తెలుగు ప్రజల గుండెల్లో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం వేంపల్లె మండలంలోని ఇడుపులపాయకు ఆమె వచ్చారు. తల్లి విజయమ్మతో కలిసి వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరన్నారు. వైఎస్ఆర్ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. రైతు లేనిదే భవిష్యత్తు లేదని జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులకు నిధులు విడుదల చేసి, కాలువలకు నీళ్లిచ్చి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన వైఎస్ఆర్ రైతు పక్షపాతి అని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఇచ్చి రైతుల పట్ల తమకున్న ప్రేమ ఏమిటో చూపించాడన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు న్యాయంచేసిన మహనీయుడు వైఎస్ఆర్ అని ఆమె అన్నారు. వైఎస్ఆర్ లేరన్న మాట జీర్ణించుకోలేక 700మంది చనిపోయారని, వారి ప్రాణత్యాగం వైఎస్ఆర్ బిడ్డఎన్నటికీ మరిచిపోదని తెలిపారు.

**కెసిఆర్ అవినీతి పాలన అంతం కావాలి**

తెలంగాణలో కెసిఆర్ అవినీతి పాలన అంతం కావాలన్నదే తమ ముఖ్య ఉద్దేశ్యమని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఈ విషయమై సోనియా, రాహుల్‌గాంధీలను కలిసి సుదీర్ఘంగా చర్చించినట్లు ఆమె వెల్లడించారు. అధికారంలో ఉండి ఇచ్చిన మాటలను కెసిఆర్ నిలబెట్టుకోలేదని తెలిపారు.

# ఆదిత్య ఎల్-1 ప్రయోగంపై సిఎం జగన్ హర్షం

**విజయవాడ, సెప్టెంబరు2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదిత్య ఎల్-1 ప్రయోగంపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలకు భారతీయ అంతరిక్ష సాంకేతికలను మరింత ఎత్తుకు తీసుకుని వెళ్లారంటూ ఎక్స్(ట్విటరు)వేదికగా సీఎంజగన్ ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేసారు. సూర్యుడిపై పరిశోధనలకుగాను ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని శ్రీహరికోట షార్ నుంచి ఇస్రో తన రాకెట్‌ద్వారా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది, ఎల్-1 పాయింట్‌కు చేరుకున్నాక ఇదేళ్లపాటు సూర్యుడిపై పరిశోధనలు కొనసాగిస్తుంది. ఈ ప్రయోగం అపూర్వమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. దేశం సాంకేతిక రంగంలో సాధిస్తున్న ప్రగతికి మన రాష్ట్రం వేదికగా నిలవడం అపూర్వమని ఆయన వ్యాఖ్యానించారు.ఇస్రో శాస్త్రవేత్తలు

**ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందన**

నిర్వహించే మరిన్ని ప్రయోగాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సూర్యుడిపై చేపట్టిన ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్‌పై రాష్ట్ర, దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతు న్నాయి. చంద్రయాన్-3తో చరిత్ర సృష్టించి, ఆ వెంటనే సూర్యుడిమీద ప్రయోగంలో తొలి అడుగు వేసినందుకు ఇస్రో శాస్త్రవేత్తలపై అంతటా ప్రశం సలు వర్షం కురుస్తుంది.ఏపీలో ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం సందర్భంగా పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలు ధరించి ప్రదర్శనలు చేసారు.

# కొత్త సంస్కరణలు

≫వారి పనితీరులో వేగం కనిపించింది. అయితే చాలావరకు భక్తులకు అన్నప్రసాదాలు అందలేదనే ఫిర్యాదులు ఛైర్మన్‌కు తెలిసినట్లు సమాచారం. సామాన్యభక్తులకు సర్వదర్శనం 14గంటలు సమయం పడుతుందని విజిలెన్స్అధికారులు తెలిపారు. రాత్రి 7గంటల వరకు సామాన్యసర్వదర్శన భక్తులను 47కంపార్టుమెంట్లనుండి దర్శనానికి పంపినట్లు వివరించారు. మొత్తంమీద ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా శనివారం రాత్రి ఆకస్మికతనిఖీలు చేపట్టడంతో రానున్న రోజుల్లో మరిన్ని అంశాలపై ఆయన దృష్టి సారించనున్నారనేది టిటిడి వర్గాల్లో చర్చమొదలైంది.

## వారం - వర్జ్యం

**3-9-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
చవితి రా.10-54; రేవతి మ. 03-46
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగం సంతృప్తినిస్తుంది. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**వృషభం:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి.బంధువులను కలుసుకుంటారు.

**మిథునం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులు ఉంటాయి.

**సింహం:** రుణాలు తీరుస్తారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. రుణాలు లభిస్తాయి.

**తుల:** ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం, ఓపికతో ఉండండి.

**వృశ్చికం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధువులను కలుస్తారు.

**మకరం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** ఆర్థికంగా బాగుంటుంది. శత్రువుల బాధలు సమసిపోతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుమలేశునికి తొమ్మిదిరోజుల ఉత్సవాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వర స్వామిని ఎన్నిసార్లు దర్శించినా మళ్లీమళ్లీ చూడా లనే తపన భక్తులకు కలుగుతుంది. స్వామివారి ముగ్ధమనోహర రూపాన్ని దర్శించుకుంటున్న లక్షలాదిమంది భక్తులు మరోసారి నీ దర్శనభాగ్యం కల్పించవా అంటూ మనసులోనే ప్రార్ధిస్తుంటారు. ఏడుకొండలస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్స రానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మో త్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహనసేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు.

ఈ ఏడాది అధికమాసం రావడంతో తిరుమలేశునికి రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. చాంద్ర మానం ప్రకారం ప్రతి మూడవసంవత్సరం అధికమాసం వస్తుంది. ఇలా వచ్చిన సందర్భంలో కన్యామాసం(భాద్రపదంలో) సాలకట్ల వార్షిక బ్రహ్మో త్సవం, ఆశ్వయుజంలో దసరా నవరా త్రుల్లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు వుంటాయి. సెప్టెంబర్ 18వతేదీ సోమవారం నుంచి 26వతేదీ మంగళవారం వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలు, అక్టోబర్ 15వతేదీ నుంచి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిం చేలా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, ఆగమ సలహామండలి, అర్చకులు నిర్ణయించారు.

## 18న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం

**"బ్రహ్మోత్సవ వైభవం...భక్తులకు పుణ్యపావనం":4**

కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు, దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి తొమ్మిదిరోజులపాటు జరగ నున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు 17వతేదీ సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు.

ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరిపిస్తారు. తొలివాహనసేవగా 18వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ మొదలవు తుంది. అదే రోజురాత్రి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకు వచ్చి సమర్పిస్తారు. తొమ్మిదిరోజులపాటు జరిగే వాహనసేవల వివరాలు:

| తేదీ | | ఉదయం | రాత్రి |
|---|---|---|---|
| 18 | సోమవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 19 | మంగళవారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 20 | బుధవారం | సింహవాహనం | ముత్యపుపందిరి వాహనం |
| 21 | గురువారం | కల్పవృక్షవాహనం | సర్వభూపాలవాహనం |
| 22 | శుక్రవారం | మోహినీఅవతారం | గరుడవాహనం |
| 23 | శనివారం | హనుమంతవాహనం, స్వర్ణరథం | గజవాహనం |
| 24 | ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 25 | సోమవారం | రథోత్సవం | అశ్వవాహనం |
| 26 | మంగళవారం | పల్లకీ ఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |

**"వాహనసేవల వీక్షణతో ముక్తిప్రాప్తి":**

ఏడుకొండలపై ఏడాదికోసారి జరిగే బ్రహ్మోత్సవాల్లో రోజుకు రెండు వాహనాలపై దేవుడు ఊరేగుతారు. లక్షలాదిమంది భక్తులు దర్శించుకుని తరిస్తారు. ఒక్కో వాహనంద్వారా ఒక్కో ముక్తిప్రాపిస్తుంది.

| వాహనసేవ | దర్శనంద్వారా ప్రాప్తి |
|---|---|
| 1.హంసవాహనం | అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని కలిగిస్తుంది |
| 2.సింహవాహనం | భీతిబాధలు తొలగుతాయి |
| 3.కల్పవృక్షవాహనం | కోర్కెలు నెరవేరుతాయి |
| 4.హనుమంతవాహనం | మంచి స్నేహితులు లభ్యమవుతారు. |
| 5.గరుడవాహనం | దివ్యమైన వైకుంఠప్రాప్తి శుభదర్శనం |
| 6.సూర్యప్రభవాహనం | రాజ్యాంగపరమైన అధికారుల వల్ల కార్యాలు సిద్ధిస్తాయి. |
| 7.చంద్రప్రభవాహనం | మంచి ఆరోగ్యం |
| 8.సర్వభూపాలవాహనం | సమాజంలో పేరుప్రతిష్టలు, పదవులు లభిస్తాయి. |
| 9.రథోత్సవం | పునర్జన్మరాహిత్యం కలిగి శాశ్వత పరమపదం ప్రాప్తిస్తుంది. |
| 10.అశ్వవాహనం | భౌతికమైన జ్ఞానేంద్రియాలను కట్టుదిట్టంచేసి దివ్యమైన జ్ఞానం సిద్ధిస్తుంది. |
| 11.చిన్నశేషవాహనం | మానవుడు మాధవుడికి నిజమైన సేవకుడవుతాడు. కుండలినీ యోగసిద్ధి ఫలం లభిస్తుంది. |



# వైఎస్‌రాజశేఖరరెడ్డికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నివాళి

**విజయవాడ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ నివాళు లర్పించారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇప్పటికి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. వైఎస్సార్ రాజశేఖరరెడ్డి 14వ వర్దంతి సందర్భంగా ఆయనకు గవర్నర్ సామాజిక మాధ్యమం ఎక్స్(ట్వీటరు) వేదికగా నివాళిని అర్పించారు. వైఎస్సా ఆర్‌ను నేటికి ప్రజలు మరిచిపోలేదన్నారు. అందుకు కారణంగా ఆ మహానేత తన జీవితాన్ని ప్రజల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్, 104 ఆరోగ్యసేవల నుండి ఇతర రాష్ట్రాలు కూడ స్పూర్తి పొందాయని గవర్నర్ ట్వీట్ చేశారు. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు పూర్తి స్దాయి సంక్షేమానికి రాజశేఖరరెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు. ఏపీ ప్రజల్లో ఆయన చారిత్రాత్మక నేతగా నిలవడం మరువలేని విషయం అన్నారు. నాయకులు ఎప్పుడు మంచి చేస్తే ప్రజలు మరచిపోరన్నారు. రాజశేఖరరెడ్డి చేసిన మంచి పనులు మరువలేనివన్నారు. చరిత్రలో ఒక నాయకుడు ఇంతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసినవారిగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిర స్థాయిగా నిలిచిపోతారన్నారు.

**వైఎస్‌కు సోనియా,రాహుల్,ఖర్గే నివాళి**

ఎఐసీసీ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేలు వైఎస్ వర్దంతి సందర్భంగా ఎక్స్‌వేదికగా నివాళు లర్పించారు. రాజశేఖరరెడ్డి ప్రజలు మరువలేని నేతగా వారు వర్ణించారు. ఆయన లేకపోవడం కాంగ్రెస్‌కు తీరని లోటని వ్యాఖ్యానించారు. ఆయన ఆత్మశాంతి కలగాలని వారు ఆకాంక్షించారు.



## టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు ముగ్గురు ప్రమాణస్వీకారం

**తిరుమల,సెప్టెంబర్ 2, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా కృషి చేస్తామని ముగ్గురు బోర్డు సభ్యులు తెలి పారు. స్వామివారి చెంత సేవచేసే భాగ్యం కల గడం తమ పూర్వజన్మసుకృతమని చెప్పారు. 53వ టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుల్లో శనివారం ముగ్గురు సభ్యులు సీతారెడ్డి, విశ్వనాథరెడ్డి, సత్య నారాయణ దేవుని చెంత సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం వీరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనా నంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండ పంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, గోవిందరాజన్ పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ దేశవ్యాప్తంగా ప్రభావం చూపాలి

### తెలంగాణ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** బిఆర్‌ఎస్ దేశవ్యాప్తంగా ప్రభావం చూపాలని, తెలంగాణ ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడోసారి ప్రమాణస్వీకారం చేయాలని తిరుమలేశుని వేడుకు న్నట్లు తెలంగాణా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలను స్వామివారు చల్లగా చూడాలని, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని మొక్కుకున్నట్లు చెప్పారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కుటుం బంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి దర్శన సమయంలో స్వామివారికి మొక్కులు చెల్లించు కున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

# వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు



వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా రాజశేఖరరెడ్డి వర్దంతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సజ్జల, మంత్రులు జోగి రమేష్, మెరుగుతదితరులు

**విజయవాడ, సెప్టెంబరు2, ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలన, పాలన ఎలా ఉండాలో చూపించిన వ్యక్తి మహానేత వైఎస్సార్ అని వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారుశుక్రవారం తాడేపల్లి లోని వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి సజ్జల రామకృష్ణారెడ్డి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్న వేసిన అడుగుకి పదడుగులు వైఎస్ జగన్ వేశారన్నారు. వైఎస్సార్ ఆశయాలకు శాశ్వత ముద్ర ఉండేలా వైఎస్ జగన్ పాలన చేస్తున్నారన్నారు. సిఎం జగన్‌ను బలోపేతం చేస్తూ ఆయన అడుగులో అడుగు వేద్దామనిపిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహనరెడ్డి తండ్రి రాజశేఖరరెడ్డి స్పూర్తితో ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. జాతీయ స్దాయిలోనే ఇతర రాష్ట్రాలకు స్పూర్తిదాయక మైన రీతిలో సిఎం జగన్ పరిపాలనను అందిస్తున్నారన్నారు. మంత్రులు జోగిరమేష్, మెరుగు నాగార్జున, ఎమ్మెల్యే లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ మరణించినా ఆయన జ్ఞాపకాలు నిలిచే ఉన్నాయన్నారు. తండ్రి బాటలోనే వైఎస్ జగన్ నడుస్తున్నారన్నారు. లోకేష్ అసమర్థుడని, ఎప్పటికీ నాయకుడు కాలేడని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం జగన్ ఎక్స్(ట్వీటరు) వేదికగా నాన్న భౌతికంగా దూరమైనా నేటికి ఆయన చిరునవ్వు, ఆ జ్ఞాపకాలు అలానే నిలిచి ఉన్నాయన్నారు. దేశ చరిత్రలోనే సంక్షేమాన్ని సరికొత్తగా నిర్వచించి, ప్రజల అవసరాలే పాలనకు ప్రధానాంశం కావాలని చాటి చెప్పారన్నారు. ప్రతి అడుగులోను నాన్ననే స్పూర్తిగా ఇకపైకూడా ఈప్రభుత్వం అడుగులు వేస్తోంద న్నారు. విజయవాడ నగరంలో వైఎస్సా ఆర్ వర్థంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వైఎస్సా ఆర్ సర్కిల్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి భారీ విగ్రహానికి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు, ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతమరెడ్డి, దేవినేని అవి నాష్, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు వైఎస్సా ఆర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లా ల్లోను వైఎస్సా ఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఆయా జిల్లాల్లో, ఉపముఖ్య మంత్రులు కొట్టు సత్యనారాయణ, పి,నారాయణస్వామి, అంజాద్‌బాషా, బూడి ముత్యాలనాయుడు, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, అంబటి, చెల్లుబోయిన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ ఇడుపులపాయలో వైఎస్సా ఆర్ ఘాట్ వద్ద నివాళిని అర్పించారు.

## రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సాఆర్ వర్ధంతి కార్యక్రమాలు

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో....,**

రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సా ఆర్ 14వ వర్ధంతి కార క్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోను ఘనంగా జరిగాయి. విజయవాడలోని ఎపీపీసీసీ కారా లయం ఆంధ్రరత్నభవనంలో వైఎస్సా ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు జరిగాయి. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరహరశెట్టి నరసింహరావు, గుర్నాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వైఎస్సా ఆర్‌కు నివాళులు అర్పించారు.

# అమరావతి భారీ స్కామ్

### ఎంపీ విజయసాయిరెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణం పేరిట చంద్రబాబు భారీగా అవినీతికి పాల్పడ్డారని వైకాంగ్రెస్‌పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయరెడ్డి ఆరోపించారు. అస్సలు అమరావతి అనేదే భారీ స్కామ్ అన్నారు. ఈ స్కామ్‌లో చంద్రబాబు రూ. లక్షల కోట్లు దోచుకుతిన్నారన్నారు. ఎక్స్ (ట్వీటరు) వేదికగా విజయసాయిరెడ్డి కి ఐటీ నోటీసుల వ్యవహారంలో చంద్రబాబు బదులు చెప్పాలని మరోసారి ట్వీట్ చేసారు. ఐటీ రిటర్నుల్లో చూపని ఈ రూ.118కోట్లును అక్రమ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదో చెప్పాలంటూ నోటీ సులు జారీ చేసింది. ఇన్‌ఫ్రా కంపెనీల నుంచి ముడుపుల రూపంలో తీసుకున్న రూ.118 కోట్లను లెక్క చూపని ఆదాయంగా పరిగణిస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఐటీ శాఖ పేర్కొంద న్నారు. తాను వ్యాఖ్యానించినట్లుగానే అమరావతి అనేది భారీ స్కామ్ అన్నారు. డొల్ల కంపెనీల ద్వారా చంద్రబాబు ముట్టిన రూ.118కోట్లు సముద్రంలో నీటి బొట్టులాంటివన్నారు.

# ధార్మికసంస్థ టిటిడిలో అభివృద్ధిపై తిరుపతిలో మేధావుల సదస్సు

### బ్రహ్మోత్సవాల అనంతరం పవర్‌పాయింట్ ప్రెజంటేషన్



**తిరుమల, సెప్టెంబర్ 2ప్రభాతవార్త ప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు, ధర్మప్రచారాని పెద్దపీట వేయడం, శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల అభివృద్ధి తదితర అంశాలపై చేపట్టిన మంచి పనులు దేశవ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసేలా త్వరలో మేధావుల సదస్సు జరగనుంది. టిటిడిపై, అధికారుల పనితీరుపై వస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు ఈ సదస్సు ముఖ్యఉద్దేశ్యం కానుంది. ఇందుకు 2019 జూన్‌నుండి 2023 ఆగస్టు వరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, సామాన్య భక్తులకు సులభ దర్శనం, ఎస్‌ఎస్‌డి టోకెన్లు అమలు, విఐపి బ్రేక్ దర్శనాల్లో మార్పులు ,గదుల కేటాయింపులో నూతన విధానం వంటి అంశాలపై ఈ సదస్సులో మేధావులతో చర్చ, పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేయనున్నారు.

ఈ సదస్సు స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈనెలలో స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై ఉన్న భక్తివిశ్వాసాలను దెబ్బతీసేలా సోషల్‌మీడియాలో కొందరు దుష్ప్ర చారం చేస్తుడటం బాధాకరమని ఇఒ ఏవి ధర్మా రెడ్డి పేర్కొన్నారు.

# మహానంది ఆలయ ప్రాంతంలో ఎలుగుబంటి సంచారం



**మహానంది, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది క్షేత్రంలో గత రెండు రోజులుగా ఈశ్వర్‌నగర్ కాలనీలో మరియు పెద్ద నంది సమీపంలో తెల్లవారుజామున ఎలుగుబంటి సంచరించినట్లు స్థానికులు తెలిపారు. దీంతో అటుగా వెళ్తున్న స్థానికులు దానిని ఈళలు, కేకలు పారద్రోలే ప్రయత్నం చేశారు. ఆలయ సమీపంలోని వసతి గృహ సమీపంలో పంటపొలాల్లోకి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుందని ఆలయ సిబ్బంది భక్తులను అప్రమత్తం చేశారు. అంతేకాక అటవీశాఖ అధికారులకు సమాచారం అందించామని ఆలయ అధికారులు గ్రామస్థులు తెలిపారు. ఏదిఏమైనప్పటికి గత రెండు రోజులుగా ఎలుగుబంటి సంచారంతో భక్తులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు సరైన చర్యలు తీసుకొని భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# కన్నుల పండువగా రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం



బృందావనానికి ప్రత్యేక పూజలు చేస్తున్న పీఠాధిపతి



హెలికాప్టర్‌లో పూలవర్షం కురిపిస్తున్న దృశ్యం

**ఘనంగా ఉత్తరారాధన వేడుకలు**

**హెలికాప్టర్‌తో పూలవర్షం**

**వైభవంగా వసంతోత్సవం**

**భవిష్యవాణి వినిపించిన పీఠాధిపతి**

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**మంత్రాలయం, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** భక్తుల కోలాటాలు, గొరవయ్యల నృత్యాలు, హరిదాస కీర్తనలు, జయహో రాఘవేంద్ర అంటూ భక్తుల భక్తిపారవశ్యం మధ్య కొలిచేవారి కొంగుబంగారం శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవ వేడుకలు శని వారం మంత్రాలయంలో కన్నుల పండువగా జరిగాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘ వేంద్రస్వామి మఠంలో 352వ సప్త రాత్రో త్సవాలలోభాగంగా ఉత్తరారాధన వేడుకలు ఘనంగా చేశారు. శ్రీమఠంపీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువజాము నుండే సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, ఉత్సవ రాయర పాదపూజ, విశేష పంచామృతా భిషేకం, వేదవ్యాసుల పూజ, అలంకార సంతర్పణ, అష్టోదకం, కనకాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను శ్రీమఠం నుండి సంస్కృత పాఠశాల వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి రంగులు చల్లుకొని వసంతోత్సవం నిర్వహించారు.

ఉత్సవమూర్తుల ప్రతిమను మహారథంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధి పతి మహారథంపైనుండి భక్తులకు భవిష్యవాణి వినిపించారు. శ్రీమఠం ముందుభాగంలో ఉన్న కారిడార్ నుండి ముఖద్వారం మీదుగా రాఘవేంద్ర స్వామి సర్కిల్ వరకుజయహో రాఘవేంద్ర అంటూ రాఘవేంద్రస్వామి నామస్మరణ చేస్తూ మహా రథోత్సవం నిర్వహించారు. శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ప్రత్యేక హెలికాప్టర్‌తో మహా రథంపై స్వామివారికి పూలవర్షం కురిపించారు. దీంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు. మహా రథోత్సవం తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు శ్రీమఠం అధికారులు అన్నదానం, ఉచిత వైద్య సౌకర్యం, పార్కింగ్, తాగునీరు తదితర వసతులను కల్పించారు. ఈ మహా రథోత్సవంలో పలువురు రాజకీయ నాయ కులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి, వైసిపి యువజన నాయ కులు వై.ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ భీంరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, సర్పంచ్ భీమయ్య తదితరులు పాల్గొని పీఠాధిపతిచే ఫల, పుష్ప, మంత్రాక్షతలతో ఆశీర్వదించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డిఎస్‌పి సీతారామయ్య, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణు గోపాల్ రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: రాఘవేంద్రస్వామి 352వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా బెంగళూరు పట్టణానికి చెందిన డా.రక్షా కార్తీక్ నటన ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్‌వారు చేసిన భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది. హైదరాబాద్ పట్టణానికి చెందిన డా.నీలిమ సుదర్శన్ చేసిన కర్ణాటక సంగీత కచేరి భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఒ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఒ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు జరిగినా మళ్లీ సిఎం జగనే

### మంత్రి కారుమూరి



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా, తాము పోటీకి సిద్ధంగా ఉన్నామని, మళ్ళీ తమనేత జగన్ సిఎంగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు స్పష్టం చేసారన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలనా విధానాల పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ మేరకే ఎన్నికలకు వెళ్తుందన్నారు. ఒక వేళ కేంద్రం జమిలి ఎన్నికలకు వెళ్తానంటే అందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం ఒకే జాతి. ఒకే ఎన్నిక విధానాన్ని అమలులోకి రావాలన్నా, సాంకేతికంగా పలు అంశాలను పాటించాలన్నారు. అందువలన ఆ విధంగా ఎన్నికలు జరిగినా కొన్ని నెలలు గడువు పడుతుందన్నారు. ఒక వేళ ఈఎన్నికలు షెడ్యూలు కన్నా ఒక రెండునెలలు ముందుకు వస్తాయో మోనన్నారు. ఎలా జరిగినా, ఎప్పుడు వచ్చిన తమ ప్రభుత్వం భారీ విజయం సాధిస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఎంత సమర్ధవంతంగా పౌరసరఫరాల వ్యవస్దను నిర్వహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అభినందించిం దన్నారు. కేంద్రం మనం ప్రజలకు దగ్గర వెళ్లి రేషన్ అందిస్తున్న తీరును మెచ్చుకుందన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలకు కందిపప్పు కుడా ఇవ్వలేద న్నారు.

ఈ విషయం ఆయన అనుకూల మాధ్యమాలకు తెలుసుకదా అన్నారు. మార్కెట్‌లో కందిపప్పు ధర రూ.150 ఉంటే, రేషన్‌షాపు ద్వారా తాము కిలో రూ.80కి ఇస్తున్నామన్నారు. కేంద్రం పుచ్చిపోయిన కందులు ఇస్తామంటే తాము వద్దన్నా మన్నారు. దానికి బదులుగా శనగలు ఇస్తామని చెప్పింది. అవి కుడా వద్దని, కంది పప్పు మాత్రమే కావాలని అడిగామన్నారు. దానికి కేంద్రం కుడా ఒకే చెప్పిం దన్నారు. త్వరలోనే అవి రాగానే ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు. విపక్షనేత చంద్రబాబుపై మంత్రి ఘాటైన పదజాలంతో ఐటి నోటీసు వ్యవహారంలో పలు ఆరోపణలు చేసారు. చంద్ర బాబును ఉద్దే శించి దివంగత నేత ఎన్టీ రామారావు చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు.

డ్రగ్స్ స్మగ్లర్ల విషయంలో టి.నాబ్ కఠినంగానే వుంటున్నా మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ఆగకపోవడంతో స్మగ్లర్ల ఆర్థిక మూలాలను ధ్వంసం చేయాలని సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగానే కేంద్ర నార్కోటిక్ విభాగంలో వున్న స్మగ్లర్స్ అండ్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మానిప్యులేటర్స్ (సఫేమా) చట్టం 1976ను అమలు చేసేందుకు టి.నాబ్ రెడీ అయ్యింది. దీని తరువాత ఇటీవల టి నాబ్ అధికారులు శివార్లలోని నానక్‌రాంగూడకు చెందిన ముగ్గురు గంజాయి స్మగ్లర్లను అరెస్టుచేశారు. వీరివద్దనుంచి సుమారు 50లక్షల రూపాయల గంజాయిజప్తు చేశారు. ఇదే సమయంలో వీరిపై సఫేమా చట్టం అమలుచేసి వారి వద్ద గంజాయి తరలించేందుకు వాడిన స్కార్పియో వాహనంతో పాటు గంజాయి స్మగ్లింగ్‌ద్వారా సంపాదించిన రెండు ద్విచక్ర వాహనాలు, రెండు కోట్లరూపాయల విలువ చేసే రెండుఇళ్లు, 43లక్షల రూపాయల విలువ చేసే ప్లాట్, 16 బ్యాంకుల్లో వున్న 1.53 కోట్ల రూపాయల ఎఫ్‌డిలు జప్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కేసుల్లో పట్టుబడ్డ నేరగాళ్లపై సఫేమా చట్టం అమలు చేయడం ఇదే తొలిసారిగాచెప్పాలి. ఈచట్టంఅమలుతో జప్తు అయిన నేరగాళ్ల స్థిర, చరాస్తులను వారు అమ్మేందుకు వీల్లేదు. ఇళ్లలో వారువుండే అవకాశంవున్నా వీటినిఎవరికీ అమ్మేందుకు కుదరదు. జప్తుఅయిన వాహనాలు సర్కారుపరం అవుతాయి. ఈ ఆస్తులను చెన్నైలోని కేంద్ర నార్కోటిక్ బ్యూరో దక్షిణాది రాష్ట్రాల విభాగానికి దఖలు చేస్తారు. ఈఆస్తులు ఎలాసంపాదించారనే దానిపై డ్రగ్స్‌స్మగ్లర్లు నిర్ణీతగడువులోగా ఆ విభాగం అధికారులకు వివరాలుఅందించాల్సి వుంటుంది. ఈ వివరాలతో అధికారులు సంతృప్తి చెందకపోతే ఆ ఆస్తులు నార్కోటిక్ విభాగం అధికారులు అధికారికంగా వేలం వేసి వచ్చిన డబ్బును కేంద్రప్రభుత్వ ఖాతాలో జమాచేస్తారు. అలాగే బ్యాంకుల్లోవున్న ఎఫ్‌డిలపైనా నిందితులు సకాలంలో వివరాలు ఇవ్వకుంటే వీటినికూడానార్కోటిక్ విభాగం జప్తుచేసి కేంద్రంఖాతాలోవేస్తుంది. ఇదంతా ఏడాదికాలంలోనే జరిగిపోతుంది. నిందితులకు కఠిన శిక్షలు కూడా పడతాయి.

# మహానగరంలో ఆగని డ్రగ్స్ దందాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

హైదరాబాద్ మహానగరం మాదకద్రవ్యాల వినియోగంలో ముంబాయితో పోటీపడి దూసుకుపోతోందని ఓ అధ్యయన సంస్థ పరిశీలనలో చాలాకాలం క్రితమే తేలింది. అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ఐటి రంగంతోపాటు అనేక కార్పొరేట్ కంపెనీలు రావడం, రియల్ ఎస్టేట్ బలంగా వుండడం వంటి కారణాల వల్ల లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావడంతో దేశవ్యాప్తంగా అనేక నగరాలకు చెందిన యువత ఇక్కడకు వుండసాగింది. ఇదే సమయంలో ఈ యువతలో 25 శాతం వరకు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారడం శోచనీయమైన అంశంగా చెప్పాలి. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టేందుకు పోలీసు, అబ్కారీ విభాగాలతో పాటు కొత్తగా ఏర్పాటైన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అనేకచర్యలు తీసుకుంటున్నా ఇదంతా మిలమిల మెరుపులు, పైపై మెరుగులు అన్న చందంగానే వుందనే విమర్శలు వస్తున్నాయి. 2017లో హైదరాబాద్‌లో సంచలనాత్మక రీతిలో వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ రాకెట్ ఉదంతం మొదలుకొని తాజాగా రట్టయిన మాదకద్రవ్యాల స్కాం వరకు పరిశీలిస్తే పోలీసు, అబ్కారీ విభాగాల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మాదకద్రవ్యాల స్మగ్లర్లు పట్టుబడిన ప్రతీసారి పెద్దమొత్తంలో గంజాయి మొదలుకొని కొకైన్, నల్లమందు తదితర డ్రగ్స్ లభిస్తుండడం ఒక ఎత్తయితే ఆ తరువాతసాగే విచారణ అతీగతీలేకుండా పోతుండడం మరోఎత్తు. డ్రగ్స్ స్మగర్లను అరెస్టు చేసిన ప్రతీసారి పోలీసు, అబ్కారీ విభాగాల అధికారులు త్వరలో స్మగర్లకు సహకరించిన వారిని, వీరి నుంచి మాదకద్రవ్యాలను కొన్న బడా బాబులు, ఇతరుల భరతం పడతాం. వారి అంతు చూస్తాం అంటూ మీడియా ముందు హుంకరిస్తున్నా ఆ తరువాత జరిగే అనేకానేక పరిణామాల కారణంగా ఇప్పటి వరకు స్మగ్లర్లు మినహా బడా బాబులెవరూ అరెస్టు కాకపోవడం గమనార్హం. జంట నగరాలు, శివారు ప్రాంతాలలో మాదకద్రవ్యాల మాఫియా బలంగా వుందనేది కాదనలేని సత్యం. గంజాయి మొదలుకొని కొకైన్ వంటి ఏ రకమైన డ్రగ్స్ అయినా నిమిషాల వ్యవధిలో డోర్ డెలివరి అవుతుండడం బహిరంగ రహస్యమే. కొకైన్ వంటి మాదకద్రవ్యాల విషయంఅటుంచి గంజాయి గురించి ఎంత చెప్పినా తక్కువేనని అనాలి. ఒకప్పటి గుడుంబా డెన్‌లన్నీ నేడుగంజాయి వనాలుగా మారిపోయినా సర్కారీ విభాగాలు ఏమీ చేయలేకపోతున్నాయి. పాఠశాల విద్యార్థులు మొదలుకొని కాలేజి విద్యార్థులు, ఐటి ఉద్యోగులు బడాకంపెనీల్లో పనిచేసే వారు, సినీరంగంలో వున్న ప్రముఖులు ఇలా అనేకరంగాల వారిని డ్రగ్స్‌మాఫియా తన ఉచ్చులో లాగడం విదితమే. 2017 జూన్ నెలలో వెలుగు చూసిన డ్రగ్స్‌మాఫియా తెలుగు సినీరంగాన్ని ఓ కుదుపు



కుదిపేయడం తెలిసిందే. అప్పట్లో పదుల సంఖ్యలో సినీరంగ ప్రముఖులను అబ్కారీశాఖ విచారించింది. నైజీరియన్ డ్రగ్స్ డాన్ కెల్విన్‌గ్యాంగ్ తెలుగు సినీ ప్రముఖులకు మాదకద్రవ్యాలను ఎలా సరఫరా చేసిందనేది కూడా అప్పట్లో అధికారులు రట్టు చేశారు. ఈ క్రమంలో పలువురు సినీ ప్రముఖుల రక్తం, గోళ్లు, తలవెంట్రుకల నమూనాలను కూడా సేకరించారు. దీని తరువాత కెల్విన్‌తో సంబంధాలున్న వారందరిని అరెస్టు చేస్తామని అబ్కారీశాఖ ప్రకటించినా ఇంతవరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. ఇదేసమయంలో కెల్విన్‌తో సంబంధాలున్న వారు ఇప్పటికీ దర్జాగా తిరుగుతున్నారు. అప్పట్లో కెల్విన్‌ను విడిచిపెట్టకుంటే అప్పటి అబ్కారీశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ అకున్ సబర్వాల్‌ను అంతమొందిస్తామని నైజీరియా నుంచి డ్రగ్స్‌మాఫియా కేటుగాళ్లు ఏకంగా ఆయనకే ఫోన్‌లో బెదిరించారు. ఒక ఐపిఎస్ అధికారికి డ్రగ్స్‌మాఫియా నుంచి ఫోన్ రావడం రాష్ట్రంలో ఇదే తొలిసారికాగా దీనిపై పోలీసుల విచారణ అతీగతీ లేకుండాపోయింది. దీని తరువాత నెథర్లాండ్ దేశానికి చెందిన మరో స్మగ్లర్ కమింగా ఏకంగా ఐటి కంపెనీలు, బడా వ్యాపారవేత్తలకు మాదకద్రవ్యాలు అందిస్తూ దొరికిపోగా ఈకేసులో కూడా బడాబాబులతో పాటు ఐటి కంపెనీల ఉద్యోగులు ఎవరినీ అరెస్టుచేయలేదు. కెల్విన్, కమింగాల తరువాత అనేక మంది నైజీరియన్లు, ఆఫ్రికా దేశస్తులు, ఇంకొందరు భారతీయులు మాదక ద్రవ్యాలు అమ్ముతూ పట్టుబడ్డారు. ఇదే సమయంలో గంజాయి అయితే లెక్కలేనంతగా పట్టుబడింది. కిలోల కొద్ది గంజాయి పట్టుబడిన ఉదంతాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. స్మగ్లర్లు అరెస్టయిన ప్రతీసారి అబ్కారీ, పోలీసు విభాగాల అధికారులు చెప్పేదొకటే త్వరలో ఈ కేసులతో సంబంధం వున్నవారిని కటకటాల్లోకి నెట్టుతాం. వారు ఎంతటి వారైనా వదిలేది లేదు. ఈ కేసుల విచారణకు ప్రత్యేక బృందాలను దింపుతున్నాం. ఇందులో అనుభవజ్ఞులైన అధికారులున్నారు అని స్మగ్లర్ల అరెస్టు సందర్భంగా అబ్కారీ, పోలీసు విభాగాలు చెబుతున్నా ఆ తరువాత ఈ కేసులతో సంబంధం వున్నవారు పట్టుబడుతున్న ఉదంతాలేవి కానరావడం లేదు. ఇదంతా గమనిస్తుంటే డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు విషయంలో పోలీసు, అబ్కారీ అధికారులు హడావిడి చేయడం మినహా ఆ తరువాత కేసుల గురించి పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. 2017 నుంచి ఇప్పటి వరకు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో పోలీసులతో పాటు అబ్కారీ విభాగాలు 300 మందికి పైగా మాదకద్రవ్యాల స్మగ్లర్లను అరెస్టు చేయగా వీరితో సంబంధాలున్న వారు, వీరి గురించి మాదకద్రవ్యాలు ఖరీదు చేసినవారు 50 మంది వరకు అరెస్టయి వుంటారు. మిగతా వారు ఏమయ్యారనేది తెలియడం లేదు. ఇదిలావుండగా సాధారణంగా గంజాయితో పాటు మాదక ద్రవ్యాలు వాడేవారిలో బడా బాబులే ఎక్కువగా వుంటారు. వీరితో పాటు 30 శాతం సామాన్యులు వుంటారు. ఇందులో కొన్నిసార్లు సామాన్యులు మాదకద్రవ్యాలు కొనడం నుంచి అమ్మేస్థాయికి ఎదిగిన క్రమంలో పట్టుబడిన ఉదంతాలు వున్నాయి. అయితే ఇదే బడాబాబుల వరకు వచ్చేసరికి సీన్ రివర్స్ అవుతుండడం గమనార్హం. టాలీవుడ్‌ను కుదిపేసిన డ్రగ్స్‌మాఫియా, ఆ తరువాత సంచలనం రేపిన ఐటిరంగం డ్రగ్స్‌స్కాం, బడా పాఠశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం వంటి అంశాలు ఈ కోవలోకే వస్తాయి. టాలీవుడ్ ఉదంతానే తీసుకుంటే అప్పట్లో సంచలనం రేపిన ఈ కేసుల్లో కనీసం 20 మంది తెలుగు సినీప్రముఖులు అరెస్టు కావాల్సి వుంది. ఇదే సమయంలో వంద మందిపై నేరాభియోగాలు దాఖలు చేయాల్సి వుంది, కానీ అబ్కారీ శాఖ విచారణ ఏదో సాదాసీదాగా సాగిందనే విమర్శలు వచ్చాయి. దీంతో పాటు ఐటి రంగం, బడా పాఠశాల్లో మాదక ద్రవ్యాల వినియోగంలో కూడా అనేక మంది బడాబాబులు తప్పించుకున్నారని అప్పట్లోనే వార్తలు గుప్పుమన్నాయి. అప్పటి అబ్కారీ శాఖ డైరక్టర్ అకున్ సబర్వాల్‌ను బెదిరించిన వారిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదు సరికదా? ఆఖరుకు బెదిరించిన నేరగాళ్లు ఎవరన్నదీ కూడా తెలియరాలేదు. ఇలా చెప్పుకుంటూపోతే అనేక డ్రగ్స్ స్మగర్ల అరెస్టు తరువాత జరిగే విచారణలోపోలీసు, అబ్కారీవిభాగాల వైఫల్యాలు అనేకం వున్నాయని చెప్పాలి. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్ స్మగ్లర్లు హైదరాబాద్‌లో సురక్షిత స్థావరాలను ఏర్పాటు చేసుకోగలిగారని పలువురు చెబుతున్నారు. వీరి భరతం పట్టాలంటే డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టుతో పాటు ఆ తరువాత సాగే విచారణ కూడా అంతే వేగంగా సాగాలని వారంటున్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు నిర్ణయించిన సర్కారు ఈ క్రమంలోనే టి.నాబ్‌ను ఏర్పాటు చేయడం తెలిసిందే. టి.నాబ్ ఏర్పాటుకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పేరిట ప్రత్యేక విభాగాలు పనిచేసేవి. ఇప్పుడు ఇవన్నీ టి.నాబ్‌లో విలీనం అయ్యాయి. కాగా టి.నాబ్ ఏర్పాటయ్యాక రాష్ట్రంలో ఇప్పటి వరకు వందమందికి పైగా కరుడుగట్టిన డ్రగ్స్‌స్మగ్లర్లు పట్టుబడగా ఇందులో పదిమంది వరకు విదేశీయులు కూడా వున్నారు. ఇందులో అనేక మంది ఏళ్ల తరబడి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన వారు కూడా వున్నారు. ●

# పొలిమేర పేచీ..

అరుణాచల్‌ప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

గిల్లికజ్జాలు పెట్టుకోవడంలో చైనా తర్వాతే ఎవరైనా. ఈ విషయం ప్రపంచంలోని అన్ని దేశాలకు అనుభవంలోకి వచ్చినదే. అది మనకు మరికొంచెం ఎక్కువ. అరుణాచల్ ప్రదేశ్‌ను తమ హద్దులలోని భూభాగంగా పేర్కొంటూ చైనా ప్రభుత్వం గతవారం విడుదల చేసిన అధికారిక మ్యాప్‌ను చూస్తే డ్రాగన్ ఎంత జిత్తుల మారి వైఖరి అవలంభిస్తున్నదో అర్థమవుతుంది. జోహాన్నెస్ బర్గ్‌లో 'బ్రిక్స్' సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ముఖాముఖి చర్చలు జరిపారు. కరచాలనాలు చేసుకొన్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అన్నీ బాగానే ఉన్నాయి. కానీ మోడీ తిరిగి ఢిల్లీ చేరుకోగానే, చైనా ఆ మ్యాప్‌ను విడుదల చేయడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. అరుణాచల్‌తోపాటు అక్సాయ్‌చిన్ ప్రాంతం కూడా చైనా తమదే అంటోంది. తైవాన్, దక్షిణ చైనా సముద్ర ప్రాంతాలు కూడా తమ దేశ పరిధిలోనివే అని చైనా వాదిస్తోంది. చైనా తనహద్దులు దాటి, విస్తరణ కాంక్షతో అనేక దేశాలలోని ప్రాంతాలను తమవే అని చెప్పుకోవడం కొత్తకాకపోయినా, గతంలో మ్యాప్ విడుదల చేసినప్పుడు కూడా ఇలాగే చేస్తే భారత్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో కూడా తీవ్ర నిరసనను ప్రకటించింది. మోడీ చర్చలు జరిపినప్పుడల్లా తర్వాతి మ్యాప్‌లో సవరణలు చేస్తామని జిన్‌పింగ్ అనడం కూడా జరిగింది. ఇంతకు ముందు నాలుగు మ్యాప్‌లలో ఏవిధంగా అరుణాచల్‌ను చైనా అంతర్భాగంగా ప్రకటించిందో, ఎలాంటి మార్పు చేయకుండా గతవారం విడుదల చేసిన మ్యాప్‌లోనూ ప్రకటించింది. అరుణాచల్ అంతా తనదేనని ప్రకటిస్తున్న చైనా గత ఆరేళ్లుగా అక్కడి 32 ప్రాంతాల పేర్లు కూడా మార్చివేసి, వాటికి చైనీస్ పేర్లు జోడించి మ్యాప్‌లో ప్రకటించడం మొదలుపెట్టింది. భారతీయ పేర్లను మార్చివేసి చైనా పేర్లు పెట్టడం వల్ల ఆ ప్రాంతాలు తమవే అని వాదించడానికి చైనాకు మరింత అవకాశం ఏర్పడుతోంది. అరుణాచల్‌కు ఆవలివైపున సరిహద్దుల వెంబడి సకల సౌకర్యాలతో కాలనీలు ఏర్పాటు చేయడం ద్వారా భారతీయులు అక్కడికి వలస పోయేందుకు వీలు కలిగిస్తోంది. దాదాపు ఆరు దశాబ్దాల క్రితం ఆక్రమించిన అక్సాయ్‌చిన్ ప్రాంతాన్ని ఇప్పుడు చైనా ఒకరణక్షేత్రంలా మార్చివేస్తోంది. అక్కడ సైనిక కార్యకలాపాలు ఉధృతంచేసి, భారీ నిర్మాణాలు చేపట్టినట్లుకూడా ఇటీవల కొన్నిచిత్రాలు అంతర్జాతీయ మీడియాలో రావడాన్ని బట్టి చైనా ఎన్ని కుట్రలకు పాల్పడుతున్నదో అర్థమవుతుంది. అక్సాయ్‌చిన్1950ల నుంచి మన లడఖ్‌లో భాగం గానే ఉంది. 1962 యుద్ధంలో దానిని చైనా ఆక్రమించింది. ఉత్తర లడఖ్‌లోని సరిహద్దు ప్రాంతం శత్రుదుర్భేద్యంగానే చాలాకాలం ఉన్నా, స్నేహం నటిస్తూనే చైనా ఆ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో, అవి వెలుగులోకి వచ్చేసరికి చాలాకాలం పట్టడంతో ఈలోగా జరిగిననిర్లక్ష్యం కారణంగా పరిస్థితి చేయి దాటిపోయింది. అక్సాయ్ చిన్ ప్రాంతంలో ఇప్పుడు చైనా బంకర్లు చాలానే కనిపిస్తున్నట్లు అమెరికా స్పేస్ టెక్నాలజీ కంపెనీ 'మాక్సర్' విడుదల చేసిన శాటిలైట్ చిత్రాల ద్వారా తెలుస్తోంది. చైనా ఆక్రమణలు ఇప్పుడు తేలికగానే బయటపడుతున్నాయి. అయితే వాటిని నిరోధించడానికి భారత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటున్నదా? అన్న విషయంపైనే సందేహాలు ముసురుతున్నాయి. చైనా దురాక్రమణలు ఇవాళ మొదలైనవి కావు. అయిదారు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. వాటిని మొదట్లోనే సమర్థవంతంగా అడ్డుకొనకపోవడంవల్లనే చైనా మరింతగా రెచ్చిపోవడానికి దారితీస్తోందనవచ్చు. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసి)కు తూర్పు ప్రాంతంలో చైనా సొరంగాలు తవ్వడాన్ని భారత్ గట్టిగా ప్రతిఘటించకపోతే ముందు ముందు మరిన్ని ప్రమాదాల్లోకి జారిపోవలసి వస్తుంది. దక్షిణ టిబెట్‌లో భాగంగా అరుణాచల్‌ప్రదేశ్ తమదేనంటూ ఇలాంటి మ్యాప్‌లు విడుదల చేయడం ద్వారా చైనా వాదిస్తోంది. గత ఏప్రిల్‌లో 11 ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడానికి జిన్‌పింగ్ ప్రభుత్వం ప్రయత్నించినప్పుడు భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో అప్పటికి ఆ ప్రయత్నాన్ని విరమించింది గానీ, తాజా మ్యాప్‌లో తిరిగి ఆ 11 ప్రదేశాలకు ఎవరూ ఏమీ చేయలేరనే దురహంకారంవల్లనే చైనా ఈవిధంగా వ్యవహరిస్తున్నదని దీనితో స్పష్టమవుతోంది. 2017, 2021లో విడుదల చేసినమ్యాప్‌లలో 15ప్రదేశాల పేర్లనుమార్చివేసింది. చివరికి అరుణాచల్‌ప్రదేశ్‌నే 'జంగ్నాన్' గా మార్చివేసింది. ఆధికారిక జాతీయ పటాల జారీలో ఇలా చైనాప్రతీసారి పొలిమేర పేచీలనుపెంచుతున్నా భారత్ ప్రభుత్వాలు మాత్రంవాటిని గట్టిగా ప్రతిఘటించకపోవడం విచిత్రంగా కనిపిస్తుంది. ఆరున్నర దశాబ్దాలుగా చైనా, భారత్ మధ్య నిరంతర ఘర్షణ వాతావరణమే కొనసాగుతోంది. మరోవారం రోజుల్లో ఢిల్లీలో జి-20 సమావేశాలు జరగనున్నతరుణంలో ఈవివాదం పెల్లుబుకడం ఆలోచించవలసిన అంశం. నిరసనలు భారీగా వినిపించడం వల్లనోఏమో! జిన్‌పింగ్ తానుస్వయంగా ఆ సదస్సులకు రావలసిఉన్నా, రారనే అభిప్రాయమే వినిపిస్తోంది. జిన్‌పింగ్ వచ్చినా, రాకున్నా ఆ సమావేశాల్లో చైనా మెడలు వంచడానికి మన ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవలసి ఉంది. అరుణాచల్, అక్సాయ్ చిన్‌లను చైనా కన్నెత్తి చూడకుండా చేయాలి. చైనాను కట్టడి చేయడానికి కొత్తవ్యూహాలను రూపొందించుకోవాలి. చైనా కుతంత్రాలను కట్టడిచేయడానికి ఐక్యరాజ్య సమితిలోని మెజారిటీ సభ్యదేశాలతో ఏకగ్రీవతీర్మానం చేయించడానికి భారత్ ప్రయత్నిస్తేసమస్య కొంతవరకు దారిలోకిరావచ్చు. గతంలో కొన్నిప్రయత్నాలు జరిగాయి కానీ అవి ఫలించలేదు. వచ్చే సర్వసభ్య సమావేశం నాటికి ఈదిశగా ప్రభుత్వం మరోసారి గట్టిప్రయత్నం చేయవలసిఉంది. అంతర్జాతీయ సమాజం విధించే ఆంక్షలతోనే చైనాదురాక్రమణలకు అడ్డుకట్టపడుతుంది. ●



చైనా డ్రాగన్

# భారత సంతతి వ్యక్తికే పట్టం!

సింగపూర్


**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ప్రవాస భారతీయుల పరపతి నానాటికీ పెరిగిపోతోంది. భారతీయ మూలాలున్న వ్యక్తులు అటు రాజకీయంగాను, వాణిజ్యపరంగా కూడా పేరుప్రఖ్యాతులు సంపాదిస్తున్నారు. అమెరికా, లండన్, కెనడా దేశాలు ఇప్పటికే ప్రవాసులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అంతేకాకుండా తమ రాజకీయ చాతుర్యం, వ్యూహాత్మక నేపథ్యం కూడా ఇందుకు బాటలు వేస్తున్నాయి. ఇపుడు సింగపూర్‌లో కూడా అదే విధంగా భారతీయ సంతతికి చెందిన మాజీ డిప్యూటి ప్రధానమంత్రి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. పలు దేశాల వారసులుగా బరిలోకి దిగినప్పటికీ ప్రధానంగా ఈ భారత సంతతి వ్యక్తికే సింగపూర్ ప్రజలు పట్టం కట్టారు. తార్మాన్ షణ్ముగరత్నం ఈవారంలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచారు. దశాబ్దకాలంలో మొట్టమొదటి సారిగా ఎన్నికల్లో పోటీ జరిగింది. సింగ పూర్ ఎన్నికల విభాగం 66 ఏళ్ల ఆర్థికవేత్తను ఇద్దరు ప్రత్యర్థుల కంటే ఎక్కువ ఓట్లు సాధించారని, 70.4 శాతం బాలట్లు రాబట్టుకోగలిగారని ప్రకటించింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి తాన్‌మెంగ్ ద్యూయి తార్మన్ షణ్ముగరత్నం ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఇప్పటివరకూ అధ్యక్షుడుగా ఉన్న హాలిమా యాకోబ్ స్థానంలో షణ్ముగరత్నం అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తారు. 2017 నుంచి ఇప్పటివరకూ కూడా యాకోబ్ పోటీలేని వ్యక్తిగా అధ్యక్షపదవిలో ఆరేళ్లపాటు కొనసాగారు. అధ్యక్షపదవికి ఎన్నికవ్వాలంటే సింగపూర్‌లో కఠిన నిబంధనలు అనుసరించాల్సి ఉంటుంది. అవినీతి నిరోధక దర్యాప్తులను వేగవంతం చేయడం, వాటికి ఆమోదం తెలపడంతో పాటు వీటో అధికారాలు, ఆర్థిక నిల్వలు పరిపుష్టి వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అధికారం లో ఉన్న పీపుల్స్ యాక్షన్‌పార్టీకి షణ్ముగరత్నం ఎన్నిక కొంతమేర బూస్ట్ ఇచ్చినట్లయింది. 1959 నుంచి సింగపూర్‌లో పిఎపి పాలన కొనసాగిస్తోంది. సుదీర్ఘ పాలనకాలంలో ఈపార్టీ కూడా రాజకీయ పరంగా కుంభకోణాల్లో చిక్కుకుని ఇపుడు కొత్త అధ్యక్షుడికి అవినీతి కుంభకోణాల దర్యాప్తు చేసేందుకు అధికారాలను కల్పిస్తోంది. కొత్త అధ్యక్షుడు ఇప్పటి వరకూ దీర్ఘకాలంపాటు ఆర్థిక మంత్రిగా కూడా పని చేసారు. పీపుల్స్ యాక్షన్‌పార్టీలో సుదీర్ఘకాలం గుర్తింపు కలిగిన నాయకుడిగా పేరుపొందారు. అధ్యక్షపదవికి ఎలాటి వివాదాలు, విమర్శలు ఎదుర్కొనేందుకు ఆస్కారం ఇవ్వకుండా ముందుగానే ఆయన తన ఉపప్రధాని పదవికి రాజీనామాచేసి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత ప్రభుత్వంతో ఆయనకున్న సంబంధాల కారణంగా ఎన్నికల ప్రచారంలో ఆయన స్వతంత్ర భావాలపైనా ప్రత్యర్థులు విమర్శలు సంధించారు. అయినాసరే షణ్ముగరత్నం వీటన్నింటినీ అధిగమించి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. సింగపూర్ అధ్యక్షపదవికి ఎన్నికవడం అంటే ప్రపంచదేశాల్లో విజేతకు ప్రతిష్ఠాకరమైన అంశంగానే భావిస్తారు. రాజకీయేతర పదవిగాను, రాజ్యాంగబద్ధమైన పదవిగాను, నిష్పాక్షిక విధినిర్వహణ చేయాల్సిన పదవిగా సింగపూర్ ప్రజలు భావిస్తారు. సింగపూర్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆధ్వర్యంలో నడుస్తుంది. ప్రస్తుతం లీహ్‌సెన్‌లూంగ్ ప్రధానిగా కొనసాగుతున్నారు. షణ్ముగరత్నం ఆర్థికమంత్రిగా కొనసాగిన పీపుల్స్ యాక్షన్ పార్టీయే అక్కడ ప్రభుత్వం నడుపుతోంది. శనివారం విడుదలయిన ఫలితాల్లో పిఎపి దీర్ఘకాలిక నేతకే పట్టం కట్టారు. ప్రత్యర్థులు ఎన్జీకాక్‌సాంగ్ కూడా ఆర్థిక నిపుణుడే. సావరిన్ వెల్త్‌ఫండ్ జిఐసిలో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అధికారిగా పనిచేసారు. ఎన్నికల్లో ఆయనకు 15.7శాతం మాత్రమే ఓట్లు లభించాయి. అలాగే మరో ప్రత్యర్థి బీమా కంపెనీ మాజీ అధిపతి ట్యాన్‌కిన్ లియాన్ సైతం షణ్ముగరత్నాన్ని నిలువరించలేకపోయారు. నేషనల్ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ తరపున పోటీ చేసిన లియాన్‌కు 13.9శాతం ఓట్లు మాత్రమే లభించాయి. 2.5 మిలియన్ల సింగపూర్ ఓటర్లు దశాబ్దం తర్వాత గట్టిపోటీ మధ్య జరిగిన ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకుని తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోగలిగారు. భవిష్యత్తుపట్ల ఎంతో విశ్వాసం ఉంచిన సింగపూర్‌ప్రజలు తనను గెలిపించారని, తనపై ఎంతో నమ్మకంతో తనకు విజయం ఇచ్చారని తార్మాన్ విజయోత్సాహంతో ప్రకటించారు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం కొనసాగిన తార్మాన్‌కు ఆర్థికపరంగా మంచి అనుభవం ఉంది. ట్రెజరీ నిల్వలు పెంపునకు ప్రణాళికలు, దేశ ఆర్థికపరిపుష్టిని పెంచడంలో ఆయనకే సామర్థ్యం మెండు అని అటు అధికార పార్టీ నాయకులేకాకుండా సింగపూర్ ఓటర్లు కూడా విశ్వసించారు. విదేశీ ప్రముఖులతో భేటీ పరంగాను, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి చేసే ప్రసంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. ఎలాంటి నిధులు డ్రా చేయాలన్నా కూడా సింగపూర్‌లో అధ్యక్షుడి ఆమోదం తప్పనిసరి అవుతుంది. అందువల్లనే ఆర్థిక నిల్వలకు దేశ అధ్యక్షుడు గేట్‌కీపర్‌గా వ్యవహరిస్తారని ఇప్పటికీ చెపుతుంటారు. ఇపుడు కొత్త అధ్యక్షుడుతోపాటు ఇప్పటివరకూ పనిచేసిన హాలిమా యాకోబ్, టోని టాన్‌లు కూడా పిఎపి పార్టీనుంచి వచ్చినవారే కావడంతో ఆరుదశాబ్దాలుగా సింగపూర్‌లో పీపుల్స్ యాక్షన్‌పార్టీ అప్రతిహతంగా కొనసాగుతున్నదని స్పష్టం అవుతోంది. సింగపూర్‌లో భారతీయ మూలాలున్న వ్యక్తులు అత్యధికంగా ఉన్నారు. దక్షిణభారత్ నుంచి వెళ్లినవారే ఎక్కువమంది ఉన్నారు. వీరంతా వాణిజ్యరంగాల్లో స్థిరపడి అటు రాజకీయంగా కూడా నిలదొక్కుకుంటున్నారు. అలాంటి వారిలో ప్రముఖుడుగా ఇపుడు షణ్ముగరత్నం నిలిచారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



షణ్ముగరత్నం

# ఎన్నికల ముందైనా సీమ ప్రాజెక్టులకు మోక్షం లేదా?



వి.శంకరయ్య

తెలుగుదేశం హయాంలో రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులపై అటూ ఇటూగా బడ్జెట్ కేటాయింపుల మేరకు నిధులు వ్యయం చేస్తూ చివరదశలో కొన్ని కొత్త ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతులు ఇచ్చి టెండర్లు కూడా పిలిచారు. వీటిలో కొన్ని పనులుకూడా మొదలైనవి. సీమలో బాగా వెనుకబడిన ప్రాంతంగా పరిగణించే ఉమ్మడి అనంతపురం జిల్లా ఉమ్మడి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి చెందిన భైరవానితిప్ప పేరూరు ఎత్తిపోతలు వేదవతి ఆర్డీయస్ కుడికాలువ కొంత మేర గుండ్రేవుల పథకాలు ఈ లిస్ట్‌లో ఉన్నాయి. దురదృష్టమేమంటే రాయలసీమ బిడ్డ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత ఒక్క కలంపోటుతో అన్నీ అటకెక్కాయి. తర్వాత ఏం జరిగింది. వివరించనక్కర్లేదు. అయితే ఇటీవల టిడిపి అధినేత చంద్రాబాబు నాయుడు తన హయాంలో రాయలసీమ ప్రాజెక్టులపై వ్యయం చేసిన నిధులు వైసిపి పాలనలో చేసి ఖర్చు గణాంకాలతోసహా తన పర్యటనలో వివరించడం సీమలో ఆసక్తికర చర్చకు దారితీసింది. నాలుగున్నరేళ్ల గడచిపోయి ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తుదకు తను పునాది రాళ్లు వేసిన పథకాలైనా నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించి ఉండాలి. ఆ జాడ కన్పించడం లేదు. ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ఎన్ని అమలు చేసినా కొన్ని దశాబ్దాలుగా రాయలసీమలో నీళ్ల కోసం తపించే సెంటిమెంట్ ముందు దిగదుడుపనే అంశం గుర్తించినట్లు లేదు. రాయలసీమలో కర్నూలు కడప, అనంతపురం జిల్లాల వాసులు డిమాండ్ చేస్తున్న సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం గురించి కనీసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయలేదంటే ఏమని భావించాలి? సీమకు చెందిన ఎమ్మెల్యేలకు అంతకన్నా పట్టడం లేదు. గతంలో ఈ సెంటిమెంట్ ఒడిసిపట్టుకోవడమే కాకుండా పెంచి పోషించిన డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞం మొదలుపెట్టి మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన వారసత్వం ఉందని భావించే 2019 ఎన్నికల్లో సీమ ప్రజలు ఏకపక్షంగా తీర్పుఇచ్చారు. తదనంతర పరిణామాలతో జగన్మోహన్‌రెడ్డి నేడు ఏ మేరకు నష్టపోతారో 2024 ఎన్నికల్లో తేలవలసి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు పొందింది. నేడో రేపో సీతమ్మసాగర్‌కు లభించనున్నది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కన్నా మెరుగైన అనుకూలతలున్న రాయలసీమ ఎత్తిపోతలతోపాటు పలు సీమ పథకాల గురించి రాష్ట్రప్రభుత్వం మరిచిపోయింది. యేటా కోట్లాది రూపాయలు బటన్ నొక్కి ఉచితాలు పంపకం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనకు రాజకీయ జన్మఇచ్చి తరతరాలుగా నిత్యక్షామపీడిత ప్రాంతంగా ఉన్నరాయలసీమ ప్రాజెక్టుకు యేటాపదివేల రూపాయలు వ్యయం చేయలేదనే వ్యథ అసంతృప్తి నేడు సగటు సీమవాసుల్లో బలంగా ఉంది. దక్షిణ తెలంగాణ యెడల తెలం గాణ ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధాశక్తులు ఆంధ్రప్రదేశ్‌లో కరవైం దని వాపోతున్నారు. తుదకు కేంద్రప్రభుత్వం నుండి పలు పథకా లకు నిధులు రాబట్టడంతో వైఫల్యం చెందుతున్నదనే భావన సర్వత్రా ఉంది. 2022లో కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం ఉన్న సమయంలో అప్పర్ భద్ర ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రక టించే సమయంలో కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల వద్ద ఫైల్ కదిలిన తీరు పరిశీలించితే ఎవరైనా ముక్కుమీద వేలు వేసుకోవలసినదే? కాని నేటి పరిస్థితుల్లో రాజ్యసభలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం గట్టెక్కాలంటే వైసిపి పార్టీ సభ్యుల అండ తప్పనిసరి. కాని ఈ సదవకాశాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గొంతెండిపోతున్న రాయలసీమ లాంటి మెట్ట ప్రాంతంలో ప్రాజె క్టులకు నిధులు వివిధ రకాల అనుమతులు పొందటానికి ఉప యోగించడం లేదు. తుదకు చట్టబద్ధత గల ప్రత్యేక ప్యాకేజి గల్లంతైంది. పలు రకాలుగా అప్పులు పొందడం కేంద్రం నుండి వచ్చే నిధులు



దారి మళ్లించితే అభ్యంతరాలు లేకుండా చూసు కోవడానికి ఉపయోగించుకొనే పనిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మునిగి తేలుతున్నారనే అభిప్రాయం సీమలో క్రమేణా బలపడుతోంది. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన హయాంలో ప్రతిపాదించిన దుమ్ముగూడెం సాగర్ టెయిల్ పాండ్ అటకెక్కించి దాని స్థానంలో నిర్మిస్తున్న సీతమ్మ సాగర్‌కు రేపోమాపో పర్యావరణ అనుమతులు లభించనున్నాయి. పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంపై నిత్యం విమర్శనాస్త్రాలు సంధించుతూనే మరోవైపు బేరసారాలతో లాబీ చేయించుతూ సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్ కన్నా ముందున్నారు. వాస్తవంలో కేంద్రం జలవనరుల శాఖలో తెలంగాణకున్న బలమైన లాబీ ఆంధ్రప్రదేశ్‌కు లేదు. రాయలసీమ ఎత్తిపోతల లాంటి పథకాలకు పర్యావరణ అనుమతులు లభించితే పాక్షికంగానైనా వెంటనే నిర్మాణం సాగించవలసి ఉంటుంది. అందుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవనీ ఫలితంగా కాలయాపన చేస్తున్నారనే భావన లేకపోలేదు. ఇంతకీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కొత్త ప్రాజెక్టు. అపెక్స్‌కౌన్సిల్ అనుమతి అవసరం. ముఖ్యమంత్రి కెసిఆర్ పాతజీవోలు చూపెట్టి కొత్తగా పరిపాలన అనుమతులు ఇచ్చి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు బదులు కాళేశ్వరం నిర్మిస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కూడా ఆ కోవకు చెందినదే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జురాల రిజర్వాయర్ నుండి 70 టియంసిల జలాలు ఎత్తిపోతలకు 'డిపిఆర్' తయారు చేయమని జీవో నెంబరు 72తో 2013 ఆగస్టు 8వ తేదీ ఆదేశాలు ఇచ్చారు. ఈ లోపు రాష్ట్ర విభజన జరిగింది. తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ జీవో నెంబర్ 105తో 2015 జూన్ 10వ తేదీ పరిపాలనలో అనుమతి ఇచ్చారు. అది కూడా జురాలకు 180 కిలోమీటర్ల కింద భాగంలో 90 టియంసిలు లిఫ్ట్‌ను ప్రతిపాదించారు. కృష్ణ యాజమాన్య బోర్డు నెలకొల్పి నోటీపై చేసిన తర్వాత కేంద్ర జలవనరుల శాఖ ఇచ్చిన ఆదేశాలు ఏమంటే ఏ పథకమైనా స్థలం మార్చినా ప్రాజెక్టుల నీటి నిల్వ సామర్థ్యం మారినా కొత్త ప్రాజెక్టుగానే భావించబడుతుందని స్పష్టత ఇచ్చారు. కానీ ఈ అవకాశాన్ని కూడా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం న్యాయపరంగా సాంకేతికంగా తుదకు రాజకీయంగా ఏమాత్రం ఉపయోగించుకోవడం లేదు. ఈ ప్రమాదం ముందుగానే పసిగట్టిన కెసిఆర్ 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి రాకుండా జగన్మోహన్ రెడ్డికి అన్ని విధాలా అండదండలిచ్చారు. ఈ వ్యూహం కెసిఆర్‌కు బాగా కలిసొచ్చింది. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఎన్ని జిమ్మిక్కులు చేసినా నీటివాటా విడుదల యాజమాన్యబోర్డు పరిధిలో ఉన్నందున ఈ వైతరణి నదిదాటడం అంత సులభం కాదు. కాగా టిడిపి హయాంలో 2016 సెప్టెంబర్ 21వ తేదీ జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అప్పట్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కొత్తదని వాదించడం ఈ పథకంతోపాటు దిండిఎత్తిపోతల పథకం నిర్మాణం నిలుపుదల చేయాలని తీర్మానించడం జరిగింది. కాని ఈ పథకాల నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం కొనసాగించింది. తదుపరి కేంద్రమంత్రి షెకావత్ ఆధ్వర్యంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంగురించి పెద్దగా పట్టుబట్టలేదు. తదుపరి ఈ అంశం గ్రీన్‌ట్రిబ్యునల్‌కు వెళ్లింది. గమనార్హమైన అంశమేమంటే గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులు లేవనిఆదేశాలు ఇచ్చినతర్వాత కూడా తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం నిర్మాణం సాగించింది. మరీ అన్యాయమే మంటే క్యారీ ఓవర్ కింద ఉన్న 150 టియంసిల్లో 125 టియం సిలు కేటాయించాలని ఆ మధ్య బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌ముందు అఫిడవిట్ వేసింది. తుదకు గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించిన 1480 టియంసిల్లో ఎపి వాటా కేవలం 510 టియంసిలుగా వాదన మొదలుపెట్టింది. కేంద్రంతో ఒకవైపు పోరాటం సాగిస్తూ గోదావరిలో నీటిలభ్యతపై కేంద్ర జలసంఘం నుండి తనకు అనుకూలంగా నివేదిక తెప్పించుకోవడం కొసమెరుపు. ●

# ఘనంగా దివంగతనేత వైఎస్సార్ 14వ వర్థంతి కార్యక్రమం

**గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** దివంగత నేత, ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్థంతి కార్యక్రమం శనివారం జిజిహెచ్‌లో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి వైద్యరంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ప్రజల గుండెల్లో వైఎస్సార్ ఇంకా బ్రతికే ఉన్నారన్నారని భావిస్తునా ్నను. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అద్భుతమైన పథకాల ద్వారా కోట్ల మంది ప్రజలు గుండెల్లో నిలిచిపోయారని ఆయన చెప్పారు. విద్యుత్ బకాయిలను మాఫీచేసి ఉచిత విద్యుత్‌పై సంతకం చేశారన్నారు. కొందరు ఈ పథకం గురించి అవహేళన చేసినట్లుగా మాట్లాడారని ఆయన అన్నారు. 108, ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలిపారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఏడిసిహెచ్ నాగేశ్వరరావు, ఏఓపి శ్రీనివాస్, యూనియన్ నాయకులు ఎం. జ్యోతిబాబు, కె. శివారెడ్డి, పి. సత్యనారాయణ, డి. సాంబశివరావు, బొట్టు శ్రీను, ఆనందబాబు, ఆచంట శ్రీనివాస్, సునీల్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.

విజయవాడ వార్త



# ఎ కొండూరులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**ఎ కొండూరు, సెప్టెంబరు 2, ప్రభాత'వార్త' :** దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధింతిని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో వైసిపి శ్రేణులు శనివారం ఘనంగా జరిపారు. కంభంపాడు గ్రామంలో ఎంపిపి



కాలసాని నాగలక్ష్మి, వైసిపి యూత్ మండల అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్) సర్పంచ్ కోట పుల్లమ్మ ఎంపిటిసి మెంబర్, మాజీ సర్పంచ్ కోట పుల్లారావు, దాసరి సతీష్, చిమట రామకృష్ణ (రేజా), మంచికంటి రాజశేఖర్, జాలా ముత్తు, కొచ్చర్ల ప్రకాష్, కొచ్చర్ల రాజు, కోమటి చెన్నారావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొని కరెంట్ ఆఫీస్ వద్ద డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, మెయిన్ సెంటర్‌లో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. చీమలపాడు కొత్తూరు సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎ కొండూరు మండల జడ్పీటి మెంబర్ భూక్యా గనియా సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు, వైసిపి గ్రామశాఖ అధ్యక్షుడు బెజవాడ నాగకృష్ణ (బాబు) తిరువూరు ఎఎంసి డైరెక్టర్ మరీదు వెంకట నారాయణ హైస్కూలు విద్యా కమిటీ మాజీ చైర్మన్ పి. వడ్డీకాసులు, గ్రామ పంచాయతీ 3వ వార్డు మెంబర్ షేక్ హుస్సేన్ బాబు, గ్రామ సచివాలయ కోఆర్డినేటర్ షేక్ షాజాహాన్ (షాజు) వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# విద్యార్థులు తమ శక్తిసామర్థ్యాలకు పదును పెట్టాలి

- నిత్యం కొత్త ప్రక్రియలను నేర్చుకోవాలి
- ఎస్ఆర్ఎం విద్యార్థులకు తెలంగాణా గవర్నర్ తమిళసై సూచన
- ఘనంగా స్నాతకోత్సవం, 883మంది విద్యార్థులకు డిగ్రీలు

**మంగళగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** విద్యార్థులు తమలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తిసామర్థ్యాలకు నిత్యం పదును పెడుతూ ఉండాలని, అప్పుడే అంతర్జాతీయంగా అన్ని రంగాల్లో నెలకొన్న పోటీతత్వాన్ని సమర్థంగా ఎదుర్కొగలరని తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ పేర్కొన్నారు. ప్రతిరోజు కొత్త టెక్నిక్స్ నేర్చుకోవాలని సూచించారు. శనివారం జరిగిన ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 3వ సా ్నతకోత ్సవానికి డాక్టర్ తమిళసై ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్సిటీ చాన్సలర్ డాక్టర్ టిఆర్ పారివేందర్ అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవ వేదికపై పట్టభద్రులైన విద్యార్థులు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలనుద్దేశించి ప్రసంగించారు. భావి భారతావనికి క్రమ శిక్షణ గల విద్యార్థులను అందిస్తున్న అధ్యాపకులకు తాను మొట్టమొదటి నమస్కారాన్ని తెలియజేస్తున్నానన్నారు. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటిని చూశాక తాను ఏపిలో ఉన్నానా... లేక ఫారిన్ కంట్రీలో ఉన్నానా అన్న సందేహానికి గురయ్యానన్నారు. యూనివర్సిటీ భవనాలను చూసి సంభ్రమాశ్చర్యానికి లోనైననట్లు పేర్కొన్నారు. తాను తెలంగాణలో 14యూనివర్సిటీలకు చాన్సలర్ నని, ఎక్కడా ఈ తరహా అంతర్జాతీయ స్థాయి ఆడిటోరియంను చూడలేదన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు మౌలిక సదుపాయాలు ప్రధానమని పేర్కొంటూ, వర్సిటీ యాజమాన్యాన్ని పొగడ్తలతో ముంచెత్తారు. కరోనా వ్యాప్తి సమయంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వ్యాక్సినేషన్ టెస్ట్ డ్రైవ్‌కు ఎంతో సహకారం అందించిందనీ, ఈ సందర్భంగా యాజమాన్యాన్ని అభినందిస్తున్నా అన్నారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ అశుతోష శర్మ మాట్లాడుతూ, విద్యార్థులు కొత్త లక్ష్యాలతో ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. వర్సిటీ చాన్సలర్ డాక్టర్ టిఆర్ పారివేందర్ మాట్లాడుతూ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్ చాన్సలర్ డాక్టర్ సత్యనారాయణన్ ఇకపై చాన్సలర్‌గా కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యార్థులు జనరల్ నాలెడ్జిని కూడా పెంచుకోవాలన్నారు. విద్యార్థులు ఉజ్వల జీవన విధానానికి, దేశప్రగతికి దోహదపడే కలలను సాకారం చేసుకోవాలని డాక్టర్ సత్యనారాయణన్ పేర్కొన్నారు. అనంతరం శాస్త్ర సాంకేతిక రంగాల్లో విశేషమైన సేవలు అందించిన డాక్టర్ అశుతోష్ శర్మకు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ముఖ్యఅతిథి, గౌరవాతిథులను దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేశారు. స్నాతకోత్సవం ప్రారంభం సందర్భంగా వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా స్వాగతోపన్యాసం చేశారు. ముఖ్యఅతిథి ప్రసంగం ముగిశాక 883మంది విద్యార్థులకు డిగ్రీలు, బంగారు, వెండి పతకాలను ప్రధానం చేశారు. గవర ్నర్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ ఆరిఫ్ హాఫిజ్‌లు వర్సిటికి వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో



యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రేమ్‌కుమార్, డీన్లు డాక్టర్ వినాయక్, డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ విష్ణుపథ్, డాక్టర్ రంజిత్‌థాపా పాల్గొన్నారు.

# ఉమ్మడి ఎపి రాష్ట్రానికి వైఎస్సార్ సేవలు మరువరానివి..

## వైసిపి రాష్ట్ర నేత ఎన్‌విఆర్ వెల్లడి

**ఎ కొండూరు, సెప్టెంబరు 2, ప్రభాత'వార్త' :** దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని ఎ కొండూరు మండలం కంభంపాడు పంచాయతీ శివారు అట్లప్రగడ గ్రామంలో వైసిపి రాష్ట్ర నాయకుడు మాజీ జడ్పీటిసి మెంబర్ వైసిపి సీనియర్ నాయకుడు నరెడ్ల వీరారెడ్డి శనివారం పార్టీ శ్రేణులతో, కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేసిన సేవలు కృషి మరువరానివని, వైఎస్ఆర్ పేద ప్రజల గుండెల్లో నేటికి గూడు కట్టుకొని ఉన్నాడని వీరారెడ్డి తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో తనయుడు వైఎస్ జగన్ పయనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలో అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పులిహోర పొట్లాలను పంపిణీ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సౌందరరాజన్‌కు

# జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం

**మచిలీపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా. తమిళసై సౌందరరాజన్ ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి మండల పరిధిలోని నీరుకొండ నందు గల



ఎస్.ఆర్.ఎమ్ విశ్వ విద్యాలయంలో జరిగే కార్యక్రమానికి హాజరయ్యేందుకు శనివారం చెన్నై నుండి విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందచేసి ఆమెకు ఘన స్వాగతం పలికారు. అలాగే విమానాశ్రయం డైరెక్టర్ ఎమ్.ఎల్.రెడ్డి, ప్రోటోకాల్ ఏ.డి విజయ్‌కుమార్‌లు సైతం ఆమెకు స్వాగతం తెలిపారు. అనంతరం వారు ఎయిర్‌పోర్టు నుండి నీరుకొండకు బయలుదేరి, ఎస్.ఆర్.ఎమ్ విశ్వ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని, తిరిగి మధ్యాహ్నం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఆమెకు వీడ్కోలు తెలుపడానికి ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ కూడా రాగా.. ఆమె విమానంలో హైదరాబాద్ వెళ్లిపోయారు.

# స్వచ్ఛమైన గాని, ఆకాశం లక్ష్యంగా నగరంలో కార్యక్రమాలు

## : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వారి సూచనల ప్రకారం ఇజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం లక్ష్యంగా 4వ ఇంటర్నేషనల్ డే ఆఫ్ క్లీన్ ఎయిర్ ఫర్ బ్లూ స్కైస్ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు, గాలిని కాలుష్యం కాకుండా ఎలా మెరుగుపర్చుకోవాలనే ఉద్దేశ్యంతో సెప్టెంబర్ 5,7వ తేదీలలో కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. దీనికి గాను విజయవాడ నగరం లోని అన్ని పాఠశాలల పిల్లలతో ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో సెప్టెంబరు 5న డ్రాయింగ్ పోటీలు, సైన్స్ ఫెయిర్, ప్రయోగాలు, సృజనాత్మక పోటీలు, సెప్టెంబరు 7న సైలల్ థాస్-వాక్ థాస్ ఈట్ స్ట్రీట్ నుండి ప్రారంభించి బెంజి సర్కిల్ వరకు పర్యావరణ అనుకూలమైన రవాణా విధానాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని లక్ష్యంగా పెట్టుకోవాలని సైకిల్ థాస్-వాక్ థాస్ ద్వారా సందేశాన్ని తెలుపుతూ కాలి నడకన సైకిళ్ళతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. స్వచ్ఛమైన గాలి ఒక ప్రాథమిక హక్కని, దానిని రక్షించడం మా సమిష్టి భాధ్యతని, ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గాలి కోసం అర్థవంతమైన చర్యలు తీసుకొనేలా మా సమాజాన్ని ప్రేరేపించాలని తాను ఆశిస్తున్నానని, ఈ మహత్తరమైన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



# ఎల్‌ఐసి భీమా ఖాతా దారులకు కొండంత ధీమా..

## బ్రాంచ్ మేనేజర్లు జగదీష్, రమేష్‌ల వెల్లడి

**ఎ కొండూరు, సెప్టెంబరు 2, ప్రభాత'వార్త' :** భారతీయ జీవిత భీమా (ఎల్‌ఐసి) ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ సిటీ బ్రాంచ్ నెంబర్-685 మేనేజర్ జగదీష్, ఇబ్రహీంపట్నం ఎఫ్ఓ మెంబర్ 685 బ్రాంచ్ మేనేజర్, ఎల్‌ఐసి 67వ సంస్థాగత భీమా వారోత్సవాలను పురస్కరించుకొని చీమలపాడు



ఎఎంటికె బాబె బాగ్దాద్ షరీఫ్ దర్గా అండ్ దర్బార్ పీఠాధిపతి, ఎల్‌ఐసి ఎండిఆర్‌టి పీర్ జాదా, ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ వారిని మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా విజయవాడ సిటీ బ్రాంచ్ మేనేజర్ జగదీష్, ఇబ్రహీంపట్నం బ్రాంచ్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ఎల్‌ఐసి ఆవిర్భావం నుండి నేటి వరకు కోట్లాది మంది ఖాతాదారులకు విశేషమైన సేవలందిస్తూ వారి ఆర్థిక పరిపుష్టి ఎంతో దోహదపడుతూ వారి జీవన స్థితిగతులకు మార్గ నిర్దేశకం చేసిన భారతదేశంలోనే ఎల్‌ఐసి గొప్ప సంస్థ అని, ఈ సంస్థ ఎందరో ఎల్‌ఐసి ఖాతాదారులకు ధీమాగా నిలిచిందని ఎల్‌ఐసి ఎండిఆర్‌టి ఖాజా మొహియుద్దీన్ అందించిన సేవలు అమోఘమని పేర్కొన్నారు. ఇద్దరు బ్రాంచ్ మేనేజర్లను, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు దిలీప్, వంశీ, సుధాకర్, సాయికిషోర్ విజయవాడ (భవానీపురం)లను ఖాజా మొహియుద్దీన్ శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్‌ఐసి 67వ సంస్థాగత భీమా వారోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎఎంటికె బాబె బొగ్దాద్ షరీఫ్ దర్గా అండ్ దర్బార్‌లో వీరికి డిన్నర్ ఏర్పాట్లు చేశారు. ఎల్‌ఐసి ఖాతాదారులు, తాజ్ ఖాదర్‌బాబు, యేరువ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మచిలీపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త :** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు శనివారం పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పార్టీ ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 14వ డివిజన్‌కు చెందిన శనపతి కుటుంబానికి రూ.1,50,000 లు మరియు చిలకలపూడికి చెందిన వెంకన్న కుటుంబానికి రూ.1 లక్ష చెక్కులను బండి రామకృష్ణ చేతుల మీదుగా రెండు కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ



పవన్‌కళ్యాణ్ పుట్టినరోజుని సేవా దినోత్సవంగా జరిపామని, అనవసరమైన ఆడంబరాలకు పోకుండా ప్రతి రూపాయి పేదవారికి ఉపయోగపడే విధంగా పట్టణ పరిధిలో సేవా కార్యక్రమాల ద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకునేలా ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం నందు భవన నిర్మాణ కార్మికులకు భోజనాలు, బైపాస్‌రోడ్డులోని కేంద్రీయ విద్యాలయం నందు గల పేదలకు అన్నదానం మరియు బి.సి హాస్టల్స్‌లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, తదితర సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ సమీర్, మండల అధ్యక్షులు తిమోతి, జిల్లా నాయకులు గడవల చౌదరి, జె.నాగరాజు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు కె.వెంకట్రావు, కె.మహేష్, వాసు, టి.భాస్కర్, టి.తరుణ్, పార్టీ యూత్ అధ్యక్షులు కె.ప్రసాద్, వి.చక్రి, టి.యశ్వంత్, రామ్‌జ్యోతి, సాయికృష్ణ, తదితర పార్టీ నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆలయ ప్రతిష్టా మహోత్సవం

**దుర్గి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**

జంగమహేశ్వరపాడులో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టామహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దంపతులు ప్రతిష్టామహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి దేవస్థాన కమిటి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులకు వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు ఊరుబండి ఏగయ ్య, ఊరుబండి మన్నెయ ్య, గ్రామసర్పంచ్, పలువురు వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో ఓటర్ల లిస్టుల తనిఖీ

**వీరులపాడు, సెప్టెంబరు 2, ప్రభాత'వార్త' :**

వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని పిఎస్ నెం.163 అండ్ 164లో తొలగించబడిన మరియు బదిలీ చేయబడిన ఓటర్లను ఈఆర్వో/ఆర్డీవో ఎ. రవీంద్రరావు (83-నందిగామ) పరిశీలించారు. ఆ క్రమంలో తొలగించబడిన ఓట్ల దృవీకరణ కోసం కుటుంబ సభ్యులను విచారించారు. కార్యక్రమంలో వీరులపాడు మండల సిబ ్బంఇ బిఎల్‌వోలు పాల్గొన్నారు.



# తనిష్క్ పున:ప్రారంభం

విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాత'వార్త' :

టాటా గ్రూపునకు చెందిన భారతదేశపు అతిపెద్ద జ్యుయలరీ రిటైలర్ బ్రాండ్‌గా వెలుగొందుతున్న తనిష్క్ విజయవాడ ఎంజి రోడ్డు సుదర్శన్ కాంప్లెక్స్‌లో తమ భారీ స్టోర్‌ను సంస్థ ఎండి సికె వెంకటరామన్ పున:ప్రారంభించి రిటైల్ కార్యకలాపాలను మరింత విస్తరించిందన్నారు.

# జనసేన నేత జన్మదిన వేడుకల్లో అన్నదానం

**వీరులపాడు, సెప్టెంబరు 2, ప్రభాత'వార్త' :** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన జుజ్జూరు గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమ ంలో కార్యకర్తలు పసుపులేటి వరకుమార్, అరవింద్ రంగిసెట్టి, కోటయ్య గోపిశెట్టి, మణికంఠ, దుర్గ, సాయి పాల్గొన్నారు.



# సవాళ్లు.. ప్రతి సవాళ్లు

## వైసీపీ, జనసేన నేతల మధ్య మాటల యుద్ధం

**గురజాల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తః**

గురజాల పట్టణంలో వైసీపీ, జనసేన నేతల మధ్య సవాళ్లు.. ప్రతి సవాళ్లు జరుగుతున్నాయి. వైసీపీ నియోజకవర్గ నేత కొమ్మినేని వెంకటేశ్వర్లుకు, జనసేన జిల్లా కార్యదర్శి కటికం అంకారావుకు మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. శుక్రవారం రాత్రి కొమ్మినేని వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ గతంలో యరపతినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధిపై ఛాలెంజ్ విసరని కటికం అంకారావు ఇప్పుడు సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో వార్డు మెంబర్‌గా కూడా పనిచేయని అంకారావుతో చర్చకు మా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దాకా ఎందుకు ఆయన సైనికులుగా తాము చాలన్నారు. ఈనెల ఐదో తేదీన ఉదయం పది గంటలకు పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌కు తాము ఐదుగురం వస్తాము.. నువ్వు కూడా ఇష్టమొచ్చిన వారిని ఐదుగురిని తీసుకురా.. చర్చకు ఐదుగురు చాలు నియోజకవర్గంలోని మొత్తం జనసైనికులు ఎందుకు అంకారావు అని ప్రశ్నించారు. 50 పడకల హాస్పిటల్‌కు కూడా గతిలేని గురజాలలో రూ. 500 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం చేస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే ఆలోచన ఏ ఎమ్మెల్యే చేయలేదని, ప్రస్తుతం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి రూ. 218 కోట్లతో తాగునీటి పథకం అందించబోతున్నారన్నారు. 900 సంవత్సరాలు చరిత్ర కలిగిన దాచేపల్లి, గురజాలను పట్టణాలుగా చేశామన్నారు. పిడుగురాళ్ల మండలంలోని జానపాడు రైల్వే గేటు వద్ద రూ. 52 కోట్లతో ఆర్వోబి నిర్మాణం చేపడుతున్నామని, రూ. 82 కోట్లతో పిడుగురాళ్ల బైపాస్‌ను పూర్తి చేస్తున్నామని, లైమ్ సిటీగా పిలవబడే పిడుగురాళ్ల పట్టణంలో రూ. 8 కోట్లతో రహదారి విస్తరణ పనులు చేశామని, రూ. 19 కోట్లతో పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి చేశామని, రూ. 3 కోట్లతో ఆటో నగర్ ఏర్పాటు చేశామని చెప్పారు. రూ. 82 కోట్లతో నాడు, నేడు పథకం కింద 180 పాఠశాలలను ఆధునీకరించామని, రూ. 409 కోట్లతో 22 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చి, 63 జగనన్న కాలనీలను నిర్మాణం చేస్తున్నామని అన్నారు. రూ. 394 కోట్లతో దాచేపల్లి, గురజాల, మాచర్ల హైవే నిర్మాణ పనులు చేస్తున్నామని, రూ. 113 కోట్లతో నియోజకవర్గంలో సచివాలయాలు, ఆర్బీకే నిర్మాణాలు చేశామని, రూ. 81 కోట్లతో గ్రామాల్లో ఆర్‌అండ్‌బి రోడ్లు వేశామని తెలిపారు. పట్టణంలో దూబచెరువును రూ. 4 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు హామీనిచ్చి చేతులు దులుపుకున్న కాటేరు వాగు నిర్మాణాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పూర్తి చేసి చూపించారని అన్నారు. ఇప్పుడు చెప్పినవి కొన్ని లెక్కలు మాత్రమేనని, మరిన్ని లెక్కలతో చర్చకు వస్తాం.. తేల్చుకొనే పోతాం అని కొమ్మినేని వెంకటేశ్వర్లు అన్నారు.



**అభివృద్ధిపై చర్చకు సిద్ధంగానే ఉన్నాం**
**కటికం అంకారావు**

అభివృద్ధిపై చర్చకు ఏ పార్టీ వారైనా రావొచ్చు.. లెక్కలతో వస్తా.. లెక్కలు తేల్చుకొని వెళ్తా అని కాసు మహేష్‌రెడ్డి అన్నారని, తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, 5వ తేదీన గురజాల గెస్ట్‌హౌస్‌కు ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి రావాలని మేము ఆహ్వానిస్తే.. ఎమ్మెల్యేతో పనిలేదు.. ఆయన సైనికులం మేం వస్తామని అనడం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నామని జనసేన జిల్లా అధ్యక్షుడు కటికం అంకారావు అన్నారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అక్రమ మద్యం, మైనింగ్, ఇసుక దోపిడి, చెరువులలో మట్టి అక్రమ తరలింపు, పిడుగురాళ్లలో బైపాస్ పూర్తి చేయకపోవడం వంటి అంశాలపై మాట్లాడితే మీరు ఎన్ని కోట్లతో ఏం చేశారో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పైవన్నీ నియోజకవర్గంలో జరుగుతున్నాయని మీరు ఒప్పుకుంటున్నారా అని ప్రశ్నించారు. తాగునీరు ఇవ్వబోతున్నారు, బైపాస్ పూర్తి చేయబోతున్నామని నాలుగు సంవత్సరాలుగా చెబుతున్న మాటలే కదా.. మీరు చెప్పిన లెక్కలు తప్పుడు లెక్కలని అన్నారు. మా వద్ద ఉన్న ఆధారాలతో వస్తామన్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరైన నిధులపై శ్వేతపత్రం రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఐదో తేదీన చర్చకు సిద్ధంగా ఉంటామని అంకారావు అన్నారు.





డబుల్ ఇల్లు లబ్దిదారులకు ఇంటిపట్టాను అందచేస్తున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు

# బిఆర్ఎస్ చేతల ప్రభుత్వం

## రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని కార్యక్రమాలను అమలు చేసి చూపిందని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో మొదటి విడతగా 3500 ఇండ్లను స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఇండ్లలో గృహ ప్రవేశం చేసి లబ్దిదారులకు ఇంటి సర్టిఫికెట్లను పంపిణి చేశారు. ఈ సందర్బంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 9వేల కోట్ల రూపాయలతో హైదరాబాద్‌లో 1 లక్ష డబుల్ ఇండ్లు నిర్మించామని పేర్కొన్నారు. లబ్దిదారులకు 2 బిహెచ్‌కే కట్టించిన ప్రభుత్వం భారత దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమే అని గుర్తు చేశారు. ఈ సందర్బంగా హైద్రాబాద్‌లోని ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లిహిల్స్, కార్వాన్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, గోషామహల్ నియోజకవర్గ లబ్దిదారులకు ఒక్కోనియోజకవర్గానికి 5వందల ఇండ్లచొప్పున ఇండ్లపట్టాలను మంత్రి అంద చేశారు. కార్యక్రమంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడ్డి గాంధీ, రాజాసింగ్, దానం నాగేందర్, ప్రకాష్‌గౌడ్, మాగంటి గోపినాథ్, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మల్లెపల్లి లలిత సోమిరెడ్డి వైస్ చైర్మన్ రాములు గౌడ్, కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు, తెల్లాపూర్‌మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆయా మున్సిపల్ కమిషనర్లు, జిల్లాఅధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలతో కలిసి లబ్దిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

# పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సిఎం ఆశయం: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## బహదూర్‌పల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ప్రారంభం

### ఎమ్మెల్యేలతో కలిసి 1700మంది లబ్దిదారులకు ఇంటిపత్రాలు పంపిణి

**దుండిగల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** పేదలు ఆత్మగౌరవంతో బ్రతకాలన్న ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశయం మేరకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా అం దజేస్తుం దని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్‌పల్లిలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మాధవరం కృష్ణారావు లతో కలిసి ప్రారంభించి కాలనీలో మొక్కలు నాటారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్‌పల్లిలో రూ,76.50కోట్లతో 900 ఇండ్లు, దొమ్మరపోచం పల్లిలో రూ,140కోట్లతో 1620 ఇండ్లు, గాజులరామారంలో రూ,11కోట్లతో 144 ఇండ్ల సముదాయాలను నిర్మించారు. ర్యాండోమైజేషన్ పద్ధతిలో డ్రా నిర్వహించి సనత్‌నగర్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన 1700మంది లబ్దిదారులకు ఇండ్లను కేటాయిస్తూ లబ్దిదారులకు మంత్రి ఇంటి పత్రాలను పంపిణీ చేశారు. పేద ప్రజల సొంత ఇంటి కల నేరవేర్చాలనే సదుద్దేశ్యంతో జిహెచ్ఎంసి పరిధిలో 109 ప్రాంతాల్లో రూ,10వేల కోట్ల రూపాయల వ్యయంతో లక్ష నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇందులో 73 ప్రాంతాల్లో 69,532 ఇండ్ల నిర్మాణం పూర్తవగా మరో 36 ప్రాంతాల్లో 30,468 ఇండ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మొదటి విడతలో జిహెచ్ఎంసి పరిధిలోని 8 ప్రాంతాల్లో ఒక్కరోజే నియోజకవర్గానికి 500మంది చొప్పున 11,700 మంది లబ్దిదారులకు ఇండ్లు పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో జిహెచ్ ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రాస్, కలెక్టర్లు అనుదీప్ దూరిషెట్టి, అమోయికుమార్, అడిషినల్ కలెక్టర్ ఆగస్త్యన్, విజయేందర్‌రెడ్డి, హౌసింగ్ సిఇ సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అధికార పార్టీ వారికే కేటాయించారని ఆందోళన:** కాగా అధికార పార్టీకి చెందిన వారికే ఇండ్లను కేటాయించారని ఆరోపిస్తూ దరఖాస్తుదారులు పెద్ద ఎత్తున్న ఆందోళనకు దిగారు. దీంతో మంత్రి కలుగజేసుకొని సముదాయించిన ఆందోళన విరమించలేదు. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. అయితే ప్రతిపక్షపార్టీలు, ప్రభుత్వఆదరణను ఓర్వలేని కొందరూ దుర్మార్గులు, కొన్ని మీడియాసంస్థలు పనిగుట్టుకొని రెచ్చగొడుతున్నారని మంత్రిఆగ్రహంవ్యక్తం చేశారు.

**స్థానిక ప్రజాప్రతినిధులు గైర్హాజరు..** ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుల వర్గపోరు మరోసారి డబుల్ బెడ్‌రూమ్‌ల సాక్షిగా వెల్లడైంది. ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలారెడ్డి, కార్పొరేటర్లు, దుండిగల్ మున్సిపల్ చైర్మన్ క్రిష్ణవేణి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్లు ఎవరు హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కుత్బుల్లాపూర్ టికెట్ ఎమ్మెల్యే వివేకానంద్‌కు కేటాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికి స్థానిక నేతలు సహాకరించేందుకు ససేమిరా అంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# రామగుండంలో 1,18,335 టన్నుల యూరియా ఉత్పత్తి

## ఫ్యాక్టరీ చీఫ్ జనరల్ మేనేజర్ సుధీర్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ (ఆర్ఎఫ్‌సిఎల్)లో గతనెలలో 1,18,335 టన్నుల యూరియాను ఉత్పత్తి చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను రామగుండం ఎరువులప్లాంట్ చీఫ్ జనరల్ మేనేజర్ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. నీమ్ కోటెడ్ యూరియా ఉత్పత్తి చేసినట్లు చెప్పారు. ఆగస్టు నెలలో ఉత్పత్తి చేసిన యూరియాలో 25,208.55 టన్నులు తెలంగాణకు, 29,208.96 టన్నులు ఆంధ్రప్రదేశ్‌కు, 33,222.06టన్నులు కర్నాటకకు,10,846.35 టన్నులు మహారాష్ట్రకు, 8,177.76టన్నులు చత్తీస్‌గఢ్‌కు, 11,672.10టన్నులు తమిళనాడు రాష్ట్రాలకు యూరియాను సరఫరా చేసినట్లు వివరించారు. కాగా రామగుండం ఎరువుల ప్లాంట్‌లోని యూరియా ఉత్పత్తి జరిగేందుకు కీలకమైన హీట్ఎక్సేంజర్ లోట్యూబ్‌జాయింట్ లీకేజీకావడంతో శుక్రవారంనుండి షట్‌డౌన్‌చేసినట్లు వెల్ల డించారు. దీంతో దాదాపువారంరోజులపాటు యూరియాఉత్పత్తి నిలిచిపోతుందన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు మరో డిఎ, త్వరలో పెండింగ్ బకాయిలు కూడా చెల్లింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 8వ విడత కరువు భత్యం (డిఎ) ఇవ్వాలని ఆ సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. అంతేకాకుండా త్వరలోనే పెండింగ్ బకాయిలను కూడా ఉద్యోగులకు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది జనవరి నుండి ఉద్యోగులకు ఇవ్వాల్సి ఉన్న 5 శాతం డిఎను మంజూరు చేస్తున్నట్లు సంస్థ ఎండి సజ్జనర్ తెలిపారు.

# చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్‌ను తనిఖీ చేసిన జిఎం

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జంటనగరాలకు కొత్త ప్రత్యామ్నయ కోచింగ్ టెర్మినల్ గా అభివృద్ధి చేయబడుతున్న చర్లపల్లి రైల్వే స్టేషన్ శాటిలైట్ టెర్మినల్ పనుల పురోగతిని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ శనివారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. మౌలిక సదుపాయాల పనులు, ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించిన పనుల పురోగతిని జనరల్ మేనేజర్‌కు అధికారులు వివరించారు. జనరల్ మేనేజర్ బృందాన్ని అభినందించి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న స్టేషన్ నూతన భవనాన్ని జీఎం అరుణ్ కుమార్ జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం అరుణ్‌కుమార్ మాట్లాడుతూ జంట నగరాల్లో చర్లపల్లి రైల్వే స్టేషన్ నాలుగో అతిపెద్ద ప్యాసింజర్ టెర్మినల్‌గా అవతరించనుందన్నారు. అభివృద్ధి కోసం రైల్వే బోర్డు రూ.221 కోట్లను సవరిం చిన అంచనా వ్యయంతో మంజూరు చేసిందన్నారు. ఈ అభివృద్ధి పనులు ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తి కానున్నాయని వెల్లడించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ రెండోవ దిశ ప్రాజెక్టులో భాగంగా అనేక సౌకర్యాలు అందు బాటులోకి వస్తాయని చెప్పారు. ఈ ఏడాది బడ్జెట్‌లో చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధికి రూ. 82 కోట్లను కేటాయించిందన్నారు. చర్లపల్లి పిట్ లైన్ల కోసం ఆల్ వెదర్ కవర్ షెడ్ నిర్మించాలని ప్రతిపాదిం చడం జరిగిందన్నారు. జీఎం వెంట చీఫ్ అడ్మినిస్ట్రేటటీవ్ ఆఫీసర్ బి.నాగ్య, రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, డిఆర్ఎంలు పాల్గొన్నారు.



శనివారం చర్లపల్లి టెర్మినల్ పనులను పరిశీలిస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్

# వర్షాభావంతో నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

## జాతీయ కిసాన్ సెల్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ కోదండరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 2ప్రభాతవార్త :** వర్షాభావంతో రాష్ట్రంలో నష్టపోతున్న రైతాంగంను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని జాతీయ కిసాన్ సెల్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ కోదండరెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో కోదండరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ వరి, పత్తి పంటలు కాకుండా ఇరత పంటలు వేయమంటేనే రైతులు సాగు చేశారని వర్షాభావం కలగడం వల్ల రైతాంగం అగమౌతున్నారని ఆవేదన చెందారు. నల్లగొండ మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలో దయనీయంగా వుంది. మేము ఎండోమెంట్ డిపార్టుమెంట్‌తో మాట్లాడి దేవాలయాల్లో పూజలు చేయమని చెప్పాం అని ఆయన అన్నారు. కెసిఆర్ ఫాంహౌజ్‌కు కెటిఆర్ విదేశాలో విహారయాత్రకు పరిమితమైనారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయమంత్రి వ్యవసాయశాఖ అధికారులు ఎక్కడ వున్నారో తెలియడంలేదని విమర్శించారు. తెలుగురాష్ట్రాల్లో ఒకే రీతిలో వాతావర్ణ పరిస్థితులు వున్నాయని కానీ అక్కడి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రివ్యూచేసి ఎప్పటి కప్పుడు వ్యవసాయం పై ఆరా తీస్తున్నారు. కానీ చంద్రశేఖర్‌రావు రివ్యూచేయడంలేదు ఏమంటే మాదీ కిసాన్ సర్కార్ అని నినదిస్తాడు అని ఎద్దేవా చేశారు. జులైలో అధిక వర్షాలతో పంట నష్టపోయినా కెసిఆర్ పట్టించుకోలేదని పంటనష్టపరిహారం అందించలేదని ఆరోపించారు. రైతుకు బిఆర్ఎస్‌పాలకువల్ల ప్రకృతి వైపరిత్యాలతో తీవ్రనష్టం కలుగుతోన్నది రుణమాఫీతో సంబంధంలేకుండా రైతును ఆదుకోవాలని ఆయన కోరారు. కిసాన్‌స్టేట్ సెల్ ప్రసిడెంట్ అన్వేషన్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఏమైనా మూడు గంటల కరెంటు కావాలా మూడు పంటలకు నీరు కావాలా అని ప్రశ్నిస్తుంటారు కానీ ప్రాజెక్టులు ఎండిపోతున్నా కృత్రిమవర్షాల కోసం ఆలోచించడంలేదని ఆవేదన చెందారు. గతంలో ఇలాంటి పరిస్థితి వస్తే కృత్రిమ వర్షాల కోసం యాగాలు చేసేది అనిగుర్తుచేశారు. దక్షిణతెలంగాణ ఎండి పోతుంది. ప్రాజెక్టుల్లో ఎక్కడ ఎనీరు పారుతున్నాయి వెంటనే సమీక్ష చేయాలని ఆయన కోరారు.


## కాంగ్రెస్‌ను విమర్శించడం కాదు..

# కెసిఆర్ ఎస్సీలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త: ఎస్సీ,మైనార్టీ ,వృద్దుల సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్‌ను విమర్శించడం కాదు ముందు కెసిఆర్ దళిత గిరిజనలకు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హితవు చెప్పారు. శనివారం హైదరాబాద్ గాంధీభవన్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ దళిత డిక్లరేషన్‌పై మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శలు చేయడం హాస్యాస్పదం అని అన్నారు. దళితుల సంక్షేమం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అని ఆయన అన్నారు. కెసిఆర్ సర్కార్ దళితులకు మూడెకరాల భూమి అని ఆశచూపారు ఎక్కడ పంచారని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ హయాంలో అసైన్డ్‌భూములు ఇచ్చామని అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ళుఇచ్చామని కానీ కెసిఆర్ ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇచ్చారని ప్రశ్నించారు. దళితబంధు అర్హులైన లబ్దిదారులకు కాకుండ మీ పార్టీ ఆశ్రితులకు మాత్రమే పంచుతున్నారని అందులో పారదర్శకత లేనే లేదని ఆవేదన చెందారు. గత మూడేళ్ళలో దళితులకు బిసిలకుమైనార్టీలకు మీరు ఇచ్చి ఆర్థిక సహాయంపై శ్వేతపత్రం విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ మొదటి నాలుగు సంవత్సరాల పాలన కల్వకుంట్ల కుటుంబం కోసం కొనసాగించారని ఆఖరు సంవత్సరం ప్రజల కోసం పనిచేశారని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు హడావిడిగా నోటిఫికేషన్లు పథకాలు ప్రకటిస్తూ వాటిని కూడా లోపభూయిష్ఠంగా నిర్వహిస్తూ అనేక మంది అక్రమార్కులకు అవకాశాలు కల్పిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ ఒక కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. మేం దళితులకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచితే మీకు ఎందుకు ఉలికిపాటు అని జీవన్‌ప్రశ్నించారు. దళిత బంధువును ఏప్రాతిపదికన ఎంపిక చేస్తారో వివరించడంలేదని ఆరోపించారు.

# బయోటెక్నాలజీలో అమెరికాతో పరస్పర సహకారం

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** బయోటెక్నాలజీ రంగంలోని జీనోమ్ ఎడిటింగ్, ఇతర జన్యు సాధానాల వంటి పరిశోధన విషయాలల్లో అమెరికా, తెలంగాణ మధ్య పరస్పర సహకారాలు ఉంటాయని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. వాషింగ్టన్ డీసీలోని ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులతో శనివారంమంత్రితో కూడిన బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వ్యవసాయ ఉత్పత్తుల కోసం కృషి చేయాలన్నారు. వ్యవసాయ అభివృద్ధికి వినూత్న సాంకేతికత ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ కార్యక్రమం అవసరమని చెప్పారు. అంతేకాకుండా నేల నిర్వహణ, దాని ఆరోగ్య సంరక్షణ, మెరుగుదలకు సంబంధించిన విషయాల్లో సహాయ సహకారాలు తీసుకోనున్నట్లు తెలిపారు. అలాగే పశువుల ఆరోగ్య సమస్యలు, పశు పోషణకు సంబంధించిన అంశాలపై అవగాహన చేసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మరింత వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు.

# పంటలకు విద్యుత్ ఇవ్వాలని రైతులచే సబ్‌స్టేషన్ ముట్టడి

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** విద్యుత్‌సరఫరా సక్రమంగా చేయక పోవడంతో వానాకాలం పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. వివిధ ప్రాంతాల్లో గత వారంరోజుల నుండి వ్యవసాయానికి 6గంటలకు మించి విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో ప్రధానంగా పొట్ట దశలో ఉన్న పంటలు ఎండిపోతున్నాయి. దీనికి తగినట్లుగా ఉష్ణోగ్రతలు పెరగడంతో పంట పొలాలు నెర్రెలు తీస్తున్నాయి. విద్యుత్ సరఫరాను సక్రమంగా చేయడంలేదనే విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళదామంటేవారు ఫోన్లను సైతం లిఫ్ట్ చేయకపోవడంతో రైతాంగం లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్‌జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని రైతులు సబ్ స్టేషన్‌లో ఆందోళన కార్యక్రమనఖలను నిర్వహించారు. వ్యవసాయానికి పూర్తి స్థాయిలో కరెంటు సరఫరా చేయడం లేదని, కేవలం 6 గంటలకు మించి ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. కాగా దీనిపై స్పందించిన ఎఈ మాట్లాడుతూ పై అధికారుల నుండి వచ్చే ఆదేశాల ప్రకారమే వ్యవసాయ పంటలకు కరెంట్‌ను సరఫరా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే సాంకేతిక సమస్య కారణంగా ఒక్కరోజు మాత్రమేవిద్యుత్‌సరఫరా సక్రమంగా చేయలేక పోయినట్లు తెలిపారు. ప్రణాళిక ప్రకారం విద్యుత్ సరఫరా చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

# 28న మిలాద్ ఉన్ నబీ సెలవు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిలాద్ ఉన్ నబీ రోజైన సెప్టెంబరు 28వ తేదీని సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. ఈ మేరకు శనివారం దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంది. కాగా నెల వంక ఆధారంగా ముస్లిం మత పెద్దలు మహమ్మద్ ప్రవక్త జయంతిని నిర్ణయిస్తారు. ప్రస్తుతానికి ఈ నెల 28వ తేదీని ప్రవక్త జయంతి రోజుగా ప్రకటించినా, నెలవంక ఆధారంగా సెలవు రోజు మారే అవకాశం ఉంటుందని ముస్లిం మత పెద్దలు చెబుతున్నారు. మహమ్మద్ ప్రవక్తను విశ్వ శాంతి కోసం అల్లాహ్ నియమించారని, అందుకే ఆయన జన్మించిన రోజు స్మరించుకుంటూ ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ పండుగను జరుపుకొంటారని పేర్కొంటున్నారు.



శనివారం సింహగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, బాలరాజుగౌడ్, శ్రీశైలం యాదవ్ తదితరులు

# దొరల గడీల పాలనకు అంతిమ ఘడియలు..

## 10న సరూర్‌నగర్ స్టేడియంలో బిసిల సింహగర్జన సభ: జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో దొరల గడీల పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఈనెల 10న సరూర్‌నగర్ స్టేడియంలో బిసిల సింహగర్జన సభ నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడసంఘాల జేఏసీ సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్, యాదవసంఘాల జేఏసీ నేత చిన్నశ్రీశైలం యాదవ్‌తో కలిసి సింహాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాజుల మాట్లాడుతూ ప్రధాన పార్టీలన్నీ బిసిలకు 60టికెట్లు కేటాయించడంతో పాటు బిసిలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామనేలా ఈసింహగర్జన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 10న సరూర్‌నగర్‌లో జరిగే సింహగర్జన సభకు వివిధ పార్టీల్లోని బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కావున రాష్ట్రంలోని బిసిలంతా ఇంటికొక్కరుగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులు కనకాలశ్యాంకురుమ, విద్యార్థిసంఘం అధ్యక్షులు విక్రంగౌడ్, మధుయాదవ్, భాస్కర్‌మేరు, మహిళాఅధ్యక్షురాలుమణిమంజరి తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

# పార్లమెంట్‌లో వర్గీకరణబిల్లు పెట్టి , తమచిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని చెబుతున్న బిజెపి ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణ కోసం ఈనెల 6నుంచి 22వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ తీసుకుంటున్న భవిష్యత్ కార్యాచరణను ఆయన ప్రకటించారు. ఆరో తేదీన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామని, 7,8 తేదీల్లో అన్ని జిల్లా, మండల స్థాయిల్లో నిరసన దీక్షలు, 18,19 తేదీల్లో ఛలోఢిల్లీ కార్యక్రమంలో భాగంగా జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐదురోజులపాటు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో అనేక బిల్లులు ఆమోదించుకునే అవకాశం ఉందని అందులో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ద కల్పించేందుకు సైతం బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై బిజెపిపార్టీతో పాటు కాంగ్రెస్ తన చిత్తశుద్ధి నిరూపించుకునేందుకు ఇదే చివరి అవకాశం అని మందకృష్ణ పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టాలంటూ 21న ఛలో ఢిల్లీ

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** ఒకే నేషన్,ఒకే ఎలక్షన్‌కు ప్రాధాన్యత నిస్తూనే ఈప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ ఈనెల 21నఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిసిల నుంచి తిరుగుబాటు రాకముందే డిమాండ్లు నెరవేర్చాలన్నారు. కేంద్రం తెచ్చిన మహిళా బిల్లులో బిసి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్థకత ఉండదన్నారు. ఇప్పటికే ఈబిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని లోక్‌సభలో కూడా పెట్టి పూర్తిచేయాలన్నారు. మహిళా బిల్లుగురించి గొంతులు చించుకుని మాట్లాడే పార్టీలు బిసి మహిళలు గురించి, వారికి జరుగుతున్న అన్యాయం, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వచ్చే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలోన్ల బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు 50శాతం టికెట్లు ఇవ్వాలని లేదంటే ఆయా పార్టీల బరతం పడతామని కృష్ణయ్య హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాల్వాయి శ్రీనివాస్, నీలం వెంకటేష్, నందగోపాల్, వేముల రామకృష్ణ, సతీష్,మధు, రాందేవ్, రవమేష్,సుశ్మిత, మేఘనా, శివ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

## కొత్తదారులు వెతుక్కుంటున్న స్మగ్లర్లు

### వేటాడి పట్టుకుంటున్న రాచకొండ పోలీసులు






నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సిపి చౌహాన్, గంజాయిని స్వాధీనం చేసుకున్న రాచకొండ పోలీసులు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** సులువుగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 45 లక్షల రూపాయిల విలువగల 200 కిలోల గంజాయితో పాటు కారు, నగదును ఎల్‌బినగర్ ఎస్ఓటి పోలీసులు, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సంయుక్తంగా పాల్గొని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను ఎల్‌బినగర్‌లోని సిపి క్యాంపు కార్యాలయంలో రాచకొండ సిపి డిఎస్ ఛౌహాన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రాజస్థాన్‌లోని బకవీర్‌కు చెందిన రాకేష్ చౌహాన్, పవన్, ఫతేపూర్‌కు చెందిన భజరంగ్ సింగ్, వాగౌర్‌కు చెందిన సమీర్‌రాంలు కలిసి ఒక ముఠాగ ఏర్పడ్డారు. కాగా రాకేష్ చౌహాన్ గతంలో ఇదే గంజాయి కేసులో పాత నేరస్థుడు. వీరందరూ కలిసి చాలా ఈజీగా డబ్బులు సంపాదించాలనే కోరికతో గంజాయి విక్రయాలు చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయనే ఆశతో ఆంధ్రా, ఒడిస్సా బోర్డర్‌లో గంజాయి ఒక కిలో 9 వేలకు కొనుగోలు చేసి రాజస్థాన్‌లో కిలో 20 వేల రూపాయిలకు విక్రయించడానికి పన్నాగం చేశారు. ఇందులో భాగంగా సుమారు 200 కిలోల గంజాయిని ఒడిస్సా వద్ద కొనుగోలు చేసి రాజస్థాన్‌కు వెళ్లే క్రమంలో శనివారం ఉదయం ఎల్‌బినగర్ ఎస్ఓటీ , అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సంయుక్తంగా జరిపిన దాడిలో నిందితులు దొరికిపోయారు. వారి వద్ద నుండి ఒక ఐ 20 కారుతో పాటు 200 కిలోల గంజాయి, రూ. 50 వేల నగదు, 5 సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నారు. కాగా గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడేవారు పోలీసులకు దొరకకుండా కొత్త దారులు వెతుకుతున్నారని, అందులో భాగంగా ఈ గ్యాంగ్ సభ్యులు ఒడిస్సా బోర్డర్ నుండి పీలేరు, ఖమ్మం, సూర్యపేట, నగరంలోని ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మేడ్చల్, కామారెడ్డి, నాగపూర్ మీదుగా అజ్మీర్‌కు చేరుకునే విదంగా పన్నాగం పన్నారు. ఐనా కానీ తమ పోలీసులు బృందం చాకచక్యంగా వ్యవహరించి అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను పట్టుకున్నామని, ఈ సందర్భంగా ఆయన పోలీస్ బృందాన్ని అభిందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటీ డిసిపి మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.


**మరో కేసులో..** మహారాష్ట్రకు చెందిన దేవరాజ్ తేజ్ పవార్, సచిన్ సుభాష్ షీండే లు కలసి గంజాయి విక్రయాలు జరిపి ఈజీగా డబ్బులు సంపాదించాలనుకున్నారు. కాగ గతంలో ఇదే తరహ కేసులోదేవరాజ్ పై కేసులు నమోదు అయ్యాయి కాగా విశాఖలోని అరకు ప్రాంతంలో 70 కేజీల గంజాయిని కొనుగోలు చేసి అట్టి గంజాయిని హైద్రాబాద్ సమీపం వరకు తీసుకురావాలని కోరారు. ఐతే దానికి ఒప్పుకున్న గుర్తుతెలియని వ్యక్తులు అరకు నుండి నగర శివారులోని జూలురు చౌరస్తా వద్దకు శనివారం తెల్లవారిఝామున గంజాయిని అక్కడ వదిలి వెళ్లిపోయారు. దీంతో అక్కడే ఉన్న దేవరాజ్, సుభాష్‌లు అట్టి గంజాయిని తీసుకుని మహారాష్ట్రకు తరలించే ప్రయత్నాలు చేస్తుండగా పోచంపల్లి పోలీసులతో పాటు ఎల్‌బినగర్ ఎస్ఓటీ పోలీసులు అనుమానం వచ్చి అదుపులోకి తీసుకోగా గంజాయి దొరికింది.

నిందితుల నుండి రూ.15 లక్షల విలు వచేసే 70 కేజీల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు.

పవర్‌స్టార్ ప్రాజెక్టుల సందడి

# ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ పోస్టర్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన తాజా చిత్రం ఉస్తాద్ భగత్‌సింగ్ మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఖాకీ చొక్కా, గళ్ల లుంగీ ధరించి,స్పోర్ట్స్ షేడ్స్‌తో పవన్ కల్యాణ్ మాస్ స్వాగత్ పోస్టర్‌లో కన్పిస్తున్నారు. మాస్ పల్స్ తెలిసిన దర్శకుడు హరీష్ శంకర్ ఈసినిమాలోపవన్ కల్యాణ్‌ను మునుపెన్నడూ లేని మాస్ క్యారెక్టర్‌లోచూపిస్తున్నారు.. పోస్టర్‌లో పవన్‌కల్యాణ్ రక్తంతో తడిసిన కత్తినిపట్టుకుని ఉండగా, అతని వెనుక కొంత మంది వ్యక్తులు నిలబడి ఉన్నారు. ఈ ప్రత్యేక రోజున ఇది అభిమానులకు బిగ్ ట్రీట్ వచ్చింది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్‌యెర్నేని , వై.రవిశంకర్ ఉస్తాద్ భగత్‌సింగ్‌ను గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈనెల5నుంచి సినిమా షూటింగ్ తిరిగి ప్రారంభం కానుంది. ఈచిత్రం శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది..దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



# ‘హరిహర వీరమల్లు’ అప్‌డేట్స్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న క్రిష్ జాగర్లమూడి రచించి, దర్శకత్వం వహిస్తున్న భారీ హిస్టారికల్ డ్రామా హరిహర వీరమల్లు నుంచి అద్భుతమైన బహుమతిలభించింది. ఏ దయాకర్‌రావునిర్మిస్తున్న ఈచిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్‌పై ఎఎం రత్నం ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నుంచి అద్భుత మైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో కూడిన ఒక కొత్త పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. శక్తివం తమైన పోస్టర్‌లో గడ్డంతో ఉన్న పవన్‌కల్యాణ్ ఎరుపు సాంప్రదాయ దుస్తులు, నలుపు పైజమా ధరించి ఉన్నారు.ఆయన చేతిలో దెబ్బలు తిన్న శత్రువులు నేల మీద పడి ఉండ టం , మట్టి, దుమ్ము లేవటం మనం గమనించవచ్చు... హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ గారూ.. అని యూనిట్ శుభాకాంక్షలు తెలిపింది.. నేపథ్యసంగీతం పోస్టర్‌ను మరింత శక్తిమంతంగా మార్చింది.. తెలుగు,హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానున్న ఈపాన్‌ఇండియన్ చిత్రం 17వ శతాబ్దానికి చెందిన చట్టవిరుద్ధ కార్యక్రమాలకు పాల్పడిన ఒక వ్యక్తి కథను చెబుతుంది.. ఈ ఈచిత్రంలో నిధి అగర్వాల్, హీరోయిన్‌గా నటిస్తోంది.. మొఘలులు,కుతుబ్‌షాహీ రాజుల కాలం నాటికథాంశంతో రూపొందుతున్నఈచిత్రంప్రేక్షకులకు కొత్త అనుభూతిని కల్గించనుంది. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు. పవన్‌కల్యాణ్ తొలిసారిగా చారిత్రక చిత్రంలోకన్పించనుండటం ఈచిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది..

# ఓజీ : వాడు నరికిన మనుషుల రక్తాన్ని మాత్రం ఇప్పటికీ ఏ తుఫాన్ కడగలేక పోయింది...

పవన్‌కల్యాణ్ భారీయాక్షన్ డ్రామా ‘ఓజీ’ కోసం దర్శకుడు సుజీత్‌తో చేతులు కలిపారు.. ఆస్కార్ విజేత ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాన్ని నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై డివివి దానయ్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అర్జున్ దాస్, శ్రీయారెడ్డి, ప్రకాష్‌రాజ్ వంటి భారీ తారాగణం ఉన్న ఈచిత్రంలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రముఖ హిందీ నటుడు ఇమ్రాన్ హాష్మీ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. పవన్‌కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈచిత్రం నుంచి శనివారం అదిరిపోయే గ్లింప్స్‌ను విడుదల చేశారు. దర్శకుడు సుజీత్, స్వరకర్త థమన్, నిర్మాత డివివి దానయ్య తనయుడు కళ్యాణ్ దాసరి అభిమానులతో కలిసి గ్లింప్స్‌ను వీక్షించారు. పెద్ద తెరపై తమ అభిమాన హీరోని చూడటం కోసం అభిమానులు తరలిరావటంతో థియేటర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.. ఈ గ్లింప్స్‌లో పవన్‌కల్యాణ్ అభిమానులను సంతృప్తి పరిచిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. హంగ్రీ చీతా నటుడు అర్జున్‌దాస్ వాయిస్ ఓవర్‌తో పవన్‌కల్యాణ పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ ప్రారంభమవుతుంది.. పదేళ్ల క్రితం బొంబాయిలో వచ్చిన తుఫాన్ గుర్తుందా? అది మట్టి, చెట్లతో పాటు సగం ఊరిని ఊడ్చేసింది..కానీ వాడు నరికిన మనుషుల రక్తాన్ని మాత్రం ఇప్పటికీ ఏ తుఫాన్ కడగలేక పోయింది..అదొక భయంకరమైన రక్తపు స్నానం అలాంటోడు మళ్లీ తిరిగి వస్తున్నాడు.. అంటే.. అతను సైతాను అవుతాడు.. అంటూ ఒక్క డైలాగ్‌తోపవన్‌కల్యాణ్ పాత్ర ఏస్థాయిలో ఉండబోతుందో చెప్పారు. పవన్‌కల్యాణ్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో చూపిస్తే ఓజీ చిత్రం యాక్షన్ ప్రియులను కనువిందుచేయనుంది. ఈసినిమా చిత్రీకరణ వేగవంతంగా జరుగుతోంది.. ఈ నెలలో కొత్త షెడ్యూల్ ప్రారంభంకానుంది..



# ‘టైగర్ నాగేశ్వరరావు’ ఫస్ట్‌సింగిల్



టైగర్ నాగేశ్వరరావు సూపర్ ఎంటర్‌టైనింగ్, ఎనర్జిటిక్ అవతార్‌ను పెప్పీ నంబర్‌లో చూడటానికి సిద్దంగా ఉండండి . మాస్‌మహరాజా రవితేజ నటించిన ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ప్రమో షన్‌లు మరో నాలుగు రోజుల్లో స్టార్ట్ కానున్నాయి. ఫస్ట్ సింగిల్ ఏక్ ధమ్ ఏక్ ధమ్ ఈనెల 5న విడుదల కానుంది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో రవితేజ, నూపూర్ సనన్ రెట్రో అవతార్‌లో కన్పించటం ఆకట్టుకుంది. నుపుర్ తన చేతుల్లో పుస్తకాలు పట్టుకుని కాలేజీ విద్యార్థినిగా కన్పిస్తోంది. రవితేజ ఆమెను ఆటపట్టించటం, బ్యాగ్రౌండ్‌లో డ్యాన్సర్లను కూడ గమనించవచ్చు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఈ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టుకు వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. టైగర్ దండయాత్ర గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. వరుసగా పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్లు ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 చిత్రాలను రూపొందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈచిత్రంలో గాయత్రి భరద్వాజ్ మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. రవితేజ కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కించిన చిత్రమిది., కథకు యూనివర్సల్ అప్పీల్ ఉన్నందున మేకర్స్ దీన్ని పాన్‌ఇండియా స్థాయిలోవిడుదల చేస్తున్నారు. దసరా కానుకగా ఈచిత్రాన్ని అక్టోబర్ 20న విడుదల చేస్తున్నారు.

# ‘రాక్షస కావ్యం’ రిలీజ్‌కు రెడీ

అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్‌రమేష్, దయానందరెడ్డి , కుశాలిని, రోహిణి ప్రధాన పాత్ర ల్లో నటిస్తున్న చిత్రం రాక్షస కావ్యం. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్ , సినీవ్యాలీ మూవీస్ బ్యానర్లపై దాముసరెడ్డి , శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు. నవీన్ రెడ్డి,వసుంధర దేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. అక్టోబర్ 6న రాక్షస రాజ్యం విడుదల చేయ నున్నారు. ఇప్పటికే ఈచిత్రం నుంచి రిలీజ్ అయిన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. గతవారం విడుదల చేసిన్ విలన్స్ అంథెమ్ సాంగ్ ఇన్‌స్టంట్ హిట్‌అయ్యింది. మైథాలజీని నేటి సామాజిక పరిస్థితులకు అన్వయించి తెరకెక్కించిన ఒక కొత్త తరహా సినిమాగా రాక్షస కావ్యం రూపొందుతుంది.



# నాని ‘హాయ్ నాన్న’ కొత్త షెడ్యూల్



నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం నూతన దర్శకుడు శౌర్యున దర్శకత్వంలో హాయ్ నాన్న అనే పాన్‌ఇండియా చిత్రంచేస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమాలో నాని కూతురుగా బేబీ కియారా ఖన్నా కన్పిం నుంది.. తాజాగా ఈచిత్రం కొత్త షూటింగ్ షెడ్యూల్ కూనూర్‌లో పచ్చని అందాల్లో ప్రారంభమైంది.. నాని లొకేషన్ నుంచి హాయ్ చెబుతూ ఎక్సోటిక్ లొకేషన్‌ను ఎంజాయ్ చేస్తూ కన్పిం చారు.. హాయ్ నాన్న మ్యూజికల్ ఫెస్ట్ కోసం సిద్దంగా ఉండండి.. త్వరలోనే ఈసినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం కానున్నాయని తెలిపారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకులముందుకు రానుంది.



న్యూ ఫోటో షూట్
సిమ్రాన్ చౌదరి

# బ్లాక్‌బస్టర్ టాక్‌తో బాక్సాఫీసు వద్ద భారీ కలెక్షన్లు

టాలీవుడ్ తాజా చిత్రం ఖుషి వసూళ్లు సర్‌ప్రైజ్ చేస్తున్నాయి..విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఈసినిమా ప్రేక్షకుల ముందు కొచ్చింది. లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అందరినీ ఆకట్టుకున్న ఈసినిమా వసూళ్లు పెరుగుతూ తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా 30.1 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది.. విజయ్ కెరీర్‌లో ఇలా తొలిరోజు ఇంత భారీ వసూళ్లు రావటం ఇదే తొలిసారి.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో దర్శకుడు శివ నిర్వాణ రూపొందించిన ఖుషి మూవీ ఫస్ట్‌షో నుంచే సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది. ఇలాంటిక్లీన్ లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ ఇటీవల కాలంలో రాలేదనే ప్రశంసలు ఈమూవీకి దక్కాయి.. పాజిటివ్ టాక్ రావటంతో యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాకు వెళ్తునానరు. ఉదయంనుంచి షోస్ చూస్తే ఫస్ట్‌షోకు ఫ్యామిలీస్‌తో ప్రతి చోటా హౌస్‌ఫుల్స్ కన్పించాయి.. ఇక యుఎస్ బాక్సాఫీసు వద్ద ఖుషి జోరు కని స్తోంది.. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఈసినిమా యుఎస్ బాక్సాఫీసు వద్ద 8 లక్షల డాలర్లు కలెక్షన్స్ అందుకుంది..వన్ మిలియన్ మార్క్‌వైపునకు పరుగులు పెడుతోంది..



# కిచ్చా సుదీప్ భారీపాన్ ఇండియా మూవీ

మంచి చిత్రాలతో టాలీవుడ్‌లోగుర్తింపు తెచ్చుకున్నారు కన్నడ హీరో కిచ్చాసుదీప్.. ఆయన నటిం చిన ప్రతి కన్నడ మూవీ తెలుగులోడబ్ అయి రిలీజ్ అవుతుంటుంది.. రీసెంట్‌గా పాన్ ఇండియా మూవీ విక్రాంత్ రోణ తెలుగులో మంచి విజయం అందుకుంది.. కిచ్చాసుదీప్ పుట్టినరోజు సందర్భంగా ఆయన మరో కొత్త ప్రాజెక్టు అనౌన్స్ అయ్యింది.. దర్శకుడు ఆర్ చంద్రూ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. వి.విజయేంద్రప్రసాద్ ఈసినిమాకు స్క్రిప్ట్ సూపర్ విజన్ చేస్తున్నారు. కన్నడలోపలు సూపర్‌హిట్ చిత్రాలను రూపొందించిన ఆర్‌సి స్టూడియోస్ సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ భారీపాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తోంది.. ఆర్ చంద్రూ, కిచ్చా సుదీప్ కాంబినేషన్‌లోవస్తున్న ఈచిత్రం ప్రేక్షకులను మెస్మరైజ్ చేసి మేకింగ్‌తో తెరపైకి రాబోతోంది.. త్వరలో ఈచిత్రాన్ని సెట్స్‌మీదకు తీసుకెళ్లనున్నారు. ఇతర వివరాలు త్వరలో తెలియ జేయనున్నారు.



# ‘ప్రేమదేశపు యువరాణి’ ప్రీరిలీజ్ ఈవెంట్

యామిన్ రాజ్, విరాట్ కార్తిక్, ప్రియాంక రేవ్రి కీలక పాత్రధారులుగా పవన్ కళ్యాణ్ వీరాభిమాని సాయిసునీత్ నిమ్మల దర్శకత్వం వహించిన చిత్రం ‘ప్రేమదేశపు యువరాణి’ .ఏజీఈ క్రియేషన్స్ ఎస్2మెచ్2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ సిహెచ్ నిర్మించిన ఈచిత్రం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ వేడుకలో హీరో అరవింద్ కృష్ణ, శివారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. దర్శకుడు సాయి సునీల్ మాట్లాడుతూ, ఎంతో కష్టపడితే దర్శకుడిగా నాకు ఈ అవకాశం వచ్చిందన్నారు. వారి కోసం కష్టపడి ఈసినిమాను చేశానన్నారు,కార్యక్రమంలో హీరోయిన్ ప్రియాంక, యామిన్‌రాజ్ తదితరులు మాట్లాడారు.




# ‘తురమ్‌ఖాన్‌లు’ ప్రీరిలీజ్ ఈవెంట్



స్టార్‌ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఎండీ అసిఫ్ జానీ నిర్మాతగా శివ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం తురుమ్ ఖాన్‌లు. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు. ఎస్సీఐటి కాలేజీ లో ఘనంగా జరిపారు. అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో రీల్ అండ్ రియల్ హీరో బాలీవుడ్ స్టార్ సోనూసూద్ ముఖ్యఅతిథిగా వచ్చి మరింత సందడి చేశారు. వెండితెర హీరో సోనూసూద్ ముఖ్య అతిథిగా అంబేద్కర్ శంకర్,చీకోటి ప్రవీణ్, చిన్నశ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పల్లెటూరు రివెంజ్‌లో కామెడీ జానర్‌లో తొలిసారి మహబూబ్ నగర్ స్లాంగ్‌లో తెరకెక్కిన చిత్ర మిదని తెలిపారు. అన్ని కార్యక్రమాలు ముగించుకుని ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 8న విడుదల చేయనున్నారని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత ఎండి ఆసిఫ్ జానీ, తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ ఇస్కమ్ కమిషనర్ జీవన్‌లాల్, హీరో సోనూసూద్, అవినాష్ ఐశ్వర్య తదితరులు మాట్లాడారు.

# ఒక గొప్ప ఉద్దేశ్యంతో చేసిన ‘111 గ్రీన్‌జోన్’

సినిమా బండి క్రియేషన్స్, యుపిక్ క్రియేషన్స్ బ్యానర్లపై రూపొందుతున్న చిత్రం 111 గ్రీన్ జోన్. విజయ రాఘవేంద్ర దర్శకత్వంలో రాబోతున్న చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించబో తోంది..ఈసినిమా టైటిల్ టీజర్, పోస్టర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. రైతు భూమి ఉన్నంత వరకే రాజు. ఒక్కసారి ఆ భూమి అమ్ముకున్నామో. అదే భూమికి కూలీలు అయిపోతాం.. అనే వాయిస్ ఓబర్‌తో మొదలైన టైటిల్ టీజర్ ఆకట్టుకుంది. 111 గ్రీన్ జోన్ కథను ప్రజెంట్ చేసేలా చాలా ఎక్స యిటింగ్‌గా టీజర్‌ను డిజైన్ చేశారు. లియాండర్ లీ సంగీతం ప్రత్యేకంగా నిలిచింది. దర్శకుడు విజయ రాఘవేంద్ర మాట్లాడుతూ, ఈచిత్రాన్ని మంచి ఉద్దేశ్యంతో తీశామన్నారు. మంచి బడ్జెట్ ఉంటే పాన్‌ఇండియా రేంజ్‌లో చేసే చిత్రమన్నారు. గ్రీన్ జోన్ అనేది మనదగ్గరే కాదు. ఇండియా అంగా ఉందన్నారు. ఈ మంచి సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో లియాండర్ లీ, విఎఫ్ఎక్స్ చందూ, చిత్రన్ తదితరులు మాట్లాడారు



## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** పట్టణంలోని వైసిపి కార్యాలయంలో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని 69మందికి రూ53లక్షల 25వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పురుషోత్తమ పట్నం గ్రామానికి చెందిన షేక్ కరిమియాకు రూ 5లక్షలు, పండరీపురం 36వ వార్డుకు చెందిన బత్తుల సుబ్బారావుకు 3లక్షల75వేలు, సుబ్బయ్యతోటకు చెందిన షేక్ అన్సారీహుస్సేన్‌కు రూ3లక్షలు, యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన బొక్క శ్యాంప్రసాద్‌కు 1లక్ష 40వేలు, నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామానికి చెందిన నాయుడు పుష్పావతికి రూ1లక్ష20వేల రూపాయిలు చెక్కులన పంపిణీచేశారు.

## వైకాపాని గోదావరిలోకి విసిరివేయడం ఖాయం - జోన్2 నాయకుల సమావేశం

### మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చినది మొదలు అంతులేని అరాచకాలు, దోపిడికి పాల్పడుతుందని వైసిపిని రానున్న ఎన్నికలలో ప్రజలు గోదావరిలోకి విసిరివేయడం ఖాయమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, ఉభయగోదావరి జిల్లాల జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కాకినాడులోని అచ్చంపేట కూడలివద్ద నన్నయ్య పీజీసెంటర్ ఎదురుగా మీసాలరాజు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశంలోప్రత్తిపాటి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెనాయుడు సహా టిడిపి సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ప్రత్తిపాటి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఉన్న 36 అసెంబ్లీ స్థానాలు టిడిపి ఖాతాలోనే చేరతాయని ప్రత్తిపాటి తెలిపారు. వచ్చే ఎన్నికల యుద్ధంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజలను భక్షిస్తున్న నాయకుడు జగన్‌రెడ్డిఅని, ఇసుకమాఫియాతో నదులే ఖాళీ అవుతున్నాయని విమర్శించారు. ప్రతిపక్షం,మీడియా ఇలాఎవరు ప్రశ్నించినా వారిపై అక్రమకేసులు బనాయించి వేదింపులకు గురిచేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. పరిపాలన చేతకాక ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిన జగన్ వచ్చే ఎన్నికలలో దొంగ ఓట్లను ఎరిపారేస్తే రాబోయే ఎన్నికలలో టిడిపి విజయం తథ్యమని పేర్కొన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, సాధికార సారథులు అత్యంత కీలకమైన ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని హౌస్‌మ్యాపింగ్ వంటి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని ప్రత్తిపాటి సూచించారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి-పేదల భవిష్యత్‌కు టిడిపి గ్యారంటీ

### : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** వర్షాలు కురవక పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్‌చేశారు. పల్నాడు జిల్లాలో మిరప, ప్రత్తి,కంది తదితర పంటలు సాగుచేసిన రైతులు వర్షాభావంతో తీవ్రంగా నష్టపోయి అప్పులలో కూరుకుపోయారన్నారు. శనివారం మండలంలోని గోవిందపురం గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో



మాజీమంత్రి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని మహిళలు, యువకులు, నాయకులు ప్రత్తిపాటికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం పంట నష్టం అంచనా వేయాలని డిమాండ్‌చేశారు. సిఎం జగన్ సంక్షేమం పేరుతో మభ్యపెట్టి ధరాఘాతాలతో పేదలను బాదుతున్నట్లు వివరించారు. సామాన్యప్రజల భవిష్యత్ బాగుండాలంటే టిడిపి అధికారంలోకి రావలసిన అవసరం ఉందన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీచేసి బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం గురించి తెలియచేసి,తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్ పార్టీలో వివిధహోదాలలో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గోవిందపురం గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి హరికృష్ణ జయంతి కార్యక్రమం

**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం మాజీముఖ్యమంత్రి తనయుడు నందమూరి హరికృష్ణ జయంతి కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నటుడిగా, చైతన్యరథసారధిగా, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసి తనకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్న గొప్పవ్యక్తి నందమూరి హరికృష్ణ అని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీన సుల్తానా, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, ముల్లా కరిముల్లా, అజారుద్దీన్, అనితాబాబు, మద్దుమాల రవి, నిమ్మకాయల ప్రసాద్, షేక్ బాజీ, చిన్నానాయక్, భీమా బ్రహ్మం, బాదిన శరత్, బొల్లయ్య, మటన్ సుభాని, వడ్డాని సుబ్బారావు, ఎస్ఎం సుభాని, జిని కరిముల్లా, చెట్టుపల్లి మాణిక్యరావు, పోపూరి శ్రీనివాసరావు, సుభాషిణి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఆమోదిని అనాథ బాలికల శరణాలయంలో

## పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

**మంగళగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ కాజా గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆమోదిని అనాథ బాలికల శరణాలయంలో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.జనసేన పార్టీ నాయకులు కంకణాల శంకర్ అప్పికట్ల వెంకటరత్నం నాయుడు కేక్ కట్‌చేశారు.విద్యార్థినిలు హ్యాపీ బర్త్‌డే పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం పిల్లలకు కేక్,పండ్లు,బిస్కట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో బూసం రాఘవరావు,కంకణాల గణేష్‌సాయి సుధాకర్,నాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి

**విజయవాడ, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** మాజీ సిఎం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం బీసెంట్‌రోడ్‌లోని బంగారుపాపుల వద్ద వైఎస్సార్ స్వర్ణకారయూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏపీ రాష్ట్రవైఎస్సార్ స్వర్ణకార సంఘం, విజయవాడ యువజన అధ్యక్షుడు పెంటా సాయికిరణ్ ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో పేదల గుండెచప్పుడు డాక్టర్ వైఎస్సార్ అని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ స్వర్ణకారయూనియన్ సభ్యులు టి.శంకర్, తాతాజీ వాసు, రాంప్రసాద్, ఎస్‌కె శివ, బి.రఘు, బి.తులసి, ఈశ్వర వారితదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ హైజీన్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్‌పై అవగాహన

**విజయవాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** సెనెమ్ వర్క్‌షాప్ ఇండియా ట్రస్ట్ సహకారంతో శానిటేషన్ హైజీన్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్ ఆధారంగా లావెండర్ కేర్ విభాగంలోని హర్షిక్ ప్రత్యేక కిటను ఆవిష్కరించింది.జాతీయ విధానం, ఇతర కరికులం ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా మిషన్ స్వచ్ఛతా ఔర్ పానీ కొత్త స్కూల్ జెన్స్ అనే కిట్‌ను రూపొందించినట్లు తెలిపింది. పిల్లల్లో చేతుల పరిశుభ్రత ఇతర అంశాలపై వివరించనున్నట్లు తెలిపారు.

## డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి

### ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్దంతిని పురస్కరించుకొని గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్‌లోగల వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును మర్రి రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల మూడునెలల కాలం రాష్ట్రంలో అద్భుతమైన పాలన జరిగిందని, రాష్ట్రంలో ఇప్పటికి కూడా నాయకుడు అంటే రాజశేఖర్‌రెడ్డిలా ఉండాలని, పథకాలంటే వైఎస్ఆర్ అమలు చేసినట్లు ఉండాలని, ఈరోజుకు ప్రజలు ఆకాంక్షిస్తున్నారంటే అది ఆయన రాష్ట్ర ప్రజలపట్ల చూపించిన ప్రేమానురాగాలని గుర్తుచేశారు. అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమేమిచేయాలని అని స్పష్టమైన ప్రణాళికతో అడుగులు వేసిన వ్యక్తి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఉచిత విద్యుత్‌పై తొలిసంతకం చేసి రైతులకు ఉన్న విద్యుత్ బకాయిలు రద్దుచేశారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, అరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు వంటివి అమలుచేసి రాష్ట్రంలో పేదల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్త రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఆయన తనయుడిగా తండ్రిబాటలో నడుస్తూ వైఎస్ఆర్‌గారు పేదలకోసం ఒక అడుగువేస్తే జగన్మోహన్‌రెడ్డి రెండడుగులు వేస్తున్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. జగన్మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసి ఈ రాష్ట్రానికి మరింత మేలుచేకూరేల చేయడమే డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో వైభవంగా పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గ నాయకులు పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 7గంటలకు ఓగేరువాగు వద్దనున్న అయ్యప్పస్వామి దేవస్థానంలో పవన్‌కళ్యాణ్ పేరిట లక్ష్మిగణపతి హోమం బాలాజీ చేయించారు. 11గంటలకు కళామందిర్ సెంటర్ వద్ద 50కిలోల భారీకేక్‌ను కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి, న్యాయవాది కన్నావెంకట్ మెహర్ రజిని, బాలాజీలు కట్‌చేసి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అభిమానులకు పంచిపెట్టారు. పట్టణంలోని బాపూజి వృద్ధాశ్రమంలో బాలాజీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని పలుపాఠశాలలకు చెందిన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పలకలు అందచేశారు. ఈ కార్యక్రమాలలో జనసేన నాయకులు గోవిందు గణేష్, పార్టీనాయకులు కొసనా పిచ్చయ్య, మల్లకోటి, అమరేశ్వరి, బి సుబ్బారావు, తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, అచ్చుకోల అరుణ్‌కుమార్, సన్నీ, భాను, పి అనీల్‌కుమార్, అరుణ్, పి చంద్రశేఖర్, పొన్నం శివ, పగడాల వెంకటేశ్వరరావు, ఎస్ఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు. జనసేన గుంటూరు జిల్లా ఉమ్మడి కార్యదర్శి తోట రాజారమేష్ ఆధ్వర్యంలో కళామందిర్ సెంటర్ వద్ద భవననిర్మాణ కార్మికులకు పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు రాజారమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డైకెమెన్ కాలనీలో పారిశుధ్య కార్మికులతో కలసి కేక్‌కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జనసేన నాయకులు షేక్ సుభాని, పఠాన్ ఖాదర్‌భాష, షేక్ మునీర్‌హసన్, కోటసాంబ, లీలాకిషోర్, అచ్చుకోల శేషు, వెంకటస్వామి, షేక్ కరిముల్లా, జానీభాష, సూర్య, అంకారావు, స్టీల్‌అంజి, ప్రసాద్, శివశంకర్, సాయి, వెంకటేష్, మస్తాన్, వీరమహిళలు కోటేశ్వరమ్మ, ప్రసన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం

**చిలకలూరిపేటటౌన్, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శనివారం మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి యం రాధాకృష్ణ, పార్టీ నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఇచ్చినమాటకు కట్టుబడి ఉండటం, చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడమే లక్షంగా చేసుకోవడం ద్వారా వైఎస్ఆర్ ప్రజానాయకుడు అయ్యారని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం ద్వారా మాత్రమే రాజన్న ఆత్మకు శాంతి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు యం ప్రసన్న, చేరెడ్డి శ్రీరాంరెడ్డి, జాష్టి నాగాంజనేయులు, కాటూరి కోటేశ్వరరావు, షేక్ నాజ్‌సిరాజ్, వెంకట్రావు, సుబ్బారావు, ఆంజనేయులు, స్వప్నకుమార్, రాజశేఖర్‌రెడ్డి, సుభాని, అంజిరెడ్డి, మహ్మద్ రఫీ, రాజు, శ్రీనివాసరావు, పూర్ణయ్య, షద్రక్‌బాబు, లక్ష్మణ్, సాంబశివానాయక్, రవినాయక్, షేక్ సుభాని, సంగీతరావులు పాల్గొని నివాళులు అర్పించారు. మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణానికి చెందిన పఠాన్ చినసత్తార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యూసుఫ్ తన మిత్రబృందంతో కలసి పట్టణంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, సోమేపల్లి సాంబయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూసఫ్‌తోపాటు ఆయన మిత్రబృందం రామకృష్ణ, రవి, సురేష్, జానీ, షఫీ, సాధిక్, శ్రీను, రియాజ్, రాంబాబు, ఏసురత్నం, జాన్సన్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## కాపుసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** కాపు సంక్షేమసంఘం ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని గోశాలవద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాలలోఉన్న గోమాతలకు సంఘనాయకులు దాణాను తినిపించారు. ఈ కార్యక్రమంలో సంఘనాయకులు మిరియాల లక్ష్మినారాయణ, పి హరీష్, నరసింహరావు, శివరామ కృష్ణ, దాసరి కొండలు, కఠారి సుధాకర్, అప్పయ్య, సురేష్, నరేంద్ర, వెంకయ్య, శివకోటేశ్వరరావు, మల్లిఖార్జునరావు, సూర్యనారాయణ, చంద్రమౌళి, లోకేష్, చెన్నకేశవ రాంబాబు, తేజ, భాను, మస్తాన్‌రావు, జయరాజ్, హేమంత్, బాలు, హేమసాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుభాషా పురస్కారగ్రహీతలకు ఘనసన్మానం


**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** తెలుగుభాష సంఘం తరుపున గిడుగు రామ్మూర్తి పురస్కారాలు అందుకున్న గ్రహీతలకు శ్రీకృష్ణదేవరాయల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనసన్మాన కార్యక్రమం జరిగింది. పురస్కార గ్రహీతలైన డాక్టర్ పివి సుబ్బారావు, రామిశెట్టి సుబ్బారావు, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లును సంఘసభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమ ంలో కమిటి సభ్యులు తోట బ్రహ్మాస్వా ములు, టి హరీష్, యం రాధాకృష్ణ, ఆర్‌వి సుబ్బారావు, శివప్రసాద్,



లక్ష్మినారాయణ, సురేష్, తోట వెంకటసురేష్, రామయ్య, టి శివలింగేశ్వరరావు, రమేష్, కృష్ణ, చెన్నకేశవరావు, గోవిందు శ్రీనివాసారవు, ఇమ్మడి జానకీధర్, తంగెళ్ల రామ్మోహన్, మద్దిలేటి, మామిడి నెహ్రు, ప్రసన్న, నాగ భూషణం, దాసరి కొండలు, శివరామకృష్ణ, రవికుమార్, జగదీష్, యూయస్‌రావు, కొండలు తదితరులు పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు.

## సంక్షేమానికి మారుపేరు తెదేపా: నసీర్

**గుంటూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమలో భాగంగా శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గం 9వ డివిజన్‌లో తెదేపా నేతలు పర్యటించిన గతంలో తెదేపా ప్రభుత్వంలో అమలుచేసిన



సంక్షేమ పథకాలను వివరించారు. ఈసందర్భంగా తూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమద్ నసీర్ మాట్లాడుతూ,సంక్షేమానికి మారుపేరు తెదేపా అన్నారు. తెదేపా అధికారంలో ఉన్నపుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే సంపద సృష్టించి మహాశక్తి, యువగళ ం, బిసి రక్షణ చట్టం, ప్రతిఇంటికీ మంచినీరు, అన్నదాత, పూర్ టూ రిచ్ వంటి పథకాలను మరింత చేరువయ్యేలా కృషిచేస్తుందన్నారు.కార్పొరేటర్ యల్లావుల అశోక్ తోపాటు డివిజన్ పార్టీ నాయకులు , గూడూరి శ్రీనివాసరావు, కన్నెబోయిన సాయి, జాగర్లమూడి శ్రీను, కార్పొరేటర్ సమత, ముప్పవరపుభారతి, మహంకాళి నరసింహారావు, వజ్జా ల్మి, ముద్వా శైలజ, పున్నయ్య పాల్గన్నారు.

### పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన

# మహనీయుడు వైఎస్సార్

**కారంపూడి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైసీపీ నేతలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కారంపూడిలో వైసీపీ ఆధ్వర్యాన వైఎస్ఆర్ 14వ వర్ధంతి సభ జరిగింది. కోట బురుజు వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ షఫి మాట్లాడుతూ పేద ప్రజల కోసం వైఎస్ఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, పేద వర్గాల కోసం ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేశారన్నారు. ఇప్పటికీ ఆయన పేదల హృదయాల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, పట్టణ కన్వీనర్ బొమ్మిన అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, కొమెర పిచ్చయ్య, షేక్ ఆరీఫ్, అంతరగడ్డ ఏసోబు, వేముల లింగయ్య, ఆశం భాస్కరరెడ్డి, బొమ్మిన హనుమయ్య, కోరె సత్యం, మీరా సాహెబ్ పాల్గొన్నారు.

**ఒప్పిచర్లలో...**మండలంలోని ఒప్పిచర్లలో గ్రామంలో ఉన్న పొట్టి శ్రీరాములు కాలనీలో వైఎస్ఆర్ 14వ వర్ధంతి జరిగింది. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇరికిదిండ్ల రమణ, ఏడుకొండలు, లాజరు, మాజీ ఎంపీపీ పంగులూరి వెంకటనరసయ్య, ఓగూరి రామయ్య, చిరుమామిళ్ల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**పెదకొదమగుండ్లలో..**పెదకొదమగుండ్ల గ్రామంలో వైఎస్ఆర్ 14వ వర్ధంతి ఘనంగా జరిపారు. సర్పంచ్ మారాసు శ్రీనివాసరావు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు మందాల అంజిరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, గుబిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండె చప్పుడు డాక్టర్ వైఎస్సార్

### ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పేద ప్రజల గుండె చప్పుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలో శనివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. డాక్టర్ వైఎస్ఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రైతు రుణమాఫీతో ఇప్పటికీ రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్మరణీయునిగా నిలిచారన్నారు. రైతులకు ఉచిత కరెంట్ అందించి రైతుల మన్ననలు పొందిన మహానేత వైఎస్ఆర్ అన్నారు. ప్రమాదాలు సంబవించినప్పుడు క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేందుకు 108 వాహనాన్ని ప్రవేశపెట్టి ఎందరో ప్రాణాలను కాపాడారన్నారు. వైద్యంకు డబ్బు లేక పేదవాడు మరణించకూడనే సత్సంకల్పంతో ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చి ఎందరికో ప్రాణదాతగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 104 ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. తండ్రి ఆశయాలను పునికిపుచ్చుకొని ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచారన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే వైసీపీతోనే సాధ్యమన్నారు. అనంతరం పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని పలుచోట్ల నిర్వహించిన వైఎస్ఆర్ వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ చైర్మన్లు తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, కామనబోయిన కోటయ్య యాదవ్, అబ్దుల్ జలీల్, ఉప్పలపాడు జానీ, కంభంపాటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**చక్రధర్ కళాశాలలో..**

మాచర్ల పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి ఆధ్వర్యాన శనివారం వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మహేశ్వరరెడ్డి, వెంకటేష్, జ్యోతి, గురవయ్య, నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి :**దివంగనేత వైయస్ రాజశేఖరరెడ్డి 14వ వర ్ధంతి మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దుర్గి బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిచారు. రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతనంగా మంజూరైన ఫించన్లను ఎమ్మెల్యే చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో మారె ్కట్‌యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, ఎగటీలబుచ్చిబాబు, కటకం చిన్నవెంకటయ ్య, వున్నం వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు కటకం రామారావు, చాట్ల రమేష్, కర్నాటి సుబ్బారావు, జంగా కొండలు, కపలవాయి శ్రీనివాసరావు, కపలవాయి సూర్యనారాయణ, వెంకటప్పయ్య, జానకిరాము, రహ్మతుల్లా, నాళి రామయ ్య, గంగవరపు వెంకటరెడ్డి, జక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయ ప్రతిష్టా మహోత్సవం

**దుర్గి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** జంగమహేశ్వరపాడులో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టామహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దంపతులు ప్రతిష్టామహోత్సంలో పాల్గొని అమ్మవారికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి దేవస్థాన



కమిటి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులకు వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు ఊరుబండి ఏగయ ్య, ఊరుబండి మన్నెయ ్య, గ్రామసర్పంచ్, పలువురు వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేతకు ఘన నివాళులు

**విజయపురిసౌత్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ మాచర్ల పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని శనివారం ఆయన 14వ వర్థంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయపురిసౌత్, తాళ్ళపల్లి, నాగులవరం గ్రామాల్లో మాజీ జెడ్పీటీసీ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, వైకాపా జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు, వైకాపా నాయకులు బూడిద శ్రీనివాసరావు, మండల నియోజకవర్గం మాచర్ల మండలంలోని నాగులవరం గ్రామంలో దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 14వ వర్థంతి సందర్భంగా మాచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద మంగమ్మ, నాయకులు బూడిద శ్రీనివాసరావులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు శౌరెడ్డి గోపిరెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ, పంటల బీమా, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలకు రూపకల్పన చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి డాక్టర్ వైఎస్సార్ కృషి అన్నారు. ఆయన ఎప్పుడూ ప్రజల గుండెల్లో సజీవంగా ఉంటారన్నారు. పేదవర్గాల గుండెచప్పుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని అన్నారు. ముందుగా వైకాపా నాయకులు వై.ఎస్.విగ్రహానికి భారీ పూలమాల వేసి నివాళులర్పించారు. విజయపురిసౌత్ వైకాపా నాయకులూ బూడిద శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద వర్గాల కోసం స్వర్గీయ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద వర్గాలలో చెరగని ముద్ర సంపాదించారన్నారు. ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచారని రైతుల సంక్షేమం కోసం రైతు రుణమాఫీని ప్రవేశపెట్టి ప్రతి ఒక్క రైతు గుండెల్లో రైతు బాంధవునిగా నిలిచారని, 108, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇలాంటి అనేక వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించి అన్ని వర్గాలలో దివంగతనేత రాజశేఖరరెడ్డి మంచి స్థానాన్ని సంపాదించారని ఆయన మరణించి నేటికి 14 సంవత్సరాలు అయినప్పటికి పేద ప్రజలు ఎప్పటికి ఆయనను మరువరాని వారు అన్నారు. అనంతరం పులిహోర, బజ్జి పంచటం జరిగింది. అలాగే విజయపురిసౌత్ గ్రామంలో గల ప్రభుత్వ ఆసుపత్రి నందు వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వాడపల్లి రాంబాబు ఆధ్వర్యంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు చేతుల మీదుగా సుమారు 50 మందికి రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహేష్, శర్వాన్ నాయక్, సర్పంచ్ గోగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ వస్తాపూరి రాములు, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల చైర్మన్ బూడిద సైదులు, మత్యకారుల ప్రెసిడెంట్ ముసలయ్య, వైకాపా మహిళా అధ్యక్షురాలు లాకా వెంకటరమణ, మాజీ ప్రెసిడెంట్ నూకరాజు, తంగిరాల రామిరెడ్డి, వెంకట్రామయ్య, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, పూరి, పెద్దరావు, సైదులు, మస్తాన్, ఆనంద్, మల్లి, సమన్, సాగర్, సునీల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.



# బైడెన్-మోడీ భేటీ ఖరారు

## జి20 సదస్సుకు ఒక రోజు ముందే రానున్న అగ్రనేత

**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** ప్రతిష్ఠాత్మక జీ20 శిఖరాగ్ర సదస్సుకు భారత్ ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ సదస్సుకు సభ్య దేశాల అధినేతలతోపాటు ఇతర దేశాల అగ్రనేతలూ హాజరుకానున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సదస్సుకు రెండు రోజుల ముందే భారత్‌కు బయల్దేరనున్నారు. వైట్ హౌస్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. 8న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని వెల్లడించింది. ఢిల్లీలో ఈ నెల 9, 10 తేదీల్లో జీ20 సదస్సు నిర్వహించనున్న విషయం విదితమే. జీ20 సదస్సులో పాల్గొనేందుకు అధ్యక్షుడు జో బైడెన్ సెప్టెంబరు 7న ఢిల్లీకి బయల్దేరి వెళ్తారు. 8న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొం టారు. 9, 10 తేదీల్లో జి0 సదస్సులో భాగమవుతారు. వాతావరణ మార్పులు, క్లీన్ ఎనర్జీ వంటి అంశాలతో పాటు ఉక్రెయిన్ సంక్షోభం వంటి అంతర్జాతీయ సమస్యలపై ఈ సందర్భంగా సభ్య దేశాల ప్రతినిధులతో చర్చిస్తారు. జి20 అధ్యక్షతపై ప్రధాని మోడీ అభినందిస్తారు' అని అధ్యక్షుడి షెడ్యూల్‌లో వైట్ హౌస్ పేర్కొంది. అనంతరం బైడెన్ వియత్నాం పర్యటకు వెళ్తారని తెలిపింది. ఇదిలా ఉండగా, ఈ సదస్సుకు తాను రాలేకపోతున్నానని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇప్పటికే సమాచారమిచ్చారు. రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ హాజరవుతారని చెప్పినట్లు సమాచారం. మరోవైపు చైనా అధినేత షీ జిన్‌పింగ్ రాకపైనా ఎటువంటి అధికారిక సమాచారం లేదు.

# సింగపూర్ ఎన్నికల్లో షణ్ముగరత్నం ఘన విజయం




**సింగపూర్, సెప్టెంబరు 2:** భారతీయ సంతతికి చెందిన ఆర్థికవేత్త థర్మన్ షణ్ముగరత్నం (66) సింగపూర్ అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ఘనవిజయం సాధించారు. శుక్రవారం వెల్లడైన ఎన్నికల ఫలితాల్లో 70 శాతానికి పైగా ఓట్లు ఆయనకు దక్కటం విశేషం. పోలైన 20,48,000 ఓట్లలో మాజీ మంత్రి షణ్ముగరత్నంకు మద్దతుగా 70.4 శాతం ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థులైన చైనా సంతతి అభ్యర్థులు ఎన్జీకాక్ సాంగ్, టాన్ కిన్ లియాన్‌లకు వరుసగా 15.72 శాతం, 13.88 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల విభాగం తెలిపింది. రిటర్నింగ్ అధికారి ప్రకటించిన ఈ ఫలితాలతో సింగపూర్‌కు భారతీయ సంతతికి చెందిన మూడో అధ్యక్షుడిగా షణ్ముగరత్నం ఎన్నిక ఖరారైంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి లీ సీన్ లూంగ్ ఆయనను అభినందించారు. ప్రధాని లీ సారథ్యంలోని పీపుల్స్ యాక్షన్ పార్టీ ఈ ఎన్నికల్లో షణ్ముగరత్నంకు అండగా నిలిచింది. గతంలో భారతీయ సంతతికి చెందిన ఎస్.రామనాథన్, దేవన్ నాయర్ సింగపూర్ అధ్యక్షులుగా పనిచేశారు. సింగపూర్‌కు 9వ అధ్యక్షుడిగా ఎన్నికైన థర్మన్ షణ్ముగరత్నం 2011 నుంచి 2019 దాకా సింగపూర్ ఉప ప్రధానిగా సేవలందించారు. 2019, 2023 మధ్యకాలంలో సీనియర్ మంత్రిగా కేబినెట్‌లో విధులు నిర్వహించారు. ప్రముఖ ఆర్థిక వేత్తగా అంతర్జాతీయంగా పేరున్న షణ్ముగరత్నం సింగపూర్‌లో స్థిరపడ్డ తమిళ కుటుంబంలో 1957లో పుట్టారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి పట్టా పొందారు. తర్వాత కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఆర్థికశాస్త్రంలో మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ, హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి మాస్టర్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చేశారు. విద్యార్థి దశలో క్రీడల్లో చురుగ్గా ఉండేవారు. ఫాదర్ ఆఫ్ పాథాలజీ ఇన్ సింగపూర్‌గా పేరున్న వైద్య శాస్త్రవేత్త ప్రొఫెసర్ కె.షణ్ముగరత్నం కుమారుడే థర్మన్ షణ్ముగరత్నం . స్థానిక న్యాయవాది జేన్ యుమికో ఇట్టోగిని ఆయన పెళ్లాడారు.

# ఢిల్లీ ఐఐటిలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశ రాజధానిలో విషాదం చోటు చేసుకుంది. ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన హాస్టల్ గదిలో ఉరేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడిని 21 యేళ్ల అనిల్ కుమార్‌గా గుర్తించారు. అనిల్ మాథ్స్ అండ్ కంప్యూటింగ్‌లో బీటెక్ చదువుతున్నాడు. అతడు క్యాంపస్‌లోని వింద్యాంచల్ హాస్టల్‌లో నివసిస్తున్నాడు. హాస్టల్ నిబంధనల ప్రకారం అనిల్ గత జూన్‌లో రూమ్‌ను ఖాళీ చేయాల్సి ఉంది. కానీ కానీ కొన్ని సబ్జెక్టులు తప్పడంతో అవి క్లియర్ చేసేందుకు మరో ఆరు నెలల సమయం ఇచ్చారు. ఈ క్రమంలో అనిల్ గదిలోకి వెళ్లి ఎంతకీ బయటకు తిరిగి రాకపోవడంతో హాస్టల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి తలుపులు బద్దలు కొట్టి చూడగా, అనిల్ ఫ్యాన్‌కు ఉరేసుకొని విగత జీవిగా కనిపించాడు. అయితే సబ్జెక్టులు తప్పడంతోనే తీవ్ర ఒత్తిడికి లోనై ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. విద్యార్థి గదిలో ఎలాంటి సూసైడ్ నోట్ లభ్యం కాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# భవిష్యత్ ప్రయోజనాలకే భానుడిపై పరిశోధనలు

# సూర్యుడికి కోపం వచ్చిందా?

## - ముందుగా పసిగడితే అనర్థాలను తట్టుకోవచ్చు

## - అంతరిక్షంలోని శాటిలైట్లతో పాటు భూమి మీద ప్రజలను రక్షించుకోవచ్చు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** విశ్వంలోనే అత్యంత శక్తివంతమైన గ్రహం సూర్యుడు. మానవాళికి వెలుగులు ప్రసాదించే దేవుడు. సూర్య భగవానునికి నిద్రలేస్తూనే సూర్య నమస్కారాలు చేసేవారు ఇప్పటికీ ఎంతోమంది ఉన్నారు. అందులోనూ భక్తిప్రపత్తులకు, సాంప్రదాయాలకు నిలయమైన మన భారతదేశంలో సూర్యుడికి ఇచ్చే స్థానం ఎంతో గొప్పది. సప్తాశ్వ రథ మారుఢన్ అంటూ సూర్యుని రథ సప్తమి రోజున పూజిస్తారు. సూర్యుడికి ఎంతో ఇష్టమైన రథసప్తమి హిందువులకు అత్యంత పవిత్రమైన రోజు. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఆదిత్యునిపై మనకు పరిశోధనలు అవసరమా అంటూ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. అయితే సూర్యునిపై పరిశోధనలు ఎంతో అవసరమని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. భూమికి, సూర్యునికి మధ్య ఏకంగా 15 కోట్ల కిలోమీటర్ల దూరం ఉంది. అంత దూరం నుంచి వస్తున్న కిరణాలు మనకు వెలుగును ఇవ్వడమే కాకుండా అప్పుడప్పుడు ఎండ వేడిమిని పెంచుతున్నాయి. ఇది ఒక సౌర తుపానుగా ఇటీవల బాగా ప్రచారంలో ఉంది. ఈ కారణం చేత ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా సూర్యుడి వేడి ప్రభావం, అది ఏ ఏ సమయాల్లో భూమిని ప్రచండ వేడితో తాకుతుందో అనే పరిశోధనలు అవసరమని ప్రయోగాలు చేపట్టారు. ప్రస్తుతం ఈ వంతు మన ఇస్రోకు వచ్చింది. అసలే చంద్రయాన్-3 ప్రయోగంలో మన విక్రమ్, ప్రజ్ఞాన్‌లు ఎంతో విలువైన పరిశోధనలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సూర్య పరిశోధనలు చేసే అర్హత భారత్‌కు ఉందని ప్రపంచ మేధావులు తలపోస్తున్నారు. అంతరిక్షంలో ఇప్పటికి కొన్ని వేల ఉపగ్రహాలు పరిభ్రమిస్తూ ప్రపంచ దేశాలకు సమాచారాలు అందిస్తున్నాయి. అయితే వాటి ఉనికి ఇటీవల ప్రశ్నార్థకమైంది. ఒకవైపు అంతరిక్షంలో వ్యర్థాలు పేరుకుపోవడం, మరోవైపు విపరీతమైన వేడికి ఉపగ్రహాలు పాడైపోయే ప్రమాదం ఉండటం వంటివి దీనికి కారణాలు. కమ్యూనికేషన్, వాతావరణం, మిలటరీ, నావిగేషన్ వంటి అవసరాలకు పంపిస్తున్న ఉపగ్రహాలు ఇప్పటికి 50వేల కోట్ల వ్యయంతో రూపొందించి అంతరిక్షంలోకి చేర్చి ఉన్నారు. అంటే ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు అంతరిక్షంలో అన్ని కోట్ల రూపాయలు పెట్టుబడులు ఉన్నాయి. సూర్యుడికి కోపం వస్తే ఈ శాటిలైట్లకు కూడా ముప్పు తప్పదని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే సూర్య పరిశోధనలు అవసరమయ్యాయి. భారత్ ప్రస్తుతం పంపిస్తున్న ఆదిత్య ఎల్1 ఒక వినూత్నమైనది. ఇది శాటిలైట్ కాదు. టెలిస్కోప్ అంతకన్నా కాదు. స్పేస్ క్రాఫ్ట్ కూడా కాదు. అందుకనే దీన్ని స్పేస్ వర్క్ స్టేషన్‌గా కొందరు పేర్కొంటున్నారు. ఈ వర్క్ స్టేషన్‌లో పంపిస్తున్న ఆదిత్య ఎల్1 కార్బన్ టు కార్బన్ కోటింగ్‌తో అత్యంత క్షేమంగా రూపొందించారు. ఇందులో ఏడు సాంకేతిక ఉపకరణాలు అమర్చి ఉన్నారు. ఈ కారణం చేతనే భూమికి, సూర్యుడికి మధ్యలో 15 లక్షల కిలోమీటర్ల భూమికి దూరంలోని ఎల్1 పాయింట్‌లో ఈ స్పేస్ వర్క్ స్టేషన్‌ను చేర్చి ప్రయోగాలు చేపడుతున్నారు. ముఖ్యంగా సూర్యుడి నుంచి వచ్చే అధిక వేడి ఏఏ సమయాల్లో ఎలాంటప్పుడు వస్తుందన్నది ముందుగానే తెలుసుకోగలిగితే కొంత అవాంతరాలను ఎదుర్కోవచ్చని కొందరి నమ్మకం.

ప్రస్తుతం ముందుగానే వాతావరణ హెచ్చరికలు చేస్తున్న ఉపగ్రహాలలాగా ఆదిత్య ఎల్1 నుంచి కూడా ముందుగా సమాచారం అందితే ముందుజాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని వీరి నమ్మకం.

అందుచేత ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. నిన్న లూనార్ మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో నేడు సోలార్ మిషన్‌ను అదే రీతిలో ప్రయోగించడంతో ఇక 125 రోజుల ప్రయాణంలో ఎల్1 అనే లాంగ్ రేంజ్ పాయింట్‌కు చేరి సుదీర్ఘకాలం సూర్యునిపై పరిశోధనలు చేస్తుందని నమ్ముతున్నారు.

# ప్రాణం తీసిన పిండిమర - నలుగురు దుర్మరణం!

**జైపూర్, సెప్టెంబరు 2:** రాజస్థాన్‌లోని బాడ్మేర్‌లో విద్యుదాఘాతానికి నలుగురు బలయ్యారు. పిండిమరకు విద్యుత్ ప్రవహించిన నేపథ్యంలో వీరు ఒకరిని కాపాడబోయి మరొకరు మృతి చెందారు. మృతులలో ఇద్దరు చిన్నారులతో పాటు ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టంనకు తరలించి, ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునే పనిలో పడ్డారు. మీడియాకు అందిన వివరాల ప్రకారం బాడ్మేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరంగ్ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ప్రాంతానికిచెందిన అర్జున్ సింగ్ ఇంటిలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటన జరిగిన సమయంలో ఇంటిలో అర్జున్‌సింగ్ లేడు. అతని భార్య పిండిమరలో గోధుమలను ఆడిస్తుండగా ఆమె విద్యుదాఘాతానికి గురయింది. బాధతో తల్లి విలవిలలాడుతుండగా, వారి ఇద్దరి పిల్లలను ఆమెను పట్టుకుని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే వారు కూడా విద్యాదాఘాతానికి గురయ్యారు. బాధితుల అరుపులు విన్న అర్జున్ సింగ్ బంధువు హరిసింగ్ అక్కడికి వచ్చి, వారిని కాపాడేందుకు ప్రయత్నిం చాడు. అయితే అతను కూడా విద్యుదా ఘాతానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు



మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాలను పోస్టు మార్టం కోసం తరలించారు. ఈ ఘటన గురించి జిల్లా కలెక్టర్ అంజుమ్ తాహిర్ సమా మాట్లాడుతూ, పిండిమరకు విద్యుత్ ప్రవాహం జరిగి, దానిని ముట్టుకున్న నలుగురు మృతి చెందారని తెలిపాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# మాజీ ప్రధాని థక్సిన్ శిక్ష యేడాదికి తగ్గింపు



**బ్యాంకాక్, సెప్టెంబరు 2:** మాజీ ప్రధాని థక్సిన్ షినవత్ర జైలు శిక్షను ఎనిమిదేళ్ల నుంచి ఏడాదికి తగ్గిస్తూ థాయ్‌లాండ్ రాజు మహా వజిరాలోంకర్న్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 74 ఏళ్ల థక్సిన్ 2006లో సైనిక తిరుగుబాటు కారణంగా ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. 2008లో రాజకీయ ప్రేరేపిత ఆరోపణలపై జైలు శిక్ష విధించిన కారణంగా థక్సిన్ దేశం నుంచి పారిపోయారు. విదేశాల్లో ఉంటున్న షినవత్ర 15 ఏళ్ల తర్వాత థాయ్‌లాండ్‌కు తిరిగొచ్చారు. ఇటీవల ఆయన థాయ్‌లాండ్ చేరుకోవడంతో పోలీసులు అరెస్టు చేశారు. వివిధ కేసుల్లో ఆయనకు సుప్రీంకోర్టు 8 యేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే థక్సిన్ అనారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శిక్షను ఏడాదికి తగ్గిస్తూ రాజు నిర్ణయం తీసుకున్నట్లు న్యాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# అంతరిక్ష పరిశోధనలో సత్తా చాటుతున్న మహిళా శాస్త్రవేత్తలు




**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలో మహిళా శాస్త్రవేత్తలు ఇటీవల రాణిస్తున్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారత మహిళామణులు కీలక ప్రయోగాల్లో భాగం పంచుకుంటున్నారు. ప్రారంభం నుంచి అంతరిక్ష పరిశోధన సంస్థలో అంచలంచెలుగా మహిళలు ఎదుగుతున్నారు. నాసా వారి అంతరిక్ష యాత్రలో పాలుపంచుకున్న కల్పనాచావ్లా మన భారతీయురాలు కావడం గర్వకారణం. ఆమెతో పాటు గతంలో ఎంతోమంది ఇచ్చిన స్ఫూర్తితో ఇటీవల ఇస్రోలో పనిచేసే వారి సంఖ్య 30 శాతానికి పెరిగింది. అయితే కేవలం కంప్యూటర్ల వద్ద కూర్చొని పనిచేసే వారే కాకుండా కొన్ని ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు నాయకత్వం వహించే స్థాయికి మహిళలు చేరుకున్నారు. శనివారం జరిగిన ఆదిత్య ఎల్1 ప్రాజెక్టుకు డైరెక్టర్‌గా నిగర్‌షాజీ వ్యవహరించారు. ఈమె తమిళనాడులోని శంగోట్టై పట్టణానికి చెందిన వారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అనంతరం ఇస్రోలో చేరి ప్రస్తుతం ఏకంగా సూర్య పరిశోధనలకు ప్రయోగించిన ఆదిత్య ఎల్1కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఎదగడం ఆమె కృషికి తార్కాణం. అసలు చంద్రయాన్-2, చంద్రయాన్-3 ప్రయోగాల్లోనూ మహిళా శాస్త్రవేత్తల పాత్ర చిన్నది కాదు. చంద్రయాన్-2లో వనితా ముత్తయ్య కీలక పాత్ర పోషించారు. ఈమె కూడా తమిళనాడుకు చెందినవారు. చంద్రయాన్-3లో అసోసియేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా చిత్తూరు జిల్లా నగరి మండలం తడుకుపేటకు చెందిన కాళహస్తి కల్పన వ్యవహరించారు. గతంలో జరిగిన ఓషన్ శాట్3 శాటిలైట్ నిర్మాణంలో తేన్‌మొళి సెల్వి కీలక పాత్ర పోషించగా, ఇటీవల భూటాన్ గ్రౌండ్ స్టేషన్‌కి సారథిగా షాద్‌నగర్‌కు చెందిన గొట్టిముక్కల ఉమాదేవి ఎంపికయ్యారు. భారత శాస్త్రవేత్తలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కొన్నేళ్లుగా శ్రమిస్తున్న గగన్‌యాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా డాక్టర్ విఆర్ లలితాంబిక వ్యవహరిస్తున్నారు. ఇది సుదీర్ఘకాలం చేసే పరిశోధన అసలు ఇస్రోలో మొట్టమొదటిగా ఒక మహిళా శాస్త్రవేత్త ప్రాజెక్టు డైరెక్టర్‌గా కొనసాగిన సంఘటన టికె అనురాధతో ప్రారంభమైంది. మొత్తంమీద మహిళలకు ఇటీవల ఇస్రోలో ప్రాధాన్యం పెరిగింది. దీనికి తగ్గట్లే చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేకంగా మహిళా శాస్త్రవేత్తలతో సమావేశమై ముచ్చటించారు. ఇస్రో చేపట్టిన పలు కీలక అంతరిక్ష ప్రయోగాల్లో తమిళ శాస్త్రవేత్తలు ప్రాజెక్టు డైరెక్టర్లుగా వ్యవహరించారు. చంద్రయాన్-1లో మైల్‌సామి అన్నాదొరై, చంద్రయాన్-2కు వనితా ముత్తయ్య, చంద్రయాన్-3 ప్రాజెక్టులో వీరముత్తువేల్, ఆదిత్య ఎల్1 ప్రాజెక్టులో నిగర్‌షాజీలు ప్రాజెక్టు డైరెక్టర్లుగా వ్యవహరించి తమిళనాడులో అంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్తలకు కొదవ లేదని నిరూపించారు.



# సర్టిఫికెట్లపై ఆధార్ నంబర్ వద్దు

## వర్సిటీలకు యుజిసి లేఖ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యుజిసి కీలక నిర్ణయం తీసుకుంది. డిగ్రీలు, ప్రొవిజన్ సర్టిఫికెట్లపై పూర్తి ఆధార్ నంబర్ ముద్రించవద్దని వర్సిటీలకు సూచించింది. వ్యక్తిగత వివరాలు బయటకు వెళ్లే అవకాశముందన్న ఆందోళనలను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వర్సిటీలకు రాసిన లేఖలో పేర్కొంది. ఉడాయ్ నిబంధనల ప్రకారం ఆధార్ నంబర్‌ను కలిగి ఉన్న ఏ సంస్థ కూడా వ్యక్తి పూర్తిఆధార్ నంబర్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ బయటపెట్టరాదు. డిగ్రీలు, ప్రొవిజన్ సర్టిఫికెట్లపై ఆధార్‌నంబర్ ముద్రించటాన్ని అనుమతించం. భారత విశిష్ట ప్రాధికార సంస్థ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలి అనియూజిసి సెక్రెటరీ మనీష్‌జోషి వర్సిటీలకు రాసిన లేఖలో తెలిపారు. డిగ్రీ మార్కుల మెమోలపై పూర్తి ఆధార్ నంబర్ ముద్రిస్తే అడ్మిషన్ వెరిఫికేషన్ సమయంలో సాయపడుతుందని కొన్ని రాష్ట్రప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ఈ సమయంలో యుజిసి ఈ ఆదేశాలను జారీ చేయడం గమనార్హం.

# భార్యను వివస్త్రనుచేసి గ్రామంలో ఊరేగించిన శాడిస్టు కుటుంబం



**జైపూర్, సెప్టెంబరు 1:** పక్కింటియువకుడితో వివాహేతర సంబంధం కలిగి ఉందన్న అనుమానంతో ఏకంగా భార్యను పూర్తిగా వివస్త్రనుచేసి కొడుతూ వీధుల్లో ఊరేగించిన శాడిస్టు భర్త ఉదంతంతో పోలీసులు రంగప్రవేశంచేసి ఆరుగురిని అరెస్టుచేసారు. ప్రతాప్‌ఘర్ జిల్లాలోజరిగిన ఈ సంఘటన కలకం సృష్టించింది. 21 ఏళ్ల గిరిజన యువతికి ముందే పెళ్లి అయింది. ఆమె పక్కింటియువకుడితో సంబంధం ఉందన్న అనుమానం అత్త మామలకు వచ్చింది. ఆమెభర్త అత్తమామలు ఆగ్రహించి మహిళను కిడ్నాప్‌చేసి వారి గ్రామానికి తీసుకొచ్చిచ ఆమెపై దాడిచేసారు. ఆమె ఒంటిపై ఉన్న దుస్తులు తొలగించి వీధుల్లో నగ్నంగా ఊరేగించారు. మహిళ సాయం కోసం అరిచినా సాయంచేసేందుకు ముందుకురాకపోగా ఈ సన్నివేశాన్ని వీడియోతీసి వైరల్‌చేసారు. అందరిముందే మహిళను ఆమె భర్త దుస్తులు విప్పేందుకు ప్రయత్నించడం ఈ విడియోలో కనిపిస్తోంది. మొత్తం పది మందిపై కేసులునమోదుచేసిన పోలీసులు ఆరుబృందాలుగా ఏర్పడి దర్యాప్తుచేసారు. ప్రతాప్‌ఘడ్ ఎస్పీ అమిత్‌కుమార్‌గ్రామంలోనే ఉండి విచారణచేస్తున్నారు. ఈకేసులో ఇప్పటివరకూ నలుగురిని అదుపులోకి తీసుకున్నామని మొత్తం అందరినీ అరెస్టుచేస్తామన్నారు. సీఎం అశోక్‌గెహ్లోత్ ఈఘటనపై తీవ్రంగా స్పందించారు. కుటుంబ కలహాలతో ఒక మహిళను ఆమె భర్త అత్తమామలు వివస్త్రనుచేసిన విడియోకలవరానికి గురిచేస్తోంది. ఎడిజిపిని సంఘటన స్థలానికి పంపించి కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపిని ఆదేశించాం. నీచమైన చర్యకు పాల్పడిన ఇలాంటి వారికి సమాజంలో చోటులేదని వీరిని వీలైనంత త్వరగా కటకటాల వెనక్కినెట్టి విచారణచేస్తామని చెప్పారు.

# ఇండియాకాదు భారత్ అని పిలవండి

## ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ భగవత్ పిలుపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఇండియా ఒక హిందూ దేశమని, అందువల్ల ఇకపై ఇండియా పేరును కాకుండా భారత్ అని పిలుచుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్‌చీఫ్ మోహన్‌భగవత్ తెలిపారు. నాగ్‌పూర్,గౌహతిల్లో జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ భారతీయులందరూ హిందువులేనని అందువల్లనే హిందూ అంటేనే అందరు భారతీయులను స్ఫురింపచేస్తుందని పేర్కొన్నారు. హిందూస్థాన్ అనేది ఒక హిందూ దేశమని అది వాస్తవమని, సిద్ధాంతపరంగా భారతీయులందరూ హిందువులేనని, హిందువులు అంటే భారతీయులని ఆయన పేర్కొన్నారు. భారత్‌లో ఉన్నవారంతా కూడా హిందూ సంస్కృతి, ప్రాచీన హిందూ కుటుంబాలకు చెందినవారేనని, హైందవ భూమిలో జీవిస్తున్నవారేనని ఆయన నాగ్‌పూర్‌లోజరిగిన సభలో వెల్లడించారు. కొందరు ఈ వాస్తవాన్ని అంగీకరించారని, అయితే ఆచరణలో పెట్టడంలేదని, వారి అలవాట్లు, స్వార్థం కోసమే వీటిని ఆచరించడంలేదన్నారు. సంఘ్ సిద్ధాంతాల్లో మాత్రం ఎలాంటి మార్పులుండవని, ప్రపంచం మొత్తం ఒక్కటేవిధంగా ఉంటుందని అన్నారు. ఎవరు అంగీకరించినా అంగీకరించకపోయినా భారత్ హిందూదేశమని అన్నారు. స్వదేశీ కుటుంబ విలువలు, క్రమశిక్షణకు సమిష్టి కృషిజరగాలన్నారు. ఇందుకోసం ప్రజలు ఇండియాకు బదులు భారత్ అన్న పదాన్ని అలవాటుగా మార్చుకోడాలని అన్నారు. భారత్ అనేపదాన్ని ప్రాచీనకాలంనుంచి వినియోగిస్తున్నారన్నారు. ప్రపంచంలోని అన్నిదేశాల్లో భారత్ శక్తివంతమైనదిగా మారిందని, భారత్ లేకుండాప్రపంచం ముందుకు వెళ్లేదిలేదని అన్నారు. ప్రపంచానికి యోగాతో అనుసంధానం అయ్యామని భగవత్ అన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల సంస్కృతి, సాంప్రదాయాలు, కుటుంబ విలువలపై అవగాహన పెంచాలనిసూచించారు.

# న్యాయవ్యవస్థపై వివాదాస్పద వ్యాఖ్యలు

## రాజస్థాన్ సిఎంకు షోకాజ్ నోటీసులు

**జైపూర్, సెప్టెంబరు 2:** న్యాయవ్యవస్థపై రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ చేసిన వ్యాఖ్యలు ఇటీవల వివాదాస్పదమయ్యాయి. ఈ క్రమంలోనే రాజస్థాన్ హైకోర్టు శనివారం సిఎం గెహ్లాట్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో గెహ్లాట్‌పై సుమోటోగా క్రిమినల్ ధిక్కార చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ న్యాయవాది హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై శనివారం విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ, జస్టిస్ అశుతోష్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లోగా జవాబు ఇవ్వాలని సిఎం గెహ్లాట్‌ను ఆదేశించింది. ఇటీవల జైపూర్‌లో మీడియాతో మాట్లాడిన గెహ్లాట్ ఈ రోజుల్లో న్యాయవ్యవస్థలో అవినీతి పెచ్చరిల్లిపోయిందని ఆరోపిస్తూ తీర్పుల విషయంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తాను చెప్పింది వ్యక్తిగత అభిప్రాయంకాదన్నారు.



# మణిపూర్‌లో న్యాయవాది ఇల్లు దగ్ధం

**ఇంపాల్, సెప్టెంబరు 2:** మణిపూర్ హైకోర్టులో కుకనఈ జో తెగకు సంబంధించి వాదిస్తున్న మైయిటీ న్యాయవాది ఇంటిని దుండగులు తగులబెట్టారు. న్యాయవాది సోరైషామ్ చిత్తరంజన్ ఇంటిని పూర్తిగా దుండగులు తగులబెట్టినట్లు అధికారులు తెలిపారు. ఆయనతోపాటు మరో ఇద్దరు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయడంవల్లనే దుండగులు ఆగ్రహించి ఇంటిని తగులబెట్టారని తెలుస్తోంది. కుకీజో విద్యావేత్త ప్రొఫెసర్ ఖామ్‌ఖాన్‌సువాన్ హాసింగ్ తరపున వాదించేందుకు ఉపసంహరించుకుంటున్నట్లు పిటిషన్ దాఖలుచేయడంతో ఆగ్రహావేశాలతో ఆగంతకులు రగిలిపోయారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గుణేశ్వర్ శర్మ వారి విజ్ఞప్తిని ఆమోదించారు. ఈ విద్యావేత్తపై క్రిమినల్‌కేసులు నమోదయ్యాయి. మణిపూర్‌లో హింసపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఆధారంగా కేసులు నమోదుచేసారు. హైకోర్టులోని కొందరు న్యాయవాదులు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది ఆనంద్‌గ్రోవర్ ఈకేసును పర్యవేక్షిస్తున్నారని, న్యాయవాది చిత్తరంజన్‌పాత్ర ఈకేసులో అతితక్కువ మాత్రమేనని వెల్లడించారు. ఐటిఎల్ఎఫ్ ఈ సంఘటనపట్ల తీవ్ర నిరసన వ్యక్తంచేసింది. హాసింగ్‌తరపున వాదించే న్యాయవాదులందరికీ హెచ్చరికలు అందుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. మైయిటీ రాడికల్స్‌నుంచి విపరీతమైన బెదిరింపులు రావడంతో ఇద్దరు న్యాయవాదులు జింగో , సిహెచ్ విక్టర్, చిత్తరంజన్‌లు తాము ఉపసంహరించుకుంటున్నట్లు పిటిషన్ దాఖలుచేసారు.

# బాలాసోర్ ప్రమాదంలో ముగ్గురు అధికారులపై సిబిఐ ఛార్జిషీట్

**బాలాసోర్, సెప్టెంబరు 2:** ఒడిశాలోని బహనాగ బజార్‌స్టేషన్‌వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో సిబిఐ అరెస్టుచేసిన ముగ్గురు అధికారులపైనా ఛార్జిషీటు దాఖలుచేసింది. ఐపిసి 304, సెక్షన్ 34 రెడ్‌విత్ 201, రైల్వే చట్టం 153 ప్రకారం కేసులునమోదుచేసి అభియోగపత్రం దాఖలుచేసింది. హత్యచేయాలన్న ఉద్దేశ్యం లేకపోయినా నిర్లక్ష్యపూరిత నేరం, సాక్ష్యం తారుమారుకు ప్రయత్నించారని వీరిపై అభియోగాలున్నాయి. ఈ ఏడాది జూన్‌లోనే ఈ ప్రమాదంజరిగింది. సుమారు 300 మందికిపైగా చనిపోగా 1200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. రైల్వేలోని ముగ్గురు అధికారులనున సిబిఐ అరెస్టుచేసింది. సెక్షన్ విభాగం సీనియర్ ఇంజనీర్ అరుణ్‌కుమార్ మహంతా, సెక్షన్ ఇంజనీర్ అమీర్‌ఖాండ్, టెక్నీషియన్ పప్పుకుమార్‌లను అరెస్టులుచేసింది. ప్రమాదం జరిగిన జూన్ నెలలోనే మూడురోజుల తర్వాత సిబిఐ ఈకేసు దర్యాప్తును చేపట్టింది. ప్రస్తుతం వీరంతా జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. సిబిఐ తన దర్యాప్తులో లెవెల్‌క్రాసింగ్ గేట్ 94 వద్ద మరమ్మతులు బహనగ బజార్‌వద్ద మహంతా పర్యవేక్షణలో జరిగాయని, ట్రాక్ టెస్టింగ్‌కు బాధ్యత మహంతాదేనని సిబిఐ వాదించింది. ఓవర్‌హాల్, మార్పులు, మరమ్మతులు చేయడం, సిగ్నల్, ఇంటర్‌లాకింగ్ వ్యవస్థల ఏర్పాటు, మరమ్మతులు, సర్దుబాట్లు మొత్తం అన్నింటికీ మహంతా బాధ్యులని తేల్చారు. అయితే అధీకృత ప్రణాళికతో చేయలేదని సిబిఐ ఆరోపించింది. కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ రవాణా గూడ్సురైలును బహనాగ బజార్‌స్టేషన్‌లో ఢీకొనడంద్వారా ఈ ప్రమాదం సంభవించింది. పట్టాలు తప్పిన కోచ్‌లు కొన్ని సమీప ట్రాక్‌లపై పడటంతో



అటుగా వస్తున్న యశ్వంతపూర్ హైరా ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో ప్రమాద తీవ్రత మరింతపెరిగింది. సిగ్నలింగ్ సర్క్యూట్ ఆల్టరేషన్ వ్యవస్థలో కొన్ని లోపాలవల్లనే ఈప్రమాదం జరిగిందని గూంటీ స్టేషన్‌వద్ద ఉత్తర సిగ్నల్ వ్యవస్థలో లోపాలున ఎలకొన్నట్లు గుర్తించింది. దీనివల్లనే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లోకి వచ్చి గూడ్స్‌రైలును ఢీకొట్టినట్లు వెల్లడించారు.

# జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్యుత్ కోతలు

## సొంత నియోజకవర్గంలోనే రైతుల ఆందోళన

## మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



**అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జగన్ మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోనే రైతులు ఆందోళన చేస్తున్నారని రాష్ట్రానికి ఆయన ఏమి పాలన అందిస్తారని జగన్‌మోహన్‌రెడ్డి అసమర్ధనాయకుడని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాయలసీమలో కరెంటు కోతలు ఎక్కువ అయ్యాయని కరెంటు కోతలతో పంటలు ఎండిపోతుంటే జగన్‌మోహన్‌రెడ్డి ఏ మాత్రం పట్టించుకోలేదని, రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారు. రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత జగన్‌మోహన్‌రెడ్డికి లేదన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వంలో రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వడంతోపాటు పరిశ్రమలకు, గృహాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడం జరిగిందన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో విద్యుత్‌చార్జీలు విపరీతంగా పెంచేశారన్నారు. 2014 నుంచి 2019 వరకు 14605 మెగావాట్ల విద్యుత్ అదనపు ఉత్పత్తి ఉంటే జగన్ ప్రభుత్వంలో 910 మెగా వాట్ల అదనపు విద్యుత్ ఉందని అయితే ఈ ప్రభుత్వంలో ఎన్ని మెగా వాట్ల విద్యుత్‌ఉత్పత్తి పడిపోయిందో అర్థమవుతుందన్నారు. రాయదుర్గం, పుట్టపర్తి, ఉరవకొండ జిల్లా వ్యాప్తంగా కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటూ స్వచ్ఛందంగా రైతులు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నాలు చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అసమర్థనాయకుడని అవినీతిపరుడని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 9 గంటల విద్యుత్ సరఫరా చేయకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ఈ నెల 5, 6, 7 తేదీలలో చంద్రబాబు అనంత పర్యటన :** ఈ నెల 5, 6, 7 తేదీలలో మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనంతపురం జిల్లా పర్యటిస్తున్నట్లు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

శనివారం అనంతపురం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదిన రాయదుర్గంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6వ తేదిన ఉరవకొండ ఏడవ తేదిన గుంతకల్లు ఎనిమిదో తేదిన నంద్యాల 9వ తేదిన శ్రీశైలం నియోకవర్గాల్లో చంద్రబాబు నాయుడు పర్యటిస్తున్నట్లు తెలిపారు.

# 1200 గ్రాముల వెండి హస్తాలు పాదాలు బహూకరణ

## దుర్గమ్మ సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ - 8న శ్రావణ వరలక్ష్మి వ్రతాలు - 4న హుండీల లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో కొలువైన దుర్గమ్మకు అలంకరణార్థం గుంటూరుకు చెందిన దవులూరి వెంకట మనోజ్ కుటుంబ సభ్యులతో కలిసి 1200 గ్రాముల బరువుగల వెండి హస్తాలు-2, పాదాలు-2 ఆలయాధికారులకు అందజేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందజేశారు.



**- శ్రావణ వరలక్ష్మి వ్రతాలు :**
ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా సెప్టెంబరు 8న ఆర్జిత మరియు ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించుటకు నిర్ణయించడమైనది. మహారాజ మండపం, 6వ అంతస్తులో నిర్వహించే వరలక్ష్మి వ్రతములో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించే ఆర్జిత సేవకు రూ.1500/లు రుసుము నిర్ణయించడమైనది. ఆర్జిత సేవలో పాల్గొన్న భక్తులను రూ.300/-లు దర్శనమునకు అనుమతిస్తారు. ఆర్జిత సేవ ఉభయ దాతలకు 150 గ్రాముల కుంకుమ, శేషవస్త్రము-1, రవిక-1, పెద్ద లడ్డు-1, పూర్ణాలు-2, గాజులు-6, పులిహోర-200 గ్రాముల అందజేయబడును. ఉదయం 9.30 నుండి 11.30 వరకు నిర్వహించే ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతానికి 500 మందికి ఉభయదాతల ప్రసాదంగా కుంకుమ 150 గ్రాములు, గాజులు-6, పూర్ణాలు-2 అందజేయబడతాయి. ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొనువారు సెప్టెంబరు 3 నుండి 5 వరకు దేవస్థానంలో టోల్ ఫ్రీ కేంద్రంలో ఆధార్ కార్డుతో వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెనని ఆలయ ఇవో దర్భముళ్ళ భ్రమరాంబ తెలిపారు.

**-4న హుండీల లెక్కింపులు :**
ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో మహారాజ మండపం 6వ అంతస్థులో సోమవారం ఆలయ అధికారులు, పాలక మండలి, బ్యాంకు అధికారులు, రక్షక సిబ్బంది సమక్షములో హుండీ లెక్కింపులు నిర్వహిస్తారు.

**- నిత్యాన్నదాన విరాళాలు :**
ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకమునకు విజయవాడ కామకోటినగర్‌కు చెందిన హరనాధ్, ప్రభావతి కుటుంబ సభ్యులతో సహా రూ.1,00,116/-లు విరాళాన్ని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వీరితో పాటు ట్రస్టు బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య పాల్గొన్నారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందజేశారు.

**- శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంలో ప్రముఖులు :**
ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు పాండి లెఫ్టినెంట్ గవర్నర్ డా.తమిళిసై సుందరరాజన్ రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందజేశారు.

# మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అంకితభవంతో కృషిచేశారని, పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని, ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆకస్మిక మరణం ఇప్పటికీ ఓ చేదు జ్ఞాపకంగా మిగిలిపోయిందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. దివంగత సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి వేడుకలను శనివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణం, మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల పరిధిలో వైఎస్‌ఆర్ వర్ధంతి వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమాలు కొనసాగించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉదయభాను బైక్‌ర్యాలీలో పాల్గొని వైఎస్ విగ్రహాలకు పూలమాలలు అలంకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ డాక్టర్ వైఎస్‌ఆర్ ప్రవేశపెట్టినన్ని సంక్షేమకర అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని, ప్రజల గుండెల్లో నిలిచివున్నారని అన్నారు. రాజన్న అంటే ఒక ఆత్మీయ పలకరింపు అంతకు మించి ఓ పెద్ద దిక్కు అన్నారు. మనిషి ఆనందంగా ఉండాలంటే ఆరోగ్యం బాగుండాలని, ఉన్నతంగా బతకాలంటే చదువు ప్రధానమని పేదలు కూడా ఆనందంగా బతకాలని, ఉన్నతంగా జీవించాలని తరచూ వైఎస్‌ఆర్ అనేవారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆలోచనల నుండి పుట్టినవే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాలన్నారు. దేశ చరిత్రలో సంక్షేమాన్ని సరికొత్తగా నిర్వచించి ప్రజల అవసరాలే పాలనకు ప్రధానాంశం కావాలని చాటిచెప్పిన మహానుభావుడన్నారు. పేదరికాన్ని చదువుతో పారద్రోలాలని, ఏఒక్కరూ ఉన్నత చదువులకు దూరం కాకూడదనే లక్ష్యంతోనే ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని రూపకల్పన చేశారని శ్లాఘించారు. పట్టణంలోని కాకానినగర్ రావూస్ స్కూలు సమీపంలోని వైఎస్ విగ్రహం నుండి విలియంపేట, చెర్వుబజార్, ఆటోస్టాండ్, బైపాస్‌రోడ్‌లోని వైఎస్ సర్కిల్, బలుసుపాడు కూడలి, క్రిష్టియన్‌పేట, కోదాడరోడ్‌లోని ఇందు హోటల్ సమీపంలోని వైఎస్ విగ్రహాలకు పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు.


వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు.

## ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ అధ్యక్షుడిగా నటుడు మాధవన్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) అధ్యక్షునిగా బాలీవుడ్ నటుడు ఆర్ మాధవన్ నియ మితులయ్యారు. అంతేకాకుండా ఇనిస్టిట్యూట్ పాలకమం డలి (గవర్నింగ్ కౌన్సిల్) చైర్‌పర్సన్‌గాకూడా వ్యవహరిం చనున్నారు. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టి ట్యూట్ లో 12మంది నామినీలుఉన్నారు. వారిలో 8మంది పర్సన్స్ ఆఫ్ ఎమినెన్స్ కేటగిరీ కింద నామినేట్ కాగా, 4 గురు ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ పూర్వ విద్యార్థులు. ఈ మేరకు కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రి త్వశాఖ మాధవన్‌ను నామినేట్ చేస్తూ నిర్ణయించింది. దీనికి సంబంధించి శనివారం ఉత్తర్వులు విడుదల చేసింది. మాజీ ప్రెసిడెంట్ డైరక్టర్ శేఖర్‌కపూర్ పదవీ కాలం ఈ ఏడాది మార్చి 3వ తేదీతో ముగిసింది. అప్పటి నుండి ఈ పదవి ఖాళీగా ఉండిపోయింది. కాగా మాధవన్ యొక్క రాకెట్రీ ది నంబి ఎఫెక్ట్ 2021 సంవత్సరానికి ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో జాతీయ అవార్డును గెలుచుకున్న కొద్దిరోజుల తర్వాత ఈ నియామకం జరగడం విశేషం. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా మాధవన్ నియమితులైన నేపధ్యంలో ఆయనకు కేంద్ర సమాచార మరియు ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఒక ప్రకటనలో అభినందనలు తెలియ చేశారు.


వైయస్ వర్ధంతి సభలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు,చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

# సంక్షేమ పథకాలతో ఆకట్టుకున్నారు

# ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచారు

## వైఎస్‌ఆర్ వర్ధంతి సభలో ధర్మకర్తల మండలి చైర్మన్ తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** నాడు తండ్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి నిరుపేదలు, ఉద్యోగుల పాలిట దేవుడుగా పరిపాలించగా నేడు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి కోరకనే వరాలిచ్చే దేవుడుగా జనం హృదయాల్లో శాశ్వత స్థానం సాధించారని ఈ ప్రేమానురాగాల ప్రజల గుండెల్లోంచి మరో పాతికేళ్ల చిరస్థాయిగా ఉంటాయని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శనివారం శ్రీకాళహస్తిలోని పలు చోట్ల డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అర్బన్ పోలీసు స్టేషన్ సర్కిల్ వద్ద డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వర్ధంతి కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వ హించారు. అలాగే ఇట్టే ఆకట్టుకునే రీతిలో పూల ముస్తాబులు చేసారు. ప్రజల నుద్దేశించి అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ పూజించే దేవుడు మన స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడటం కోసం చివరి శ్వాస వరకు పని చేసిన మహానేత ఆయన అన్నారు. అయన వారసుడు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో తండ్రికి మించిన తనయుడు అని పించుకున్నారని ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పని చేస్తున్నారని వివరించారు. డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలన నిరుపమానం అన్నారు. జన హృదయ నేత బిడ్డగా డాక్టర్ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన ఆశయాలకు ఊపిరి పోస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల సంక్షేమ ప్రదాతగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి అని కొనియాడారు.

అలాగే పలు చోట్ల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. ప్రతి కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో పాలకమండలి సభ్యులు సాధన మునస్వామి, జయశ్యాం రాయల్, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, పవన్, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, చంద్రరాజు, సిరాజ్ బాషా, గోరా, తదితరులు పాల్గొన్నారు.



# వాహనం ఢీకొని 25 గొర్రెలు మృతి

**గోపాలపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో 25 గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన గోపాలపురం శివారు పొగాకు బోర్డు వద్ద జరిగింది. గోపాలపురానికి చెందిన గండం శ్రీను అనే వ్యక్తి గొర్రెలు మేపుకుంటూ జీవిస్తుంటాడు. శనివారం పొలాల్లో ఆ గొర్రెల మందను మేపుకొని తిరిగి నివాసానికి తరలిస్తు ండగా దేవరపల్లి వైపు నుంచి గోపాలపురం వైపుకు వస్తున్న గుర్తు తెలియని ఇన్నోవా కారు అతి వేగంగా వెనుక నుండి వచ్చి ఢీకొట్టడంతో 25 గొర్రెలు అక్కడికక్కడే చనిపోయినట్లు గొర్రెల కాపరి శ్రీను లబోదిబోమంటున్నాడు. అయితే ఆ ఢీకొట్టిన వ్యక్తి తప్పించుకునే ప్రయత్నంలో ఆగకుండా కారుతో పరారీ అయ్యాడని గొర్రెల యజమాని విలపిస్తూ చెప్తున్నాడు. చనిపోయిన గొర్రెల విలువ సుమారు రూ. 4లక్షల 50వేలు ఉంటుందని తెలిపాడు.

# కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఎంటిఎస్ అమలుపై సందిగ్ధత

## ప్రభుత్వం తమపై పక్షపాతం చూపిస్తున్నదంటున్న అధ్యాపకులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు2, ప్రభాతవార్త:** వర్సిటీల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులకు మినిమం టైమ్ స్కేల్ (ఎంటిఎస్) అమలుపై సందిగ్ధత నెలకొంది. వైఎస్‌ఆర్‌సిపి అధినేతగా జగన్మోహన్ రెడ్డి 2018లో చేపట్టిన పాదయాత్ర సందర్భంలో ఆయన్ను కలిసిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఎంటిఎస్ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వర్సిటీ నిబంధనల మేరకు సాధ్యమైనంత ఎక్కువ మందికి బెనిఫిట్ కలిగేలా కాంట్రాక్ట్ నుంచి రెగ్యులర్ చేసే వీలును పరిశీలిస్తామని కూడా వారితో చెప్పిన దాఖలాలు ఉన్నాయి. అయితే ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొంత కాలానికి డిగ్రీ లెక్చరర్ (డి.ఎల్) లకు, ఇంటర్మీడియేట్ (జె.ఎల్) లెక్చరర్లకు పాలిటెక్నిక్, మోడల్ స్కూల్ లెక్చరర్లకు ఎంటిఎస్ అమలు చేశారు. యూనివర్సిటీలకు వచ్చే సరికి రెగ్యులర్ మాట అలా ఉంచితే కనీసం ఎంటిఎస్ కూడా అమలుకావడంలేదు. అన్ని శాఖల్లో పనిచేసే అధ్యాపకులకు ఇచ్చిన ఎంటిఎస్ యూనివర్సిటీలకు ఇవ్వకపోవడంతో అక్కడి అధ్యాపకుల్లో నిరాశ నెలకొంది. ప్రభుత్వం తమపై పక్షపాతం చూపిస్తుందనే భావనను వాళ్ళు వెళ్ళడిస్తున్నారు.

**ఎంటిఎస్ కోసం ఎదురుచూపులు**
రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల్లో పనిచేసే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఎంటిఎస్ అమలుకు సంబంధించిన సమీక్ష నిర్వహించేందుకు ఆగస్టు 6వ తేదీన ఒక నోట్ ప్రభుత్వం నుంచి ఉన్నత విద్యామండలికి చేరింది. అందులో ఏఎన్‌యు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (కాంట్రాక్ట్), ఆంధ్రప్రదేశ్ స్టేట్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, జెఎన్‌టియుకె కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్‌లు ఇచ్చిన వినతిపత్రాల్లోని ఎంటిఎస్ అమలు, ఇతర కొన్ని డిమాండ్‌లపై సమీక్ష చేయాలని ఉంది. అయితే దానిపై ఉన్నత విద్యామండలి ఏ నిర్ణయం తీసుకుందో తెలియాల్సి ఉంది. రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేయనుండగా ఎంటిఎస్‌పై వెనక్కితగ్గారా అనేది తెలియాల్సి ఉంది.

**నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం**
వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టుల భర్తీపై ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ద్విసభ్య కమిటీని నియమించిన ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్‌కు సంబంధించి డ్రాఫ్ట్ సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆకమిటీ ఇచ్చే నివేదికను పరిగణలోకి తీసుకుని నోటిఫికేషన్ జారీచేయనుంది.

**ఆందోళనలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు**
వర్సిటీల్లో రెగ్యులర్ విధానంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ చేపట్టనుండగా ప్రస్తుతం వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అడహక్ టీచర్లు, టీచింగ్ అసిస్టెంట్‌లు ఆందోళన చెందుతున్నారు. గతంలో మాదిరిగా నోటిఫికేషన్ ఇచ్చి నేరుగా భర్తీ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఉన్నత విద్యామండలి మాత్రం ఏపిపిఎస్‌సి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. కొద్ది రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నత విద్యామండలి వద్ద ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి వారి వేదనను వినిపించారు. ఆయన స్పందిస్తూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు తగున్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు పలువురు పేర్కొన్నారు. ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగానైనా ప్రభుత్వం తమకు తీపి కబురుచెప్తుందా అనే ఆశతో కాంట్రాక్ట్ అసిస్టెంట్‌లు ఎదురుచూస్తున్నారు.

# ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షల బీమా కల్పిస్తాం

## యువగళంలో నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష చేపట్టిన యువగళం పాదయాత్ర 202వ రోజు గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జి మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నల్ల జర్ల మండ లంలోని ప్రకాశరావుపాలెం నుండి ఆవపాడు సింగరాజుపాలెం మీదుగా ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. పాదయాత్ర సందర్భంగా కవులూరులో సత్యసాయి వాటర్ వర్కర్స్ యూనియన్ కార్మికులు లోకేష్‌ను కలిసి తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని వివిధ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా చీపురుగూడెంలో విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు తమకు విద్యుత్ సంస్థ నుండి నేరుగా జీతాలు అందేలా చూడాలని తమ సమస్యలను లోకేష్‌కు వివరించారు. నల్లజర్లలో కల్లుగీత కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రమాదకరమైన వృత్తి చేస్తున్నా నిత్యం ప్రమాదాలు పాలు అవుతున్నా జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భీమా అ ందడం లేదని తమ ప్రభుత్వ హయాంలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5లక్షల రూపాయలు భీమా సౌకర్యం ఉండేదని ఎవరూ అధైర్య పడవద్దని మీ కష్టాలు తొందరలోనే తీరతాయని చంద్రన్న భీమా పథకాన్ని తిరిగి అమలు చేస్తామని భీమా సౌకర్యం రూ.10లక్షలకు చేస్తామని భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు వేట విరామం సమయంలో సహాయం అందించామో అలాగే కల్లు గీత కార్మికులకు పని లేని సమయంలో సహాయం అందించే ఆలోచన చేస్తున్నామన్నారు. పార్టీలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. చీపురుగూడెంలో యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న సమయంలో నీళ్లు నిలిచి దమ్మును తలపిస్తూ అధ్వాన్నంగా ఉన్న రోడ్డుపై వరి నాట్లు వేశారు. నల్లజర్ల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ద్వారకా తిరుమల శ్రీ విఘ్నేశ్వర లారీ ఓనర్స్ అసోషియేషన్ ప్రతినిధులు లోకేష్‌ను కలిసి టిడిపి పాలనలో గ్రీన్ ట్యాక్స్ రూ.200 ఉండేదని నేడు రూ.16,780 చేశారన్నారు. గతంలో క్వార్టర్ ట్యాక్స్ రూ.6,050 ఉంటే నేడు రూ.9,300లకు పెంచారని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు న్యాయం చేయాలని కోరారు. ప్రకాశరావుపాలెంలో తనను కలిసిన జి.కొత్తపల్లి దళితులను ఉద్దేశించి మాట్లాడుతూ పేద ప్రజల భూములను లాక్కోవాలని చూడటం సిగ్గుచేటని వైసిపి అధికారంలోకి వచ్చాక 12వేల ఎకరాల దళితుల భూమిని లాక్కుందని వైసిపి నాయకుల ఆగడాలకు అంతు లేకుండా పోతుందన్నారు.



# వర్షంతో భారత్ పాక్ మ్యాచ్ రద్దు

## చెరొక పాయింట్ కేటాయింపు: సూపర్‌ఫోర్‌కు పాక్

**పల్లెకెలె(శ్రీలంక):** వర్షం కారణంగా ఆసియాకప్‌లో భారత్ పాక్ జట్లమధ్య జరిగిన మ్యాచ్ రద్దయింది. దీనితో ఇరుజట్లు చెరొక పాయింట్ పంచుకున్నాయి. మ్యాచ్ ఆరంభంనుంచి వరుణుడు ఆటంకం కలిగిస్తూనే ఉన్నాడు. తొలుతభారత ఇన్నింగ్స్‌కు వర్షం రెండుసార్లు అంతరాయం కలిగించింది. మొత్తంగా టీమిండియా 48.5 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత మళ్లీ వర్షం ప్రారంభం అయింది. దీనితో మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచగా ఆటగాళ్లు డగౌట్‌కే పరిమితం అయ్యారు. వర్షం తగ్గడంతో మ్యాచ్‌నిర్వహణకు మైదానాన్ని సిద్ధంచేసారు. ఆటగాళ్లగ్రౌండ్‌లోకిప్రవేశిస్తుండగా మళ్లీ వర్షం ప్రారంభం అయింది. దీనితో ఆటగాళ్లు డగౌట్‌లోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలో వర్షంమరింత పెద్దది అయింది. మైదానం మొత్తం తడిసి ముద్దయిపోయింది. దీనితో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. తొలిమ్యాచ్‌లో నేపాల్‌పై విజయం ఈ మ్యాచ్‌లో ఒక పాయింట్‌తోకలిపి మూడు పాయింట్లు దక్కించుకున్న పాకిస్థాన్ సూపర్‌ఫోర్‌కువెళ్లింది. భారత్ తన తదుపరి మ్యాచ్ నేపాల్‌తో ఈనెల 4వ తేదీ ఆడుతుంది. ఆమ్యాచ్‌కూడా వర్షం కారణంగా రద్దయినా టీమిండియా కూడా సూపర్‌ఫోర్‌కు చేరుతుంది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ బ్యాటింగ్‌లో 266 పరుగులుసాధించింది. హార్దిక్‌పాండ్యా 90 బంతుల్లో 87 పరుగులుచేసాడు. ఏడుఫోర్లు, ఒక సిక్స్ కూడా సాధించాడు. ఇషాన్‌కిషన్ 81 బంతుల్లో 82 పరుగులుచేసాడు. తొమ్మిది ఫోర్లు రెండు సిక్స్‌లు సాధించి టీమిండియా పరువు నిలిపారు. వీరిద్దరూ రాణించడంతో భారత్ 50 ఓవర్లలో 48.5 ఓవర్లకుగాను 266 పరుగులుచేసింది. పాక్ బౌలర్లలో షాహీన్ ఆఫ్రిది నాలుగు వికెట్లతో మెరిసాడు. హ్యారిస్‌రవూఫ్ మూడు వికెట్లు తీసాడు. భారత్ జట్టును ఒక విధంగా పాకిస్తాన్ పేసర్లు హడలెత్తించారు. షాహీన్‌ఆఫ్రిది నిప్పులు చెరిగే బంతులతో ఉక్కిరిబిక్కిరిచేసాడు. దాంతో 11 వ బంతికి శుభ్‌మన్‌గిల్ పరుగుల ఖాతా తెరిచాడు. మధ్యలో వర్షం అంతరాయం కలిగించింది. మళ్లీ మ్యాచ్‌ప్రారంభం కాగా రోహిత్‌శర్మను 11 పరుగులవద్ద ఔట్‌చేసాడు. కాసేపటికే విరాట్‌కోహ్లీకూడా షాహీన్ బంతికే ఔట్ అయ్యాడు. దాంతో 66 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈదశలో ఇషాన్‌కిషన్, హార్దిక్ పాండ్యాలు జట్టును ఆదుకున్నారు. దాంతోభారత స్కోరు బోర్డురన్‌రేట్ ఐదుకు తగ్గకుండా వెళ్లింది. సింగిల్స్‌కు ప్రాధాన్యతనిస్తూనే వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. ముఖ్యంగా పాక్ స్పిన్నర్లపై ఎదురుదాడికి దిగారు.
ఈ క్రమంలోనే ఇద్దరూ అర్థసెంచరీలు సాధించారు. సెంచరీకి చేరువగా వస్తున్న ఇషాన్‌కిషన్ భారీ షాట్‌యత్నించి క్యాచౌట్ అయ్యాడు.

# లండన్ బయలుదేరి వెళ్లిన సిఎం జగన్

## పర్యటన వ్యక్తిగతం, 11రోజుల పాటు లండన్‌లోనే సిఎం

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్, తన సతీమణితో కలిసి శనివారం రాత్రి తొమ్మిది గంటల తరువాత విజయవాడ నుంచి లండన్ ప్రయాణమయ్యారు. లండన్‌లో ఆయన ఈ నెల 11వరకు ఉంటారు. 12వ తేది మధ్యాహ్నం విజయవాడ శివారుల్లోని తాడేపల్లిలోని నివాస గృహానికి చేరుకుంటారు. ఆయన ప్రత్యేక విమానంలో లండన్ తన భారతీ కలిసి లండన్ వెళ్ళారు. ఆయన అక్కడ చదువుకుంటున్న తన కుమార్తెతో పూర్తిగా 10 రోజులు గడపుతారు. ఆయన పర్యటన వివరాలను గోప్యంగా ఉంచుతారు. ఆయన విదేశీపర్యటన కోసం ఇటీవలే హైదారాబాద్ సిబిఐ కోర్టు అనుమతినిచ్చింది. సీఎం పర్యటన పూర్తి వ్యక్తిగత కావడంతో ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో శనివారం రాత్రి 10గంటల పర్యటనపై సందిగ్దత నెలకుంది. అయితే అప్పటికే ఆయన లండన్ బయలు దేరినట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. లండన్ వెళ్తున్న సీఎం జగన్ దంపతులకు మంత్రులు తానేటి వనిత, జోగి రమేష్, ప్రభుత్వ సీఎస్ కె.జవహర్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావు వీడ్కోలు తెలిపారు. ఇదే సందర్భంలో వైకాంగ్రెస్ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి అధికారిక పర్యటనపై విదేశాలకు బయలుదేరారు. ఆయనకు సీబీఐ కోర్టు ఇటీవలన అనుమతినిచ్చింది. విదేశాల్లో విద్యాంశాలపై ఆయా దేశాల్లో విజయసాయిరెడ్డి విశ్వవిద్యాల యాలతో సంప్రదింపులు జరుపుతారు.

## పాఠశాల విద్యలో 54 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. అందులో భాగంగా పాఠశాల విద్యలో మొత్తం 54 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. వారిలో గెజిటెడ్ హెడ్మాష్టర్స్, స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్‌తోపాటు, ప్రత్యేక కేటగిరిలో కలిపి మొత్తం 54 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. వారికి ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం రోజున అవార్డుతోపాటు నగదు బహుమతిని ప్రధానం చేయనున్నారు.



డబుల్ ఇల్లు లబ్దిదారులకు ఇంటిపట్టాను అందచేస్తున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు

# బిఆర్ఎస్ చేతల ప్రభుత్వం

## రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని కార్యక్రమాలను అమలు చేసి చూపిందని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో మొదటి విడతగా 3500 ఇండ్లను స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఇండ్లలో గృహ ప్రవేశం చేసి లబ్దిదారులకు ఇంటి సర్టిఫికెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 9వేల కోట్ల రూపాయలతో హైదరాబాద్‌లో 1 లక్ష డబుల్ ఇండ్లు నిర్మించామని పేర్కొన్నారు. లబ్దిదారులకు 2 బిహెచ్‌కే కట్టించిన ప్రభుత్వం భారత దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమే అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లిహిల్స్, కార్వాన్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, గోషామహల్ నియోజకవర్గ లబ్దిదారులకు ఒక్కోనియోజకవర్గానికి 5వందల ఇండ్లచొప్పున ఇండ్లపట్టాలను మంత్రి అంద చేశారు. కార్యక్రమంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడ్డి గాంధీ, రాజాసింగ్, దానం నాగేందర్, ప్రకాష్‌గౌడ్, మాగంటి గోపినాథ్, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మల్లెపల్లి లలిత సోమిరెడ్డి వైస్ చైర్మన్ రాములు గౌడ్, కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, జిహెచ్‌ఎంసి అధికారులు,తెల్లాపూర్‌మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఆయా మున్సిపల్ కమిషనర్లు,జిల్లాఅధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలతో కలిసి లబ్దిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

# పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సిఎం ఆశయం: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## బహదూర్‌పల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ప్రారంభం

## ఎమ్మెల్యేలతో కలిసి 1700మంది లబ్దిదారులకు ఇంటిపత్రాలు పంపిణి

**దుండిగల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** పేదలు ఆత్మగౌరవంతో బ్రతకాలన్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశయం మేరకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా అం దజేస్తుం దని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్‌పల్లిలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మాధవరం కృష్ణారావు లతో కలిసి ప్రారంభించి కాలనీలో మొక్కలు నాటారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్‌పల్లిలో రూ,76.50కోట్లతో 900 ఇండ్లు, దొమ్మరపోచం పల్లిలో రూ,140కోట్లతో 1620 ఇండ్లు, గాజులరామారంలో రూ,11కోట్లతో 144 ఇండ్ల సమూదాయాలను నిర్మించారు. ర్యాండోమైజేషన్ పద్దతిలో డ్రా నిర్వహించి సనత్‌నగర్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన 1700మంది లబ్దిదారులకు ఇండ్లను కేటాయిస్తూ లబ్దిదారులకు మంత్రి ఇంటి పత్రాలను పంపిణీ చేశారు. పేద ప్రజల సొంత ఇంటి కల నేరవేర్చాలనే సదుద్దేశ్యంతో జిహెచ్‌ఎంసి పరిధిలో 109 ప్రాంతాల్లో రూ,10వేల కోట్ల రూపాయల వ్యయంతో లక్ష నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇందులో 73 ప్రాంతాల్లో 69,532 ఇండ్ల నిర్మాణం పూర్తవగా మరో 36 ప్రాంతాల్లో 30,468 ఇండ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మొదటి విడతలో జిహెచ్‌ఎంసి పరిధిలోని 8 ప్రాంతాల్లో ఒక్కరోజే నియోజకవర్గానికి 500మంది చొప్పున 11,700 మంది లబ్దిదారులకు ఇండ్లు పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో జిహెచ్ ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రాస్, కలెక్టర్లు అనూదీప్ దూరిశెట్టి, అమోయికుమార్, అడిషినల్ కలెక్టర్ ఆగస్త్యన్, విజయేందర్‌రెడ్డి, హౌసింగ్ సిఇ సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అధికార పార్టీ వారికే కేటాయించారని ఆందోళన:** కాగా అధికార పార్టీకి చెందిన వారికే ఇండ్లను కేటాయించారని ఆరోపిస్తూ దరఖాస్తుదారులు పెద్ద ఎత్తున్న ఆందోళనకు దిగారు. దీంతో మంత్రి కలుగజేసుకొని సముదాయించిన ఆందోళన విరమించలేదు. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. అయితే ప్రతిపక్షపార్టీలు, ప్రభుత్వఆదరణను ఓర్వలేని కొందరూ దుర్మార్గులు, కొన్ని మీడియాసంస్థలు పనిగట్టుకొని రెచ్చగొడుతున్నారని మంత్రిఆగ్రహంవ్యక్తం చేశారు.

**స్థానిక ప్రజాప్రతినిధులు గైర్హాజరు..** ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుల వర్గపోరు మరోసారి డబుల్ బెడ్‌రూమ్‌ల సాక్షిగా వెల్లడైంది. ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, జిహెచ్‌ఎంసి కార్పొరేటర్లు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలారెడ్డి, కార్పొరేటర్లు, దుండిగల్ మున్సిపల్ చైర్మన్ క్రిష్ణవేణి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్లు ఎవరు హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కుత్బుల్లాపూర్ టికెట్ ఎమ్మెల్యే వివేకానంద్‌కు కేటాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికి స్థానిక నేతలు సహాకరించేందుకు ససేమిరా అంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# రామగుండంలో 1,18,335 టన్నుల యూరియా ఉత్పత్తి

## ఫ్యాక్టరీ చీఫ్ జనరల్ మేనేజర్ సుధీర్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ (ఆర్ఎఫ్‌సీఎల్)లో గతనెలలో 1,18,335 టన్నుల యూరియాను ఉత్పత్తి చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను రామగుండం ఎరువులప్లాంట్ చీఫ్ జనరల్ మేనేజర్ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. నీమ్ కోటెడ్ యూరియా ఉత్పత్తి చేసినట్లు చెప్పారు. ఆగస్టు నెలలో ఉత్పత్తి చేసిన యూరియాలో 25,208.55 టన్నులు తెలంగాణకు, 29,208.96 టన్నులు ఆంధ్రప్రదేశ్‌కు, 33,222.06టన్నులు కర్నాటకకు,10,846.35 టన్నులు మహారాష్ట్రకు, 8,177.76టన్నులు చత్తీస్‌గఢ్‌కు, 11,672.10టన్నులు తమిళనాడు రాష్ట్రాలకు యూరియాను సరఫరా చేసినట్లు వివరించారు. కాగా రామగుండం ఎరువుల ప్లాంట్‌లోని యూరియా ఉత్పత్తి జరిగేందుకు కీలకమైన హీట్‌ఎక్స్‌ఛేంజర్ లోట్యూబ్‌జాయింట్ లీకేజీకావడంతో శుక్రవారంనుండి షట్‌డౌన్‌చేసినట్లు వెల్ల డించారు.దీంతో దాదాపువారంరోజులపాటు యూరియాఉత్పత్తి నిలిచిపోతుందన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు మరో డిఎ, త్వరలో పెండింగ్ బకాయిలు కూడా చెల్లింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 8వ విడత కరువు భత్యం (డిఎ) ఇవ్వాలని ఆ సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. అంతేకాకుండా త్వరలోనే పెండింగ్ బకాయిలను కూడా ఉద్యోగులకు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది జనవరి నుండి ఉద్యోగులకు ఇవ్వాల్సి ఉన్న 5 శాతం డిఎను మంజూరు చేస్తున్నట్లు సంస్థ ఎండి సజ్జనర్ తెలిపారు.

# చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్‌ను తనిఖీ చేసిన జిఎం

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జంటనగరాలకు కొత్త ప్రత్యామ్నాయ కోచింగ్ టెర్మినల్ గా అభివృద్ధి చేయబడుతున్న చర్లపల్లి రైల్వే స్టేషన్ శాటిలైట్ టెర్మినల్ పనుల పురోగతిని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌలిక సదుపాయాల పనులు, ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించిన పనుల పురోగతిని జనరల్ మేనేజర్‌కు అధికారులు వివరించారు. జనరల్ మేనేజర్ బృందాన్ని అభినందించి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న స్టేషన్ నూతన భవనాన్ని జీఎం అరుణ్ కుమార్ జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం అరుణ్‌కుమార్ మాట్లాడుతూ జంట నగరాల్లో చర్లపల్లి రైల్వే స్టేషన్ నాలుగో అతిపెద్ద ప్యాసింజర్ టెర్మినల్‌గా అవతరించనుందన్నారు. అభివృద్ధి కోసం రైల్వే బోర్డు రూ.221 కోట్లను సవరించిన అంచనా వ్యయంతో మంజూరు చేసిందన్నారు. ఈ అభివృద్ధి పనులు ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తి కానున్నాయని వెల్లడించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ రెండవ దశ ప్రాజెక్టులో భాగంగా అనేక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ ఏడాది బడ్జెట్‌లో చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధికి రూ. 82 కోట్లను కేటాయించిందన్నారు. చర్లపల్లి పిట్ లైన్ల కోసం ఆల్ వెదర్ కవర్ షెడ్ నిర్మించాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు. జీఎం వెంట చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.నాగ్య, రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, డిఆర్ఎంలు పాల్గొన్నారు.



శనివారం చర్లపల్లి టెర్మినల్ పనులను పరిశీలిస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్

# వర్షాభావంతో నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

## జాతీయ కిసాన్ సెల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కోదండరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:** వర్షాభావంతో రాష్ట్రంలో నష్టపోతున్న రైతాంగాను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని జాతీయ కిసాన్ సెల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కోదండరెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో కోదండరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ వరి, పత్తి పంటలు కాకుండా ఇతర పంటలు వేయమంటేనే రైతులు సాగు చేశారని వర్షాభావం కలగడం వల్ల రైతాంగం ఆగమౌతున్నారని ఆవేదన చెందారు. నల్గొండ మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలో దయనీయంగా వుంది. మేము ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి దేవాలయాల్లో పూజలు చేయమని చెప్పాం అని ఆయన అన్నారు. కెసిఆర్ ఫాంహౌజ్‌కు కెటిఆర్ విదేశాలో విహారయాత్రకు పరిమితమైనారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయమంత్రి వ్యవసాయశాఖ అధికారులు ఎక్కడ వున్నారో తెలియడంలేదని విమర్శించారు. తెలుగురాష్ట్రాల్లో ఒకే రీతిలో వాతావర్ణ పరిస్థితులు వున్నాయని కానీ అక్కడి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రివ్యూచేసి ఎప్పటి కప్పుడు వ్యవసాయం పై ఆరా తీస్తున్నారు. కానీ చంద్రశేఖర్‌రావు రివ్యూచేయడంలేదు ఏమంటే మాట కిసాన్ సర్కార్ అని నినదిస్తాడు అని ఎద్దేవా చేశారు. జులైలో అధిక వర్షాలతో పంట నష్టపోయినా కెసిఆర్ పట్టించుకోలేదని పంటనష్టపరిహారం అందించలేదని ఆరోపించారు. రైతుకు బిఆర్ఎస్‌పాలకుల్లో ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రనష్టం కలుగుతోన్నది రుణామాఫీతో సంబంధంలేకుండా రైతును ఆదుకోవాలని ఆయన కోరారు. కిసాన్‌సెల్ సెల్ ప్రెసిడెంట్ అన్వేషన్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఏమైనా మూడు గంటల కరెంటు కావాలా మూడు పంటలకు నీరు కావాలా అని ప్రశ్నిస్తుంటారు కానీ ప్రాజెక్టులు ఎండిపోతున్నా కృత్రిమవర్షాల కోసం ఆలోచించడంలేదని ఆవేదన చెందారు. గతంలో ఇలాంటి పరిస్థితి వస్తే కృత్రిమ వర్షాల కోసం యాగాలు చేసేవి అనిగుర్తుచేశారు. దక్షిణతెలంగాణ ఎండి పోతుంది. ప్రాజెక్టుల్లో ఎక్కడ నీరు పారుతున్నాయో వెంటనే సమీక్ష చేయాలని ఆయన కోరారు.


## కాంగ్రెస్‌ను విమర్శించడం కాదు..

# కెసిఆర్ ఎస్సీలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** ఎస్సీ,మైనార్టీ ,వృద్ధుల సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్‌ను విమర్శించడం కాదు ముందు కెసిఆర్ దళిత గిరిజనులకు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హితవు చెప్పారు. శనివారం హైదరాబాద్ గాంధీభవన్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ దళిత డిక్లరేషన్‌పై మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శలు చేయడం హాస్యాస్పదం అని అన్నారు. దళితుల సంక్షేమం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అని ఆయన అన్నారు. కెసిఆర్ సర్కార్ దళితులకు మూడెకరాల భూమి అని ఆశచూపారు ఎక్కడ పంచారని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ హయాంలో అసైన్డ్‌భూములు ఇవ్వాలని అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ళుఇచ్చారని కానీ కెసిఆర్ ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారని ప్రశ్నించారు. దళితబంధు అర్హులైన లబ్దిదారులకు కాకుండా మీ పార్టీ ఆశితులకు మాత్రమే పంచుతున్నారని అందులో పారదర్శకత లేనే లేదని ఆవేదన చెందారు. గత మూడేళ్లలో దళితులకు బీసీలకుమైనార్టీలకు మీరు ఇచ్చి ఆర్థిక సహాయంపై శ్వేతపత్రం విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ మొదటి నాలుగు సంవత్సరాల పాలన కల్వకుంట్ల కుటుంబం కోసం కొనసాగించారని ఆఖరు సంవత్సరం ప్రజల కోసం పనిచేశారని ఆయన ఆరోపించారు.ఎన్నికల ముందు హడావిడిగా నోటిఫికేషన్లు పథకాలు ప్రకటిస్తూ వాటిని కూడా లోపభూయిష్ఠంగా నిర్వహిస్తూ అనేక మంది అక్రమార్కులకు అవకాశాలు కల్పిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ ఒక కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. మేం దళితులకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచితే మీకు ఎందుకు ఉలికిపాటు అని జీవన్‌ప్రశ్నించారు. దళిత బంధువును ఏప్రాతిపదికన ఎంపిక చేస్తారో వివరించడంలేదని ఆరోపించారు.

# బయోటెక్నాలజీలో అమెరికాతో పరస్పర సహకారం

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** బయోటెక్నాలజీ రంగంలోని జీనోమ్ ఎడిటింగ్, ఇతర జన్యు సాధానాల వంటి పరిశోధన విషయాలల్లో అమెరికా, తెలంగాణ మధ్య పరస్పర సహకారాలు ఉంటాయని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. వాషింగ్టన్ డీసీలోని ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులతో శనివారంమంత్రితో కూడిన బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వ్యవసాయ ఉత్పత్తుల కోసం కృషి చేయాలన్నారు. వ్యవసాయ అభివృద్ధికి వినూత్న సాంకేతికత ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం అవసరమని చెప్పారు. అంతేకాకుండా నేల నిర్వహణ, దాని ఆరోగ్య సంరక్షణ, మెరుగుదలకు సంబంధించిన విషయాల్లో సహాయ సహకారాలు తీసుకోనున్నట్లు తెలిపారు. అలాగే పశువుల ఆరోగ్య సమస్యలు, పశు పోషణకు సంబంధించిన అంశాలపై అవగాహన చేసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మరింత వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు.

# పంటలకు విద్యుత్ ఇవ్వాలని రైతులచే సబ్‌స్టేషన్ ముట్టడి

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** విద్యుత్‌సరఫరా సక్రమంగా చేయక పోవడంతో వానాకాలం పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. వివిధ ప్రాంతాల్లో గత వారంరోజుల నుండి వ్యవసాయానికి 6గంటలకు మించి విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో ప్రధానంగా పొట్ట దశలో ఉన్న పంటలు ఎండిపోతున్నాయి. దీనికి తగినట్లుగా ఉష్ణోగ్రతలు పెరగడంతో పంట పొలాలు నెర్రెలు తీస్తున్నాయి. విద్యుత్ సరఫరాను సక్రమంగా చేయడంలేదనే విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళదామంటేవారు ఫోన్లను సైతం లిఫ్ట్ చేయకపోవడంతో రైతాంగం లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆదిలాబాద్‌జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని రైతులు సబ్ స్టేషన్‌లో ఆందోళన కార్యక్రమనఖలను నిర్వహించారు. వ్యవసాయానికి పూర్తి స్థాయిలో కరెంటు సరఫరా చేయడం లేదని, కేవలం 6 గంటలకు మించి ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. కాగా దీనిపై స్పందించిన ఎఈ మాట్లాడుతూ పై అధికారుల నుండి వచ్చే ఆదేశాల ప్రకారమే వ్యవసాయ పంటలకు కరెంట్‌ను సరఫరా చేస్తున్నట్లు స్పష్టం చేశారు.అయితే సాంకేతిక సమస్య కారణంగా ఒక్కరోజు మాత్రమేవిద్యుత్‌సరఫరా సక్రమంగా చేయలేక పోయినట్లు తెలిపారు. ప్రణాళిక ప్రకారం విద్యుత్ సరఫరా చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

# 28న మిలాద్ ఉన్ నబీ సెలవు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిలాద్ ఉన్ నబీ రోజైన సెప్టెంబరు 28వ తేదీని సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. ఈ మేరకు శనివారం దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంది. కాగా నెల వంక ఆధారంగా ముస్లిం మత పెద్దలు మహమ్మద్ ప్రవక్త జయంతిని నిర్ణయిస్తారు. ప్రస్తుతానికి ఈ నెల 28వ తేదీని ప్రవక్త జయంతి రోజుగా ప్రకటించినా, నెలవంక ఆధారంగా సెలవు రోజు మారే అవకాశం ఉంటుందని ముస్లిం మత పెద్దలు చెబుతున్నారు. మహమ్మద్ ప్రవక్తను విశ్వ శాంతి కోసం అల్లాహ్ నియమించారని, అందుకే ఆయన జన్మించిన రోజు స్మరించుకుంటూ ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ పండుగను జరుపుకొంటారని పేర్కొంటున్నారు.



శనివారం సింహగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, బాలరాజుగౌడ్, శ్రీశైలం యాదవ్ తదితరులు

# దొరల గడీల పాలనకు అంతిమ ఘడియలు..

## 10న సరూర్‌నగర్ స్టేడియంలో బిసిల సింహగర్జన సభ: జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో దొరల గడీల పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఈనెల 10న సరూర్‌నగర్ స్టేడియంలో బిసిల సింహగర్జన సభ నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడసంఘాల జేఏసీ సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్, యాదవసంఘాల జేఏసీ నేత చిన్నశ్రీశైలం యాదవ్‌తో కలిసి సింహాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాజుల మాట్లాడుతూ ప్రధాన పార్టీలన్నీ బిసిలకు 60టికెట్లు కేటాయించడంతో పాటు బిసిలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామనేలా ఈసింహగర్జన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 10న సరూర్‌నగర్‌లో జరిగే సింహగర్జన సభకు వివిధ పార్టీల్లోని బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కావున రాష్ట్రంలోని బిసిలంతా ఇంటికొక్కరుగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులు కనకాలశ్యాంకురుమ, విద్యార్థిసంఘం అధ్యక్షులు విక్రంగౌడ్, మధుయాదవ్,భాస్కర్‌మేరు, మహిళాఅధ్యక్షురాలుమణిమంజరి తదితరులు పాల్గొన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

# పార్లమెంట్‌లో వర్గీకరణబిల్లు పెట్టి , తమచిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని చెబుతున్న బిజెపి ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణ కోసం ఈనెల 6నుంచి 22వరకు తమ పోరాటాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ తీసుకుంటున్న భవిష్యత్ కార్యాచరణను ఆయన ప్రకటించారు. ఆరో తేదీన రౌండ్‌టేబుల్ సమూవేశం నిర్వహిస్తామని, 7,8 తేదీల్లో అన్ని జిల్లా, మండల స్థాయిల్లో నిరసన దీక్షలు, 18,19 తేదీల్లో ఛలోఢీల్లీ కార్యక్రమంలో భాగంగా జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐదురోజులపాటు జరిగే పార్లమెంట్ సమూవేశాల్లో అనేక బిల్లులు ఆమోదించుకునే అవకాశం ఉందని అందులో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ద కల్పించేందుకు సైతం బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై బిజెపిపార్టీతో పాటు కాంగ్రెస్ తన చిత్తశుద్ధి నిరూపించుకునేందుకు ఇదే చివరి అవకాశం అని మందకృష్ణ పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టాలంటూ 21న ఛలో ఢిల్లీ

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** ఒకే నేషన్,ఒకే ఎలక్షన్‌కు ప్రాధాన్యత నిస్తూనే ఈప్రత్యేక పార్లమెంట్ సమూవేశంలో మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ ఈనెల 21నఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమూవేశానికి కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిసిల నుంచి తిరుగుబాటు రాకముందే డిమాండ్లు నెరవేర్చాలన్నారు. కేంద్రం తెచ్చిన మహిళా బిల్లులో బిసి మహిళలకు ప్రాతినిథ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్థకత ఉండదన్నారు. ఇప్పటికే ఈబిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని లోక్‌సభలో కూడా పెట్టి పూర్తిచేయాలన్నారు. మహిళా బిల్లుగురించి గొంతులు చించుకుని మాట్లాడే పార్టీలు బిసి మహిళలు గురించి, వారికి జరుగుతున్న అన్యాయం, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వచ్చే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలోన్ల బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు 50శాతం టికెట్లు ఇవ్వాలని లేదంటే ఆయా పార్టీల బరతం పడతామని కృష్ణయ్య హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాల్వాయి శ్రీనివాస్, నీలం వెంకటేష్, నందగోపాల్, వేముల రామకృష్ణ, సతీష్,మధు, రాందేవ్, రవమేష్,సుశ్మిత, మేఘనా, శివ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

## కొత్తదారులు వెతుక్కుంటున్న స్మగ్లర్లు

## వేటాడి పట్టుకుంటున్న రాచకొండ పోలీసులు






నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సిపి చౌహాన్, గంజాయిని స్వాధీనం చేసుకున్న రాచకొండ పోలీసులు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** సులువుగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 45 లక్షల రూపాయిల విలువగల 200 కిలోల గంజాయితో పాటు కారు, నగదును ఎల్‌బినగర్ ఎస్ఓటి పోలీసులు, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సంయుక్తంగా పాల్గొని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను ఎల్‌బినగర్‌లోని సిపి క్యాంపు కార్యాలయంలో రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రాజస్థాన్‌లోని బకవీర్‌కు చెందిన రాకేష్ చౌహాన్, పవన్, ఫతేపూర్‌కు చెందిన భజరంగ్ సింగ్, వాగౌర్‌కు చెందిన సమీర్‌రాంలు కలిసి ఒక ముఠాగ ఏర్పడ్డారు. కాగా రాకేష్ చౌహాన్ గతంలో ఇదే గంజాయి కేసులో పాత నేరస్థుడు. వీరందరూ కలిసి చాలా ఈజీగా డబ్బులు సంపాదించాలనే కోరికతో గంజాయి విక్రయాలు చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయనే ఆశతో ఆంధ్రా, ఒడిస్సా బోర్డర్‌లో గంజాయి ఒక కిలో 9 వేలకు కొనుగోలు చేసి రాజస్థాన్‌లో కిలో 20 వేల రూపాయిలకు విక్రయించడానికి పన్నాగం చేశారు. ఇందులో భాగంగా సుమారు 200 కిలోల గంజాయిని ఒడిస్సా వద్ద కొనుగోలు చేసి రాజస్థాన్‌కు వెళ్లే క్రమంలో శనివారం ఉదయం ఎల్‌బినగర్ ఎస్ఓటీ , అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సంయుక్తంగా జరిపిన దాడిలో నిందితులు దొరికిపోయారు. వారి వద్ద నుండి ఒక ఐ 20 కారుతో పాటు 200 కిలోల గంజాయి, రూ. 50 వేల నగదు, 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాగా గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడేవారు పోలీసులకు దొరకకుండా కొత్త దారులు వెతుకుతున్నారని, అందులో భాగంగా ఈ గ్యాంగ్ సభ్యులు ఒడిస్సా బోర్డర్ నుండి పేలేరు, ఖమ్మం, సూర్యపేట, నగరంలోని ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మేడ్చల్, కామారెడ్డి, నాగపూర్ మీదుగా అజ్మీర్‌కు చేరుకునే విదంగా పన్నాగం పన్నారు. ఐనా కానీ తమ పోలీసులు బృందం చాకచక్యంగా వ్యవహరించి అంతరాష్ట్ర గంజాయి ముఠాను పట్టుకున్నామని, ఈ సందర్భంగా ఆయన పోలీస్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటీ డిసిపి మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

**మరో కేసులో..** మహారాష్ట్రకు చెందిన దేవరాజ్ తేజ్ పవార్, సచిన్ సుభాష్ షిండే లు కలిసి గంజాయి విక్రయాలు జరిపి ఈజీగా డబ్బులు సంపాదించాలనుకున్నారు. కాగ గతంలో ఇదే తరహా కేసులోదేవరాజ్ పై కేసులు నమోదు అయ్యాయి కాగా విశాఖలోని అరకు ప్రాంతంలో 70 కేజీల గంజాయిని కొనుగోలు చేసి అట్టి గంజాయిని హైద్రాబాద్ సమీపం వరకు తీసుకురావాలని కోరారు. ఐతే దానికి ఒప్పుకున్న గుర్తుతెలియని వ్యక్తులు అరకు నుండి నగర శివారులోని జూలురు చౌరస్తా వద్దకు శనివారం తెల్లవారిఝామున గంజాయిని అక్కడ వదిలి వెళ్లిపోయారు. దీంతో అక్కడే ఉన్న దేవరాజ్, సుభాష్‌లు అట్టి గంజాయిని తీసుకుని మహారాష్ట్రకు తరలించే ప్రయత్నాలు చేస్తుండగా పోచంపల్లి పోలీసులతో పాటు ఎల్‌బినగర్ ఎస్ఓటీ పోలీసులు అనుమానం వచ్చి అదుపులోకి తీసుకోగా గంజాయి దొరికింది.

# నో ఫేవరేట్స్

## ఎవరికివారే పోటీ.. రోహిత్‌శర్మ

**పల్లెకేలే:** ఆసియాకప్‌లో ఒక్క పాకిస్థాన్‌తో మాత్రమే ఆడటంలేదని, ఇతర దేశాల జట్లు కూడా ఉన్నాయని ఎవరికి వారే ఆటతీరుపై ఫోకస్ పెడతారని కెప్టెన్ రోహిత్‌శర్మ పేర్కొన్నాడు. టోర్నీ కేవలం భారత్ పాక్ జట్లమధ్యనే కాదని గుర్తుచేసాడు. అలాగే టోర్నీలో ఆడే అన్ని జట్లు ముఖ్యమేనని వాటితోజరిగే అన్ని మ్యాచ్‌లపైనా తాము ఫోకస్ పెడతామన్నాడు. అలాగే ఈ టోర్నీలో ఫేవరేట్ ఎవరు అన్న ప్రశ్నపై స్పందించిన



రోహిత్ ట్రోఫీని ఎవరైనా గెలిచే ఛాన్స్ ఉందని, ఏదో ఒక జట్టును ఫేవరేట్ అని చెప్పలేమన్నాడు. ఆసియాకప్ కేవలం భారత్ పాక్‌జట్లమధ్యనే జరుగుతుందని చెప్పకూడదని, మిగతా టీమ్స్‌కూడా పోటీల్లో ఉన్నాయని, గత ఏడాది శ్రీలంక ఈ ట్రోఫీ గెలిచిందని, వాళ్ల అద్భుతంగా ఆడారుకాబట్టే గెలిచారని, ఏ ఒక్క టీమ్‌ను పోటీలోలేదని చెప్పలేమన్నాడు. ఎవరైనా ఆసియాకప్ గెలవచ్చు. ఒక్కటీమ్‌పైనే కాకుండా పాల్గొంటున్న అన్ని టీమ్‌లపైనా మాట్లాడుకోవాలని పేర్కొన్నాడు. గత ఏడాది భారత్, పాకిస్థాన్‌లు రెండుసార్లు పోటీపడ్డాయి. గ్రూప్‌దశలో భారత్‌గెలిస్తే సూపర్‌ఫోర్‌దశలో పాకిస్థాన్ విజయం సాధించి టోర్నీ ఫైనల్‌చేరింది. ఫైనల్‌లో పాక్‌ను ఓడించి శ్రీలంక ట్రోఫీ గెలిచింది. ఈసారి పాక్ భోణీకొట్టినేపాల్‌ను ఓడించి ఫామ్‌లోకి వచ్చింది.



# పాక్ పేసర్ల ధాటికి గిల్ బెంబేలు

**కొలంబో:** అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ వైఫల్యాలు కొనసాగుతున్నాయి. చెత్తప్రదర్శనలతో అభిమానులకు విసుగు తెప్పిస్తున్న గిల్ పాక్‌తో జరిగే కీలక సమరంలో కూడా మరోసారి ఘోరంగా విఫలం అయ్యాడు. నెటిజన్లు ఇపుడు గిల్‌ను ఏకిపారేస్తున్నారు. జట్టునుంచి తప్పించాలని పెద్ద ఎత్తున డిమాండ్‌చేస్తున్నారు. గిల్‌కేవలం ఐపిఎల్‌కు మాత్రమే పనికొస్తాడని ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఆతనికి అంత సీన్‌లేదని చెపుతున్నారు. అన్ని ఫార్మాట్లలో గత 167 ఇన్నింగ్స్‌లో ఆతడు కేవలం రెండు అర్థసెంచరీలుమాత్రమేచేసాడని, ఈమాత్రం దానికి ఆతడికి వరుసగా ఛాన్స్‌లు ఇవ్వడం ఎందుకని సెలక్టర్లనుప్రశ్నిస్తున్నారు. గిల్‌ను తప్పిస్తేనే తుదిజట్టు కూర్పు సెట్ అవుతుందని రోహిత్‌కు జతగా ఇషాన్‌కిషన్‌ను ఓపెనర్‌గా పంపించవచ్చని సూచనలు చేస్తున్నారు. పాక్ మ్యాచ్‌లో గిల్ బ్యాటింగ్ లోపాలు స్పష్టంగా బయటపడ్డాయని పాక్‌పేసర్లను ఎదుర్కొనలేక నానా తంటాలు పడ్డాడని ధ్వజమెత్తారు. నసీమ్‌షాను ఎదుర్కొనడం గిల్‌కు ఎంతో కష్టం అయిందని, 32 బంతులకు కేవలం పది పరుగులే చేసి హ్యారిస్ రవూఫ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. పాక్ పేసర్లు సంధించిన బంతులు ఎదుర్కొనలేక చేతులెత్తేసాడు.


# స్టేడియంలో కోహ్లీ రవూఫ్‌ల చిట్‌చాట్

**పల్లెకేలె(శ్రీలంక):** భారత్ పాకిస్థాన్ జట్లమధ్య జరిగే ఆసియాకప్ మ్యాచ్ స్టేడియం మొత్తం అభిమానులతో నిండిపోయింది. రెండుదేశాల ఫ్యాన్స్‌తో ఆసక్తిగా మారుతున్న తరుణంలో క్రికెట్ రెండుదేశాలమధ్య స్నేహభావం పెంపొందిస్తుందన్న సంకేతాలు ఇరుజట్ల సభ్యులు ప్రదర్శించడం గమనార్హం. ప్రాక్టీస్ సందర్భంగా విరాట్‌కోహ్లీ పాక్ బౌలర్ హ్యారిస్ రవూఫ్‌ను విష్‌చేసి ఆలింగనం చేసుకుని ఆప్యాయంగా మాట్లాడిన తీరే ఇందుకు అద్దంపడుతుంది. మ్యాచ్ జరగనున్న క్యాండీ స్టేడియంకు చేరుకుని ముమ్మరసాధన చేస్తున్న తరుణంలో స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ, పాక్‌పేసర్ హ్యారిస్ రవూఫ్ కలుసుకుని ఒకరినొకరు నవ్వుతూ పలకరించుకుని ముచ్చటించుకున్నారు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. షహీన్‌షా ఆఫ్రిది, షాదాబ్‌ఖాన్ వంటి ప్లేయర్లను సైతం విరాట్‌కోహ్లీ పలకరించాడు. రోహిత్‌శర్మ, మహ్మద్‌సిరాజ్‌లుసైతం పాక్‌ప్లేయర్లతో సంభాషించారు. కోహ్లీ, రవూఫ్ అంటే గుర్తొచ్చేది గత ఏడాది టి20 వరల్డ్‌కప్. ఈమ్యాచ్‌లో కోహ్లీ రవూఫ్‌కు చుక్కలుచూపించాడు. చివరి ఎనిమిది బంతుల్లో భారత్‌కు 28 పరుగులు అవసరం అయితే రెచ్చిపోయిన కోహ్లీ 19వ ఓవర్ ఐదు, ఆరు బంతులను స్టాండ్స్‌లోకి పంపించి మ్యాచ్‌స్వరూపమే మార్చేసాడు. రవూఫ్‌తలమీదుగా కోహ్లీకొట్టిన సిక్స్ భారత్ ఫ్యాన్స్‌కు ఇప్పటికీ కదలాడుతూనే ఉంది.

## 'ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధిస్తాం'

**న్యూఢిల్లీ:** ఫిడేఛాంపియన్‌లో రన్నరప్‌గా నిలిచిన చెస్‌తేజం ప్రజ్ఞానంద ఆసియాక్రీడల్లో భారత జట్టు స్వర్ణ పతకం గెలుస్తుందని నమ్మకం వ్యక్తంచేసాడు. రన్నరనప్‌గా నిలిచినప్రజ్ఞానంద న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్రమోడీ, క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్‌లను కలిసిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఠాకూర్ తన నివాసంలో ప్రజ్ఞానందను సత్కరించారు. కొన్నినెలలుగా బాగా రాణిస్తున్నానని, ఇది నాకెంతో ఆత్మవిశ్వాసాన్ని అందిస్తున్నదని, ఆసియా క్రీడల్లో భారత జట్టు బంగారుపతకం గెలుస్తుందని ధీమా వ్యక్తంచేసాడు. చాలా చిన్నవయసులోనే ప్రజ్ఞానంద పరిణతి సాధించాడని, మానసికంగా ఎంతో ధృఢంగా ఉన్నాడని, చెస్‌బోర్డుపై మానసికంగా శారీరకంగా ఆతడు సిద్ధంగా ఉన్న తీరుప్రశంసనీయమని కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ అభినందించారు.







# ఆఫ్రిది స్వింగ్‌బౌలింగ్‌కు రోహిత్, కోహ్లీ ఔట్!

**పల్లెకేలె:(శ్రీలంక):** పాకిస్థాన్ సెన్సేన్ షాహిన్‌షా ఆఫ్రిది ధాటికి టీమిండియా మరోసారి బెంబేలెత్తిపోయింది. ఆసియాకప్‌లో భాగంగా పాక్‌తో జరుగుతున్న హై ఓల్టేజి మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ 11, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలు నాలుగు పరుగులకే వరుస ఓవర్లలో పెవిలియన్‌చేరారు. ఇద్దరూ కూడా ఆఫ్రిది స్వింగ్ బౌలింగ్‌కు చేతులెత్తేసారు. తొలుత రోహిత్‌శర్మ షాహిన్‌షా ఇన్‌స్వింగర్‌కుక్లీన్ బౌల్డ్ కాగా కోహ్లీ ఔట్ స్వింగర్ ఆడబోయి బంతిని వికెట్లమీదకు ఆడుకున్నాడు. ఇద్దరూ మరోసారి తమ స్వింగ్ బౌలింగ్ బలహీనతలు బయటపెట్టుకున్నారు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. మ్యాచ్‌పునఃప్రారంభం తర్వాత మూడు బంతుల్లోనే రోహిత్ వికెట్ నష్టపోయాడు. షాహిన్‌షా తెలివిగా బౌలింగ్‌చేసి వికెట్ సాధించాడు. తొలిరెండు బంతులు ఔట్‌స్వింగర్‌గా వేసి మరుసటి బంతిని ఇన్‌స్వింగర్‌గా వేసి రోహిత్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. బిత్తరపోయిన రోహిత్ పెవిలియన్‌చేరాడు. వెంటనే క్రీజులోకి వచ్చిన విరాట్‌కెఓహ్లీ నసీమ్‌షా బౌలింగ్‌లో బౌండరీ బాది మంచి టచ్‌లోకి వచ్చాడు. కానీ మరో ఓవర్ ఆఫ్రిదీ వేసిన మూడో బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని కోహ్లీ ఆఫ్‌సైడ్ ప్రయత్నించి ఇన్‌సౌడ్ ఎడ్జ్‌తీసుకోవడంతో బంతి వికెట్లను తాకింది. దీంతో ఒక్కసారిగా కోహ్లీ నోరెళ్లబెట్టాడు. భారత్ ఫ్యాన్స్ ఎంతో నిరాశచెందారు. ఆతర్వాత క్రీజులోకి శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్‌గిల్‌లు ప్రవేశించారు.

# పాక్‌పేసర్లను చూసి భయపడొద్దు

## భారత్ బ్యాటర్లకు గంభీర్ సలహా

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ టీమ్‌లో ఉన్న పేసర్లనుచైసి టీమిండియా భయపడకూడదని టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ సూచించాడు. కొత్త బంతితో పాక్‌పేసర్లు వేసే స్వింగ్‌ను ఎదుర్కోవడం సులువేమీ కాదని వాళ్లను ఎదుర్కొన్న ప్రతి ఒక్కరూ చెపుతారని, అయితే ఇది అసాధ్యమేమీ కాదని మాజీ లెజెండ్ గంగూలీ కూడా అన్నాడు. ఆఫ్రిదీ మంచి బౌలరేకానీ ఆతడిని ఫేస్‌చేసే బ్యాటర్లు టీమిండియాలోఉన్నారని గంగూలీ అన్నాడు.



తాజాగా ఇలాంటి అభిప్రాయమే మాజీ దిగ్గజం గౌతమ్ గంభీర్‌కూడా చెప్పాడు. పాక్‌పేసర్లనుచూసి భారత ఓపెనర్లుభయపడకూడదని, డిఫెన్సివ్‌గా ఆడబితే లాభంకన్నా నష్టమే ఎక్కువని గంభీర్ అన్నాడు. పాక్ బౌలర్లపై ఇండియా బ్యాటర్లు ఎదురుదాడిచేయాలని, ఎలాగోలా కొత్తబంతి సమస్యను తప్పించుకోవాలనిచూడకూడదని అన్నాడు. ఆఫ్రిదీ, నసీమ్‌షా పరంగా రోహిత్ గిల్‌ల వైఖరి క్లియర్‌గా ఉండాలన్నాడు. వాళ్లపై ఎదురుదాడిచేయాలేకానీ వెనుకంజ వేయకూడదని, పరుగులుచేస్తేనే మంచి ఫామ్‌లో ఉంటామని, ఫుట్‌వర్క్ కూడా మరింత శక్తివంతంగాఉంటుందని గంభీర్ అన్నాడు. నసీంషా, ఆఫ్రిదీ ఇద్దరూ పొట్టి ఫార్మాట్‌లో భారత బ్యాటర్లను ఇబ్బందిపెడతారనడం గతమని ఇపుడు ఆడుతున్నది టి20లు కాదని, వన్డేలు చాలా డిఫరెంట్‌గా ఉంటాయని, వన్డేల్లో బ్యాటర్లకు కుదురుకునే వీలుంటుందని, రెండుమూడుఓవర్లపాటు జాగ్రత్తగా ఆడే వీలుంటుందని లూజ్ డెలివరీలను బాదే పొజిషన్‌కు చేరుకునే ఛాన్స్ ఉంటుందని గంభీర్ అన్నాడు.

# వాణిజ్యం

# బిలియనీర్ ఆర్నాల్డ్‌తో అంబానీ టైఅప్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచ రెండో కుబేరుడు గ్లోబల్ లగ్జరీ ఫ్యాషన్ హౌస్ లూయిస్ విట్టన్ సిఇఒ బెర్నార్డ్ ఆర్నాల్ట్, ఆసియా కుబేరుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీకి చెందిన లగ్జరీ మాల్‌లో ఒక స్టోర్‌ను లీజుకు తీసుకున్నారు. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లోని జియో వరల్డ్ ప్లాజాలో తన కొత్త స్టోర్‌ను అద్దెకు తీసుకున్నారు. మొత్తం 7,365 చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు యూనిట్లకు గాను నెలకు చెల్లిస్తున్న అద్దె ఏకంగా 40.50 లక్షలుగా ఉంది. ఫ్రెంచ్ ఫ్యాషన్ దిగ్గజం లూయిస్ విట్టన్ ముంబై లోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో ముఖేష్ అంబానీకి చెందిన రిటైల్ స్థలాన్ని దీర్ఘకాలిక లీజుకు ఒప్పందం కుదుర్చుకుంది. అంతేకాకుండా ప్రపంచ లగ్జరీ బ్రాండ్ అతిపెద్ద షోరూంగా ఇది నిలవడం విశేషం. కంపెనీ తొమ్మిదిన్నర ఏళ్ల పాటు లీజుకు తీసుకుంది. ఇరు సంస్థలు ఆగస్టు 21న కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం లూయిస్ విట్టన్ ఇండియా రిటైల్ రిలయన్స్‌కు నెలకు రూ.40.5 లక్షలు, లేదా మొత్తం లేదా నికర రాబడి వాటాలో 6శాతం, ఏది ఎక్కువ అయితే అది చెల్లిస్తుంది. 36 నెలల తర్వాత అద్దె 15శాతం పెరుగుతుది. ఇందుకోసం కంపెనీ రూ.2.43 కోట్ల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించింది. కామన్ ఏరియాకు రూ.24.30 లక్షలు, ఫిట్ అవుట్‌లకు రూ.29.46 లక్షలు కూడా చెల్లించారు. కాగా 1854లో పారిస్‌లో లూయిస్ విట్టన్‌చే దీన్ని స్థాపించారు. ప్రస్తుతం ఆర్నాల్ట్ దీనికి చైర్మన్ అండ్ సిఇఒగా ఉన్నారు. 2003లో న్యూఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో ఇండియాలో తొలి దుకాణాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం బెంగళూరు, ఢిల్లీ, ముంబై సహా దేశవ్యాప్తంగా మూడు స్టోర్‌లను కలిగి ఉంది. బెర్నార్డ్ ఆర్నాల్ట్ అతని నికర విలువ 208 బిలియన్ డాలర్లు. ముఖేష్ అంబానీ 94 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆసియాలోనే అత్యంత సంపన్నుడు.



## రూ.1.23 లక్షల కోట్లకు పీ-నోట్స్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** పార్టిసిపేటరీనోట్స్ (పీ-నోట్స్) ద్వారా దేశీయ కేపిటల్ మార్కెట్లలోకి వచ్చే పెట్టుబడులు వరుసగా అయిదో నెలా పెరిగాయి. జులై ఆఖరు నాటికి రూ.1.23 లక్షల కోట్లకు చేరాయి. తద్వారా ఆరేళ్ల గరిష్ట స్థాయికి పెరి గాయి. 2017 డిసెంబర్ తర్వాత ఇదే అత్యధిక స్థాయి. అప్పట్లో పీ-నోట్స్ ద్వారా పెట్టుబడులు రూ.1.25 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి గణాంకాల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ డేటా ప్రకారం జూన్ ఆఖరి నాటికి పీ-నోట్స్ పెట్టుబడులు రూ.1,13,291 కోట్లుగా ఉండగా, జులై ఆఖరునాటికి రూ.1,22,805కోట్లకు చేరాయి. ఇందులో రూ.1.13లక్షల కోట్లు ఈక్విటీల్లో, రూ.9,531 కోట్ల మొత్తం డెట్ సాధనాల్లో, రూ.299 కోట్లు హైబ్రిడ్ సెక్యూరిటీస్‌లోనూ ఉన్నాయి. భారత్‌లో నేరుగా నమోదు చేసుకోకుండా ఇక్కడి స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయదల్చుకునే విదేశీ ఇన్వెస్టర్లకు పీ-నోట్స్ ఉపయోగపడతాయి. రిజిస్టర్ చేసుకున్న విదేశీపోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు (ఎఫ్‌పిఐ) వీటిని జారీ చేస్తాయి. సాధారణంగా ఎఫ్‌పిఐల పెట్టుబడుల ధోరణులకు అనుగుణంగా పీ-నోట్స్ వృద్ధి మారుతుంటుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారతీయ ఎకానమీ స్థిరంగా ఉండడమనేది పీ-నోట్స్ పెట్టుబడులు పెరుగుదలకు కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# క్రూడ్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్ తగ్గింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశీయంగా క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను భారీగా తగ్గించింది. అలాగే డీజిల్, ఎటిఎఫ్ ఎగుమతులకు చెక్ పెట్టేలా లేవీని కూడా పెంచింది. ముడి చమురు అమ్మకంపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని టన్నుకు 6,700 రూపాయలకి తగ్గించినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సెప్టెంబరు 2 నుంచి అమల్లో ఉంటుందని తెలిపింది. క్రూడాయిల్ పెట్రోలియంపై సాడ్ టన్నుకు 7100 రూపాయల నుంచి 6700 రూపాయలకి తగ్గుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆగస్టు 14న జరిగిన సమీక్షలో ప్రభుత్వం దేశీయంగా ఉత్పత్తి చేసే ముడి చమురుపై టన్నుకు 7,100 రూపాయలుగా విండ్ ఫాల్ ట్యాక్స్ విధించింది. మరోవైపు డీజిల్ ఎగుమతిపై సుంకం లీటరకు 5.50 రూపాయల నుంచి ఆరు రూపాయలకి పెంచింది. జెట్ ఇంధనం లేదా ఎటిఎఫ్‌పై సుంకం లీటరుకు 2 రూపాయల నుంచి 4 రూపాయలకి రెట్టింపు అవుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. పెట్రోలియం ఎగుమతులపై సుంకం ఏమీ ఉండదని మంత్రిత్వ శాఖ పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్‌పై దాడి తర్వాత ఉత్పత్తి కంపెనీలు భారీ లాభాల నేపథ్యంలో జులై 1, 2022 నుంచి స్థానికంగా ఉత్పత్తి చేయబడిని ముడి చమురు అమ్మకాలపై కేంద్రం మొదట విండ్‌ఫాల్ పన్నులను విధించింది. అంతే కాకుండా దేశీయ మార్కెట్‌కు బదులుగా, ప్రైవేట్ రిఫైనర్లు మెరుగైన అంతర్జాతీయ ధరల మధ్య విదేశాల్లో ఎక్కువగా విక్రయిస్తున్నందున పెట్రోల్, డీజిల్, జెట్ ఇంధనాల ఎగుమతులపై అదనపు సుంకం విధించిన విషయం విదితమే.




# ఆసియాలో నంబర్ 2 గా మళ్లీ అదానీ..

**ముంబై, సెప్టెంబరు 2:** అదానీ ఆసియాలో రెండోఅత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు. శుక్రవారం మార్కెట్లు ముగిసే నాటికి అదానీ గ్రూప్‌లోని చాలా కంపెనీల షేర్లు లాభాల బాటపడడంతో ఆవిరైన సంపద తిరిగి జోడించబడింది. దీంతో ఆయన సంపద 969 మిలియన్ డాలర్ల మేర పెరిగింది. దీంతో మరోసరి చైనీస్ బిలియనీర్ జాగ్ షన్షాన్‌ను అధిగమించి ఆసియాలో రెండవ ధనవంతుడిగా నిలిచారు. అలాగే ప్రపంచ సంపన్నుల జాబితాలో టాప్-21వ స్థానంలో కొనసాగుతున్నారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.27శాతం, అదానీ పోర్ట్ 0.86శాతం, అదానీ పవర్ 3.33 శాతం మేర మార్కెట్లో లాభపడ్డాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ కూడా రెండు శాతానికిపైగా పెరుగుదలతో ముగిసింది. అదానీ గ్రీన్ సొల్యూషన్ కూడా 1.56 శాతం, ఎసిసి, అంబుజా సిమెంట్స్, ఎన్‌డిటివి కూడా గ్రీన్‌లో ప్రయాణాన్ని ముగించాయి. అయితే అదానీపోర్ట్స్ మాత్రం రెడ్‌మార్క్‌లో ఉంది. షేర్లలో ఈ పెరుగుదల కారణంగా అదానీ సంపద 62.8 బిలియన్ డాలర్లు పెరిగింది. ఇంతకుముందు బిలియనీర్ గౌతమ్ అదానీ ఒక్క రోజులో ఎన్నో ఒడుదుడుకులను చవి చూశాయి. అదానీ గ్రూప్ తన సొంత షేర్లను రహస్యంగా కొనేగోలు చేయడం ద్వారా స్టాక్ ఎక్ఛేంజీలో మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టినట్లు వచ్చిన ఆరోపణలు మార్కెట్లను కుదిపేశాయి. దీంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో కంపెనీల షేర్లు భారీ పతకాన్ని చవి చూశాయి. ప్రస్తుతం ప్రపంచ బిలియనీర్ల జాబితాలో ఎలాన్ మస్క్ 226 బిలియన్ డాలర్ల సంపదతో అగ్రస్థానంలో ఉండగా, బెర్నార్డ్ ఆర్నాల్ట్ రెండో స్థానంలో 183 బిలియన్ డాలర్లను కలిగి ఉన్నారు. అలాగే జెఫ్ బెజోస్ 162 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో, 134 బిలియన్ డాలర్ల సంపదతో లారీ ఎల్లిసన్ నాలుగో స్థానంలో నిలిచారు. ఇక బిల్‌గేట్స్ ఆస్తులు 129 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో ఉన్నారు. తర్వాతి స్థానాల్లో లారీ పేజ్, వారెన్ బఫెట్, సెర్గీ బ్రిన్, స్టీవ్ బాల్మెర్, మార్క్ జుకర్‌బర్గ్ కొనసాగుతున్నారు.



# జెట్ ఎయిర్‌వేస్ నరేష్ గోయల్ అరెస్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. 538 కోట్ల కెనరా బ్యాంకును మోసం చేసిన కేసులో ఆయన్ను అరెస్టు చేసినట్లు తెలుస్తుంది. దీనిపై ఆయన్ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. గోయల్‌ను విచారణ కోసం సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్‌ఎఫ్‌ఐఒ)కి తరలించారు. కేంద్ర దర్యాప్తు సంస్థ గతంలో ఇచ్చిన రెండు సమన్లను ఆయన మిస్స్‌య్యారు. ఈ యేడాది మేలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈ కేసు నమోదైంది. జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ మోసం, నేరపూరిత కుట్ర, నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, నేరపూరిత దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని గత యేడాది నవంబర్ 11న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సిబిఐ ఎఫ్‌ఐఆర్ పేర్కొంది. కెనరా బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ పి.సంతోష్ సంతకం చేసిన ఫిర్యాదులో అనితా నరేష్ గోయల్, గౌరంగ్ ఆనంద శెట్టి, తెలియని పబ్లిక్ సర్వెంట్లు, ఇతరుల గురించి కూడా ప్రస్తావించారు. దీనివల్ల బ్యాంకుకు రూ.538.62 కోట్ల తప్పుడు నష్టం వాటిల్లింది. జెట్ ఎయిర్‌వేస్ సుమారు 25 సంవత్సరాల పాటు విమానయానం చేసిన తర్వాత ఏప్రిల్ 2019లో కార్యకలాపాలను మూసివేసింది. విమానయాన సంస్థ నిరంతర కార్యకలాపాల కోసం నిధులను రూపొందించడంలో విఫలమైంది. దీంతో ఆ సంస్థ భారీ నష్టాలను చవిచూసింది.



# ఎండి, సిఇఒ పదవికి ఉదయ్ కోటక్ రాజీనామా

**ముంబై, సెప్టెంబరు 2:** దేశంలోని టాప్ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటిగా ఉన్న కోటక్ మహీంద్రా బ్యాంకు సిఇఒ, ఎండి పదవికి ఉదయ్ కోటక్ రాజీనామా చేశారు. రాజీనామాకు సంబంధించిన వివరాలను బ్యాంకు సెప్టెంబరు 2న ఎక్ఛేంజీలకు ఒక కమ్యూనికేషన్‌లో తెలి పింది. అయితే కోటక్ బ్యాంకు నాన్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్‌గా కొనసాగుతారని పేర్కొంది. ప్రతిపాదిత వారసుడి కోసం బ్యాంకు ఆర్‌బిఐ ఆమోదం కోసం వేచి ఉంది. మధ్యంతర ఏర్పాటుగా జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ గుప్తా డిసెంబర్ 31 వరకు ఆర్‌బిఐ, బ్యాంకు సభ్యుల ఆమోదానికి లోబడి ఎండి అండ్ సిఇఒల బాధ్యతలను నిర్వహిస్తారని పేర్కొంది. వ్యవస్థాపకుడిగా తాను కోటక్ బ్రాండ్‌తో చాలా అనుబంధాన్ని కలిగి ఉన్నారని ఉదయ్ కోటక్ తెలిపారు. సంస్థకు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ముఖ్యమైన వాటాదారుగా సేవను కొనసాగిస్తానని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మా వద్ద అత్యుత్తమ నిర్వహణ బృందం ఉందని తెలిపారు. వ్యవస్థాపకులు వెళ్లిపోయినా కానీ సంస్థ శాశ్వతంగా ముందుకు కొనసాగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎపి మోర్గాన్, గోల్డ్‌మన్ సాక్స్ వంటి సంస్థలు ప్రపంచంలో ఆధిపత్యాన్ని చెలాయించడం చూశామన్నారు. దేశంలో గొప్ప ఆర్థిక సంస్థను సృష్టించాలనే కలతోనే తాను 38 సంవత్సరాల క్రితం కోటక్ మహీంద్రాను ముంబైలోని ఫోర్ట్‌లో 300 చదరపు అడుగుల కార్యాలయంలో కేవలం ముగ్గురు ఉద్యోగులతో ప్రారంభించానని ఉదయ్ కోటక్ గుర్తు చేసుకున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14